ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-10-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 260 పేజీలు: 10+4 వెల: 6.50



ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి: పిఎం
జపాన్ తొలి మహిళా ప్రధానిగా సనాయే తకైచి
5


# 'జూబ్లీ' కిటకిట



మంగళవారం నామినేషన్లు వేసేందుకు బారులు తీరిన అభ్యర్థులు

## చివరి రోజు 189 నామినేషన్లు

### టోకెన్లు జారీ అయినవారికి నేడు కూడా స్వీకరణ

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), అక్టోబరు 21, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల దాఖలుకు చివరి రోజైన మంగళవారం 189 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్లకు చివరి రోజు కావడంతో అభ్యర్థులు ఉదయం నుంచే పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో బంజారాహిల్స్‌లోని షేక్‌పేట ఎమ్మార్వో కార్యాలయంలో ఉన్న నామినేషన్ కేంద్రం అభ్యర్థులతో కిటకిటలాడింది. నామినేషన్లు వేసేందుకు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో అధికారులు టోకెన్ పద్ధతిని ప్రవేశపెట్టారు. దీంతో 189మందికి టోకెన్లు జారీ >>2

## 'ఉప' ప్రచారానికి కెసిఆర్

### 40 మంది పేర్లతో బిఆర్ఎస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల

2



గోవా తీరంలో ఐఎన్ఎస్ విక్రాంత్‌పై దీపావళి వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోదీ

# పోలీసు ఒక భరోసా

## అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటాం

### 2008 బలిమెల ఘటనలో మృతుల కుటుంబాలకు నగర శివార్లలో ఇళ్ల స్థలాలు

### మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలి

### సంస్మరణ సభలో సిఎం రేవంత్



పోలీసు అమరులకు నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్



**హైదరాబాద్, అక్టో 21, ప్రభాతవార్త:** పోలీసులు అంటే ఒక నమ్మకం.. ఒక భరోసా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమాజ రక్షణలో అనుక్షణం అప్రమత్తంగా వుంటూ తమ ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్న పోలీసులకు యావత్ సమాజం రుణపడి వుంటుందని ఆయన అన్నారు. నగరంలో ని గోషామహల్‌లో మంగళవారం జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి ఘన చరిత్ర వుందని అన్నారు. ఈ ఏడాది విధి నిర్వహణలో దేశ వ్యాప్తంగా 191 మంది పోలీసులు అమరులైతే తెలంగాణ నుంచి ఆరుగురు వున్నారని సిఎం తెలిపారు. నాలుగు రోజుల క్రితం నిజామాబాద్ జిల్లాలో ప్రమోద్ అనే కానిస్టేబుల్ విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేశారని, ఆయన కుటుంబాన్ని ఆదుకుంటామని సిఎం వెల్లడించారు. 2008లో ఒడి షాలోని బలిమెలలో నక్సలైట్ల ఘాతుకంలో పడవ మునగడంతో చనిపోయిన 33 మంది రాష్ట్ర పోలీసులకు నగర శివార్లలోని మేడ్చల్ జిల్లాలలో 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా సిఎం హామీ ఇచ్చారు. ఈ విషయంలో ఇప్పటి వరకు జరిగిన వివాదాలకు దీంతో ముగింపు పలుకుతున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ పోలీసు శాఖ గురించి సిఎం చెబుతూ అనేక అంశాలలో మన పోలీసు శాఖ దేశంలో అగ్రభాగానా వుందని, ఇది రాబోయే రోజుల్లోనూ కొనసాగా లని ఆయన కోరారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా >>2



సిఎం రేవంత్‌తో భేటీ అయిన కొండా దంపతులు

## సిఎం రేవంత్‌తో కొండా దంపతుల భేటీ

### వివాదాలకు తెరపడినట్లేనా?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు21:** వరంగల్ రాజకీయాల్లో అనూహ్యామైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్‌ను ప్రభుత్వం తొలగించడం రాజకీయ చర్చలకు, రచ్చకు దారితీసింది. ఓఎస్డీ సుమంత్ పై చర్యలు కొండా వర్గం అవమానకరంగా భావించగా, ప్రభుత్వం మాత్రం పరిపాలనా నిర్ణయంగా సమర్థించుకుంది. ఇందులో ఎవర్నీ టార్గెట్ చేసే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం పార్టీకి, తమకు ఉన్న గ్యాప్‌ను తగ్గించుకునే పనిలో కొండా ఫ్యామిలీ బిజీగా ఉంది. ఇందులో భాగంగా దీపావళి రోజున సీఎం రేవంత్‌రెడ్డితో కొండా ఫ్యామిలీ భేటీ అయి జరిగిన ఇష్యూస్‌పై చర్చించారు.వివాదంపై సీఎం రేవంత్‌కు కొండా దంపతులు వివరణ ఇచ్చారు.అయితే ఈ సమయంలో బీఆర్ఎస్ నేత రాజయ్య కొండా సురేఖకు మద్దతుగా మాట్లాడటం, వరంగల్ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. రాజయ్య ఎంట్రీతో వరంగల్ రాజకీయాల్లో మిత్రులు శత్రువులుగా,శత్రువులుమిత్రులుగా మారే పరిణామం జరుగుతోందా అన్న చర్చ మొదలైంది. మేడారం >>2

# నేటి నుండి పత్తి కొనుగోళ్లు



## కొత్త నిబంధనలతో రైతుకు టెర్రర్

### ఇప్పటికే పడిపోయిన ధరలు

### దిగుమతి సుంకంపై ప్రభుత్వాల నిర్లక్ష్యం

### క్వింటాకు రూ.2,500 నష్టపోతున్న రైతులు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పత్తికొనుగోళ్లు మొదలు కానున్నాయి. ఇప్పటికే పత్తి కొనుగోళ్ల విషయంలో జాప్యం చేసిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఎట్టకేలకు ఈ నెల 22వ తేదీ నుండి రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో సేకరణ ప్రారంభించనుంది. సిసిఐ కొనుగోళ్ల జాప్యం చేయడంతో పాటు, కొత్తగా అమల్లోకి తెచ్చిన నిబంధనలు, ముడి పత్తిపై దిగుమతి సుంకాన్ని రద్దు చేయడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వంటి కారణాలు పత్తి రైతులకు టెర్రర్ కలిగిస్తున్నాయి. పత్తి కొనుగోళ్లకు సంబంధించి సీసీఐ పెట్టిన నిబంధనలు రైతులకు తీవ్ర ఇబ్బందులు గురి చేసేవిగా ఉన్నాయి. ఈసారి పత్తి కొనుగోలుకు సంబంధించి నియమాలను కఠినతరం చేసింది. పత్తిలో తేమ 12 కన్నా ఎక్కువ శాతం ఉంటే కొనుగోళ్లకు అనుమతించబోమని తెలిపింది. ఇదే సమయంలో తేమ శాతం 8 శాతం కన్నా తక్కువ ఉంటే ప్రోత్సాహకాలు అందిస్తామని స్పష్టం చేసింది. అదే తేమ శాతం 8 నుండి 12 మధ్య ఉంటే ధర నిష్పత్తి ప్రకారం తగ్గుతుందని తెలిపింది. కనుక రైతులు పత్తి అమ్మే ముందు తగు జాగ్రత్తలు తీసుకుని నియమాలు పాటించలని తెలిపింది. పోయిన సంవత్సరం ఇలానే తేమ శాతం అంశంలో మధ్యలో మార్పులు చేయడం వల్ల చాలా రాష్ట్రాల్లో ఈ అంశం వివాదాస్పదం అయ్యింది. అలానే ఈ సంవత్సరం పత్తి ధరకు సంబంధించి కూడా సీసీఐ వెల్లడించింది. పొడవాటి దూదికి క్వింటాలుకు రూ.8,110ను ధరగా నిర్ణయించారు. అలానే మధ్యస్థ దూదికి రూ.7,710గా సీసీఐ మద్దతు ధర ప్రకటించింది. దీనికి తగినట్లుగా రాష్ట్రంలోని ప్రధాన మార్కెట్లలో భారీగా పత్తి సరఫరా అవుతున్నప్పటికీ సిసిఐ మాత్రం ఇప్పటి వరకూ కొనుగోళ్లను ప్రారంభించకపోవడంతో గత కొన్ని రోజులుగా వ్యాపారులు, దళారులదే ఇష్టారాజ్యమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వరంగల్, జమ్మికుంట వంటి కీలక మార్కెట్లలో ప్రస్తుతం మండి ధరలు క్వింటాలుకు రూ.5,600-7,303 మధ్యఉండగా, సగటున రూ.6,600 వరకు ఉన్నాయి. దీంతో రైతులు ఎకరానికి సుమారు రూ.10 వేల నుండి రూ.15 వేల వరకూ నష్టపోతున్నారు. ఉత్పత్తి ఖర్చులు చూస్తే క్వింటాలుకు రూ.5,500-6,500 మధ్యన ఉన్నాయి. ఇక తెలంగాణలోని అతిపెద్ద పత్తి వాణిజ్య కేంద్రమైన ఎనుమాముల మార్కెట్ యార్డుకు ప్రతిరోజూ పత్తికుప్పలు వస్తున్నాయి. మధ్యవర్తులు మరియు మిల్లు ఏజెంట్లు నాణ్యత తక్కువ అనే సాకుతో కనీస >>2



# రియాజ్ ఎన్‌కౌంటర్

## నాలుగు రోజుల క్రితం కానిస్టేబుల్ ప్రమోద్‌ను చంపిన రియాజ్

### పోలీసులపై దాడికి యత్నించడంతోనే ఎదురు కాల్పులు: డిజిపి శివధర్ రెడ్డి

**హైదరాబాద్, అక్టో 21, ప్రభాతవార్త:** నిజామాబాద్ పట్టణంలో సంచలనం రేపిన సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను కత్తితో పొడిచి హత్య చేసిన నేర గాడు రియాజ్ (24) సోమవారం మధ్యాహ్నం పోలీసుఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఆదివారం సాయంత్రం రియాజ్‌ను అతి కష్టంలో పట్టుకున్న పోలీసులు ఈ క్రమంలో గాయపడ్డ ఆ నేరగాడికి వైద్యం చేయించేందుకు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రియాజ్‌ను పట్టుకునే క్రమంలో ఆసిఫ్ అనే యువకుడు తీవ్రంగా గాయపడగా అతని మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా రియాజ్‌కు వైద్యం చేస్తున్న క్రమంలో అతనికి ఎక్స్‌రే తీస్తున్న సమయంలో ఆసుపత్రిలో భద్రత నిమిత్తం వున్న ఏఆర్ గన్‌మెన్ నుంచి తుపాకి లాక్కుని పోలీసులకు కాల్పులు జరిపి పారిపోయేందుకు ప్రయత్నించాడు. దీంతో పోలీసులు ఎదురు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో రియాజ్ ఆసుపత్రిలో ఎక్స్‌రే యూనిట్ వద్ద చనిపోయాడు. రియాజ్ పోలీసు ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన విషయాన్ని మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో పోలీసులు ధృవీకరించారు.కాగా రియాజ్ చనిపోయిన ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎక్స్‌రే యూనిట్‌ను కొన్ని గంటల పాటు పోలీసులు సీజ్ చేశారు. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలాన్ని జిల్లా పోలీసు కమిషనర్ సాయి చైతన్యతో పాటు అదనను ఎస్‌పి బస్వారెడ్డి ఇతర అధికారులు సందర్శించారు. కాగా >>2



రియాజ్ (ఫైల్)

## ఆగ్నేయ బంగాళా ఖాతంలో అల్పపీడనం ఎఫెక్ట్

# మరో 3 రోజులు ఈదురు గాలులతో వానలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు21:** తెలంగాణలో రానున్న మూడు రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. గురువారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఉపరితల చక్రవాక ఆవర్తనం ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు వెల్లడించింది. ఈ అల్పపీడనం మరింత బలపడి మంగళవారం ఉదయం 08.30 గంటలకు తీవ్ర అల్పపీడనంగా మారి అదే ప్రాంతంలో కొనసాగుతోందని తెలిపింది. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల చక్రవాక ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 7.6 కి.మీ ఎత్తు వరకు ఉందని పేర్కొంది.ఈ తీవ్ర అల్పపీడనం రానున్న 24 గంటల్లో పశ్చిమ వాయువ్యదిశలో కదిలి మరింత బలపడి వాయుగుండంగా మారుతుందని తెలిపింది. ఆపై నైరుతి బంగాళాఖాతం సమీపంలోని, పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాఆంధ్ర తీరం సమీపానికి బుధవారం మధ్యాహ్నం చేరుకునే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. దక్షిణ అండమాన్ సముద్రం పరిసర ప్రాంతాల్లో ఓ ఉపరితల చక్రవాక ఆవర్తనం ఏర్పడిందని చెప్పింది. ఇది సముద్రమట్టం నుంచి 5.8 కి.మీ ఎత్తువరకు ఉందని పేర్కొంది. కాగా హైదరాబాద్ నగరంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. నగరంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీవర్షం కురిసింది. సికింద్రాబాద్, తార్నాక, మల్లాపూర్, పంజాగుట్ట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, హయత్‌నగర్ ప్రాంతాల్లో వర్షం కురిసింది. భారీవర్షానికి తార్నాక నుంచి ఉప్పల్‌కు వెళ్లే దారిపై నీరు ప్రవహించింది. హబ్సిగూడ సిగ్నల్ వద్ద కొంత సమయం ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. విధులు ముగించుకుని ఇంటికి చేరుకున్న ఉద్యోగులు, వాహనదారులు తడిచి ముద్దయ్యారు.


## ఇద్దరు పిల్లల నిబంధన

# ఎత్తివేతకు ఆర్డినెన్స్

### 2 రోజుల్లో గవర్నర్ వద్దకు పంపనున్న ఫైల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు21:** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరు పిల్లలకు మించి సంతానం ఉన్న వారు అనర్హులు అనే నిబంధనను ఎత్తివేసేందుకు ఇటీవల తెలంగాణ రాష్ట్ర కేబినెట్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో తాజాగా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గరిష్ట సంతానం నిబంధనను ఎత్తివేస్తూ ఆర్డినెన్స్ జారీకి ప్రభుత్వం నిర్ణయించింది. పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 21ను సవరించేందుకు అసెంబ్లీ ఆమోదం తప్పనిసరి,ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు లేనందున ఆర్డినెన్స్ జారీ చేయటమే ప్రత్యామ్నాయం. ఈ మేరకు రెండు రోజుల్లో ఆర్డినెన్స్‌కు సంబంధించిన ఫైల్‌ను గవర్నర్‌కు పంపి ఆర్డినెన్స్ జారీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

ఈ ఆర్డినెన్స్ ఆమోదం పొందితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న అనేక మంది ఆశావహులకు ఊరటగా మారనుంది. కాగా బీసీ రిజర్వేషన్ల కారణంగా రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడింది. రిజర్వేషన్లకు సంబంధించిన జీవో ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది. వచ్చే నెలలో ఈ పిటిషన్ పై హైకోర్టులో విచారణకు రాబోతోంది. ఆలోపే ఈ నిబంధనకు ఆర్డినెన్స్ రూపంలో సవరించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.



# టీచర్లు 'దూరం' స్టూడెంట్లకు 'భారం'

## స్థానికంగా ఉండని ప్రభుత్వ ఉపాధ్యాయులు

### 150 కిలోమీటర్ల దాకా అప్ అండ్ డౌన్

### ప్రయాణంతో అలసిపోయి బోధనలో తగ్గుతున్న నాణ్యత

### ప్రైవేటు స్కూళ్లకు పెరుగుతున్న డిమాండ్

**హైదరాబాద్, ప్రభాతవార్త, అక్టోబరు 21:** సొంత భవనాలు, పిల్లలు ఆడుకోవడానికి ఆట స్థలాలు, సుశిక్షితులైన లక్ష మందికిపైగా ఉపాధ్యాయులున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో చేరాల్సినంత మంది విద్యార్థులు చేరడం లేదు. అద్దె భవనాలు, అగ్గిపెట్టెలాంటి అపార్ట్‌మెంట్లు, ఆడుకోవడానికి ఆటస్థలం లేదు, పూర్తిస్థాయి శిక్షణ ఉన్న ఉపాధ్యాయులు లేకపోవడంతోపాటు వేల నుంచి లక్షల రూపాయల ఫీజులు ఉన్నప్పటికీ ప్రైవేటు పాఠశాలల్లోనే విద్యార్థులు ఎక్కువగా చేరుతున్నారు. 26వేలకిపైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 16.70 లక్షల మంది విద్యార్థులు చేరితే.. అదే 11వేల ప్రైవేటు స్కూల్స్‌లో 40 లక్షల మందికిపైగా విద్యార్థులు చేరారు. ఉచితంగా విద్యను అందిస్తున్న ప్రభుత్వ బడులను కాదని.. ప్రైవేటు స్కూల్స్‌లో విద్యార్థులెందుకు చేరుతున్నారనేది అంతుపట్టని ప్రశ్నగా మారింది. 1995 సంవత్సరం వరకు ఉపాధ్యాయులు తమకు కేటాయించిన స్కూల్ ఉన్న ప్రాంతంలోనే నివాసం ఉండేవారు. స్థానికంగానే ఉంటూ.. గ్రామ ప్రజలతో మమేకమై వారితోనే కలిసి ఉండేవారు. ప్రజలకు వచ్చే ఉత్తరాలను ఉపాధ్యాయులే చదివి వినిపించేవారు.. అలాగే వారికి ఏదైనా అవసరం వచ్చి ఏదైనా లేఖలు రాయాల్సి వస్తే కూడా ఉపాధ్యాయులే రాసి ఇచ్చేవారు. అంతేకాకుండా గ్రామ ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే దానికి ఉపాధ్యాయులు పరిష్కార మార్గాలు చూపే వారు. అలా గ్రామంతోనూ.గ్రామ ప్రజలతో ప్రభుత్వ ఉపాధ్యాయులు మమేకమై ఉండేవారు. అప్పుడు ప్రభుత్వ ఉపాధ్యాయులను గ్రామప్రజలంతా గౌరవంగా చూసేవారు. కానీ రాను రానూ పరిస్థితులు మారిపోయాయి. ప్రభుత్వ ఉపాధ్యాయులు స్థానికంగా ఉండకుండా.. వందల కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ తమ ఉద్యోగాలను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు స్థానికంగా ఉండకపోవడంతో >>2



## ఇక టీచర్లకూ టెట్ ఉత్తీర్ణత!

### ఆదేశాలు ఇవ్వనున్న ఎన్‌సిటిఇ

**హైదరాబాద్, ప్రభాతవార్త, అక్టోబరు 21** ఉపాధ్యాయులకు నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్(ఎన్‌సిటిఈ) షాకివ్వనున్నట్టు తెలుస్తోంది. ఇకపై ఉపాధ్యాయులందరూ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) పరీక్షలో తప్పకుండా ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుందని ఆదేశాలిచ్చినట్టు తెలిసింది. దేశవ్యాప్తంగా ఇప్పటికే సర్వీసుల్లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష ఉత్తీర్ణత నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎన్‌సిటిఈకి ఉపాధ్యాయ సంఘాలు విజ్ఞప్తి చేసినప్పటికీ.. తాజాగా ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి ఎన్‌సిటిఈ తిరస్కరించినట్టు తెలుస్తోంది.

కొత్త టీచర్లకే కాకుండా.. పాత వారికి కూడా టెట్ తప్పనిసరని ఎన్‌సిటిఈ స్పష్టం చేసింది తెలిసింది. ఇప్పటికే 5 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారందరూ .. రానున్న రెండేళ్లలో టెట్ పాస్ అవ్వాలని సెప్టెంబర్ 1న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే 2017 పార్లమెంటు తీర్మానం ప్రకారం ఆ తీర్పు ఇవ్వగా.. అంతకముందు టీచర్లుగా నియమితులైన వారికి ఈ తీర్పు వర్తింపజేయకూడదని ఉపాధ్యాయులు కోరారు. ఇదే అంశంపై ఎన్‌సిటిఈ కూడా సుప్రీంకోర్టునే అనుసరిస్తూ.. వారి అభ్యర్థన పక్కన పెట్టేసి, టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి అంటూ ప్రకటించింది.

సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు ఉద్యోగంలో కొనసాగాలంటే టెట్ పాస్ కావాలని సుప్రీంకోర్టు సెప్టెంబరు 1న తీర్పును వెలువరించింది. తీర్పు ఇచ్చిన తర్వాత రెండేళ్లలో అంటే 2027 నాటికి టెట్ ఉత్తీర్ణులు కావాలని పేర్కొంది. టెట్ ఉత్తీర్ణత కాని పక్షంలో ఉద్యోగం వదులుకోవాలని తెలిపింది.

అయితే ఐదేళ్లలో పదవీ విరమణ చేయబోయేవారికి మాత్రమే టెట్ అవసరం లేదని పేర్కొనగా.. వారు పదోన్నతి పొందాలంటే మాత్రం టెట్ పాసవ్వాలని స్పష్ట చేసింది. సుప్రీంకోర్టు తీర్పు రాష్ట్రంలోని సుమారు 25 వేల నుంచి 30 వేల మందిపై ప్రభావం పడనుందని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి.

# 'ఉప' ప్రచారానికి కెసిఆర్

## 40 మంది పేర్లతో బిఆర్ఎస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు21:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారం కోసం బీఆర్ఎస్ పార్టీ 40 మందితో కూడిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆమోదం తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్ రావు తదితరులు ఈ జాబితాలో ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ చేసిన ప్రతిపాదన మేరకు ఈ 40 మందికి వాహన అనుమతి పాస్‌లను మంజూరు చేశారు.

స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేరు సైతం ఉన్నది. అలాగే, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, వి. ప్రశాంత్ రెడ్డి, జి. జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్, సబితా ఇంద్రారెడ్డి, ఎస్ నిరంజన్ రెడ్డి ఉన్నారు. మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావు, వి శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్ సైతం స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఉన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్లు టీ పద్మారావు గౌడ్, పద్మా దేవేందర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు ఎం కృష్ణ రావు, కేపీ వివేకానంద గౌడ్, డీ సుధీర్ రెడ్డి, డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, కాలేరు వెంకటేశం, పాడి కౌశిక్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, అనిల్ జాదవ్, బండారు లక్ష్మా రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, ముఠా గోపాల్, చింతా ప్రభాకర్ సైతం స్టార్ క్యాంపెయినర్లుగా ఉన్నారు.

ఎమ్మెల్సీల్లో దాసోజు శ్రవణ్, శంబీపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, టాటా మధుసూధన్, ఎల్ రమణ, తక్కెలపల్లి రవీందర్ రావు ఉన్నారు. ఎంపీ వద్దిరాజు రవి చంద్ర, మాజీ ఎమ్మెల్యేలు విష్ణు వర్ధన్ రెడ్డి, షకీల్ అమీర్ మొహమ్మద్, మాజీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, షేక్ అబ్దుల్లా సోహైల్ పేర్లు సైతం ఉన్నాయి.

## సిఎం రేవంత్‌తో కొండా దంపతులు భేటీ

>>టెండర్ వార్‌తో స్టార్టయిన కొండా వివాదం ..ఓఎస్డీ తొలగింపుతో తీవ్ర రూపం దాల్చింది. ఓఎస్డీని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు మంత్రి కొండా సురేఖ ఇంటికి వెళ్లడం, కొండా సురేఖ కూతురు సుష్మిత ఏకంగా సీఎం రేవంత్‌రెడ్డినే టార్గెట్ చేయడం మరింత ఆజ్యం పోసినట్లైంది. చివరకు మంత్రి కొండా సురేఖ..క్యాబినెట్ సమావేశానికి కూడా దుమ్మా కొట్టడంతో హీట్ మరింత పెరిగింది.

క్యాబినెట్ మీటింగ్ కూడా పక్కన పెట్టి , తన కూతురు సుష్మితతో కలిసి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలను కలిసి కొండా సురేఖ తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఓఎస్డీ సుమంత్ విషయంలో ప్రభుత్వం తీరుతో పాటు.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీ నేతలంతా తనను దూరం పెట్టారంటూ మంత్రి సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు.

ఈవివాదాల నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డితో కొండా దంపతులు భేటీకావడం ప్రాధాన్యత సంతరించుకుంది. జరిగిన వివాదాలపై కొండా సురేఖ రేవంత్‌రెడ్డికి వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. మొత్తంగా కొండా సురేఖ వివాదం సమసిపోయినట్లేనని తెలుస్తోంది.

## నేటి నుంచి ఎపి సిఎం యుఎఇ పర్యటన

### పలువురు పారిశ్రామిక వేత్తలతో 3 రోజులు భేటీలు

**విజయవాడ, అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం యూఏఈ లో ముఖ్యమంత్రి బృందం పర్యటన ఈ నెల22 నుంచి పర్యటించనున్నది.,విశాఖలో వచ్చే నెల 14, 15వ తేదీల్లో జరగనున్న పార్టనర్షిప్ సమ్మిట్ కు వివిధ సంస్థల ప్రతినిధులను ఆహ్వానించనున్న చంద్రబాబు.మూడు రోజుల పర్యటన కోసం బుధవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి దుబాయ్ సిఎం చంద్రబాబువెళ్లనున్నారు. 3 రోజుల్లో వివిధ అంతర్జాతీయ సంస్థల యాజమాన్యాలు, ప్రతినిధులతో ఒన్ టూ ఒన్ మీటింగులకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు.

పారిశ్రామికవేత్తలతో పాటు యూఏఈకి చెందిన ప్రభుత్వ ప్రతినిధులతోను భేటీలు జరుపుతారు.రేపు దుబాయ్ లో సిఐఐ రోడ్ షో కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొననున్నారు.

దుబాయ్ లో మూడవ రోజు తిశి విళిగి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొననున్న సిఎం చంద్రబాబు తొలి రోజు పర్యటనలో భాగంగా 22వ తేదీ ఐదు కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ అవుతారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లూథా గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో బుధవారం సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. ఇండస్ట్రీయల్, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్, వేర్ హౌసింగ్ సదుపాయాలు, పోర్టులుషిప్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడులపై ఆయా సంస్థల ప్రతినిధులతో చర్చించనున్న చంద్రబాబపర్యటనలో పలు ప్రాంతాలను సందర్శించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు బృందంచంద్రబాబుతో పాటు దుబాయ్ పర్యటనలో పాల్గొననున్న మంత్రులు టిజి భరత్, బిసి జనార్థన్ రెడ్డి, సిఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ఇండస్ట్రీస్ సెక్రటరీ యువరాజ్, ఎపి ఇడిబి సీఈఓ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రి రెడ్డి. నవంబర్ లో నిర్వహించే విశాఖ పార్టనర్షిప్ సమ్మిట్ ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకునేందుకు ఇప్పటికే సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో సిఎం చంద్రబాబు, నారా లోకేష్ రోడ్ షోలు నిర్వహించారు.



మంగళవారం కురిసిన భారీ వర్షానికి చెన్నైలోని ఒ ఆలయంలోకి భారీగా చేరిన వరద నీరు



ఐఎన్ఎస్ విక్రాంత్‌పై సైనికులతో ప్రధాని మోడీ

# 'విక్రాంత్'తో పాక్‌కు నిద్రకరవు

## గోవాలో నౌకాదళ సిబ్బందితో మోడీ దీపావళి వేడుకలు

**పనాజి, అక్టోబరు 21:** ఐఎన్ఎస్ విక్రాంత్ పేరు వింటే శత్రువులకు (పాకిస్థాన్) నిద్రపట్టదని ప్రధాని మోడీ అన్నారు. గోవా తీరంలోని ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నౌకాదళ సిబ్బందితో ప్రధాని మోదీ దీపావళి వేడుకలు జరుపుకున్నారు. సిబ్బంది అందరితోనూ కరచాలనంచేసిన ప్రధాని అందరికీ మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ నౌకాదళ సిబ్బందితో కలిసి దీపావళి పర్వదినాన్ని జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ దృశ్యం తన జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. తనకు ఒకవైపు మహాసముద్రం మరోవైపు భారత సైన్యం నిల్చోవడం గర్వంగా అనిపిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా కొన్ని రోజుల్లోనే పాకిస్థాన్‌ను మన మోకాళ్ల మీద పడేలా చేసిందని గుర్తుచేశారు. ఐఎన్ఎస్ విక్రాంత్ కేవలం యుద్ధ నౌక మాత్రమే కాదని ఇది 21వ శతాబ్దపు భారత కృషికి, ప్రతిభకు, నిబద్ధతకు ప్రతీక అని వెల్లడించారు.

## 'జూబ్లీ' కిటకిట

>>చేశారు.ఇందులో మంగళవారం సాయంత్రానికి దాదాపు 80 నుంచి 89 వరకు నామినేషన్ పత్రాలను తీసుకున్నారు. మంగళవారం నామినేషన్ల గడువు ముగిసినా..మిగిలిన టోకెన్లు జారీ చేసిన వారి నామినేషన్ల ప్రక్రియ బుధవారం కూడా స్వీకరించాలని రిటర్నింగ్ అధికారి నిర్ణయం తీసుకున్నారు. కాగా జారీ చేసిన 189 టోకెన్లు, గతంలో వేసిన 127 నామినేషన్లతో కలుపుకొని మొత్తం 316 నామినేషన్లు జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి దాఖలు కానున్నాయి. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్, బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి మరో సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు. వీరితోపాటు రిజిస్టర్ పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు సైతం నామినేషన్లు వేశారు. ఈ సందర్భంగా పశ్చిమ మండల డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇక్కడ గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. ప్రత్యేక పోలీసు బలగాలను మోహరించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

## నేటి నుండి పత్తి కొనుగోళ్లు

>>మద్దతు ధర కంటే తక్కువకు అమ్మమని బలవంతం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కాగా ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణలో పత్తి సాగు విస్తీర్ణం 43-44 లక్షల ఎకరాలు కాగా, అకాల వర్షాలు అనేక జిల్లాల్లో పంటలను దెబ్బతీశాయి. దీని వలన అంచనా వేసిన దిగుబడి 29 లక్షల టన్నుల నుండి దాదాపు 25 లక్షల టన్నులకు తగ్గింది. అలాగే 15 నుండి 20 శాతం పంటలో కాయ తెగులు మరియు రంగు మారడానికి కారణమైంది. తెలంగాణలోని పత్తిలో సిసిఐ దాదాపు 45 శాతం మాత్రమే కొనుగోలు చేస్తుంది. మిగిలినది ప్రైవేట్ మార్కెట్లు, దళారులకు రైతులు తక్కువ ధరలకుఅమ్ముకుంటున్నారు. ఈ విధంగా రాష్ట్రంలో ప్రస్తుతం క్వింటాలుకు రూ.5 వేలు-రూ.6వేలు మధ్య కనిష్ట ధరలకు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించాల్సి వస్తోందని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు.

### వారం - వర్జ్యం

22-10-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
శు.పాడ్యమి రా.8.18
స్వాతి రా.1.52
వర్జ్యం : ఉ.8.09-9.57
దు.ఉ.11.29-12.16
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం :** నూతన పెట్టుబడులు సమకూర్చుకుంటారు. వస్తువులు కొనుగోలు.

**వృషభం:** బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వాహనయోగం.

**మిథునం:**ముఖ్యమైన వ్యవహారాలు విజయవంతంగా పూర్తి చేస్తారు.

**కర్కాటకం :**ఎదుటి వారికి మీ సహాయాన్ని అందిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**సింహం:** మీలో దాగివున్న నైపుణ్యం వెలుగులోనికి వస్తుంది.

**కన్య :** కుటుంబ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**తుల :**స్థిరాస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక రంగం వారికి పదవులు, హోదాలు లభిస్తాయి.

**ధనుస్సు:** ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు తొలుగుతాయి.

**కుంభం:** సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసుకుంటారు.

**మీనం :** అంతర్గత రాజకీయాలు కొంత బాధిస్తాయి. సభలలో పాల్గుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# టీచర్లు 'దూరం'.. స్టూడెంట్లకు 'భారం'

>> ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య గత 15 ఏళ్ల నుంచి క్రమంగా తగ్గుతూ వస్తోంది. 20 ఏళ్ల క్రితం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీటు రావాలంటే కష్టంగా ఉండేది.. కానీ ఇప్పుడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చేరే విద్యార్థుల కోసం ప్రభుత్వం, పాఠశాల విద్య ప్రతి ఏడాది పాఠశాలల ప్రారంభం కంటే ముందు బడిబాట పెట్టి విద్యార్థులను గవర్నమెంట్ స్కూల్‌లో చేర్పించండి అని ప్రాధేయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతూ.. ప్రైవేటు పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య ఏడాదికేడాది పెరుగుతూ వస్తోంది. ఈ ఏడాది 2025-26 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలో ఉన్న 26,097 ప్రభుత్వ పాఠశాలల్లో 16.70 లక్షల మంది విద్యార్థులు చేరితే .. సుమారు 11వేల ప్రైవేటు పాఠశాలల్లో 40 లక్షల మంది విద్యార్థులు చేరారు.

**150 కిలోమీటర్లు ప్రయాణం చేస్తున్న ఉపాధ్యాయులు..**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచెప్పే ఉపాధ్యాయులు స్థానికంగా ఉండకుండా రోజువారీ వందల కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ బోధన చేస్తున్నారు. స్థానికంగా ఉండే ఉపాధ్యాయులు రాష్ట్రంలో 10 శాతం మంది కూడా లేరని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. గ్రామాల్లో సైతం ఉన్నత పాఠశాలలు ఉంటున్నాయి. అలాగే మండల కేంద్రంలో అయితే ఒక ఉన్నత పాఠశాలతోపాటు అవసరం ఉన్నచోట బాలికల పాఠశాల, ప్రాథమిక పాఠశాల వేర్వేరుగా ఉంటున్నాయి. ఇలా మండల కేంద్రంలోని పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులు సైతం పూర్తిగా మండల కేంద్రంలో నివాసం ఉండటం లేదు. వారికి దగ్గరగా ఉన్న పట్టణ కేంద్రాలు, నగరాల్లో ఉంటూ రోజూ పాఠశాలకు వచ్చి పాఠాలు బోధించి వెళుతున్నారు. ఇక కొందరు ఉపాధ్యాయులు అయితే ఏకంగా 150 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చి బోధన చేస్తున్న పాఠశాలలు కూడా ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. ఇలా ఎక్కువ దూరం ప్రయాణం చేసి వచ్చిన ఉపాధ్యాయులు అలసిపోవడంతో.. వారు విద్యార్థులకు నాణ్యమైన బోధన చేయలేకపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. స్థానికంగా ఉండే ప్రజలు కూడా ఇదే అంశాన్ని పలుసార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్న సందర్భాలుంటున్నాయి. ఇదే అంశాన్ని విద్యార్థి సంఘాలు కూడా ప్రశ్నిస్తున్నాయి. ఉపాధ్యాయులు ఎక్కువ సమయం ప్రయాణం చేయడంతో వారికి ఆరోగ్య సమస్యలు వస్తుండటంతో వైద్య ఖర్చులు అదనపుభారంగా మారుతున్నాయి. పాఠశాల విద్య శాఖలో ప్రతి నెలా 1500 నుంచి 1600 వరకు మెడికల్ బిల్లులు వస్తున్నట్టు ఉన్నతాధికారులు చెబుతున్నారు. ప్రతి ఏడాది సుమారు 20వేల నుంచి 21 వేల వరకు మెడికల్ బిల్లులను చెల్లిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. గతంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు వారికి ఎక్కడ పోస్టింగ్ ఇస్తే అక్కడే ఉండే పరిస్థితి ఉండేది. కానీ మారిన పరిస్థితులు నేపథ్యంలో స్థానికంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు పట్టణాలు, నగరాల్లో ఉంటూ రోజువారీగా ఉద్యోగాలకు వెళ్తూ వస్తున్నారు. ప్రజారవాణాతోపాటు వ్యక్తిగత రవాణా సౌకర్యం అందుబాటులోకి రావడంతోపాటు స్థానికంగా ఉండటానికి వారికి సరైన సౌకర్యాలు లేకపోవడంతో స్థానికంగా ఉండలేక.. రోజూ పాఠశాలలకు వచ్చిపోతున్నారు. అలాగే ఉద్యోగాలు పొందిన వారి పిల్లల ఉన్నత చదువుల కోసమని, తమ తల్లిదండ్రుల ఆరోగ్య అవసరారీత్యా దగ్గరలోని పట్టణాలు, నగరాల్లో ఉంటూ రోజూ పాఠశాలలకు వెళ్తూ వస్తున్నట్టు ఉపాధ్యాయులు చెబుతున్నారు. రోజువారీ ప్రయాణాలలో భాగంగా పాఠశాలలో సుమారు 6 నుంచి 7 గంటల వరకు ఉంటే కొందరు టీచర్లు ప్రయాణంలోనే 5 నుంచి 6 గంటల వరకు ఉంటున్న పరిస్థితులు రాష్ట్రంలో పలుచోట్ల కనిపిస్తున్నాయి.

**ప్రభుత్వ ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తున్నారుః ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి**

రాష్ట్రంలో పనిచేస్తున్న లక్ష మందికిపైగా ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తున్నారని నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఇప్పటికీ కూడా కొందరు ఉపాధ్యాయులు స్థానికంగానే ఉంటూ విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారని చెప్పారు. ఉపాధ్యాయులపై తప్పుడు ప్రచారం జరుగుతోందన్నారు. రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినందునే ఉపాధ్యాయులు రోజు ప్రయాణం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణతా శాతం ప్రైవేటు స్కూల్స్‌తో సమానంగా ఉంటుందన్నారు.

**పాఠశాలల్లో 62 లక్షల మంది విద్యార్థులు..**

రాష్ట్రంలో 18,250 ప్రాథమిక పాఠశాలలు. 3143 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉండగా.. 4704 ఉన్నత పాఠశాలలు(హైస్కూల్స్) ఉన్నాయి. వీటిలో 1,08,910 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీటిలో 16.70 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరు కాకుండా కెజిబివిలు, మోడల్ స్కూల్స్, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్, గవర్నమెంట్ జనరల్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో సుమారు 2.50 లక్షలకుపైగా విద్యార్థులున్నారు. అలాగే ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ గురుకుల పాఠశాలల్లో మరో 2.60 లక్షల మందికిపైగా విద్యార్థులు చదువుతున్నారు. ఇలా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రభుత్వరంగ స్కూల్స్‌లో 22 లక్షల మందికిపైగా విద్యార్థులు చదువుతున్నారు. ఇక రాష్ట్రంలో సుమారు 11వేల ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి.

వాటిలో ఎక్కువ శాతం హైస్కూల్సే ఉంటాయి. వాటిలో 40 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అంటే ప్రభుత్వ స్కూల్స్‌లో చదివే విద్యార్థుల కంటే రెండింతల కంటే ఎక్కువగానే ప్రైవేటు స్కూల్స్‌లో చదువుతున్నారన్నమాట.

# పోలీసు ఒక భరోసా

>> మార్చేందుకు పోలీ సు శాఖలో కొత్తగా ఏర్పాటైన ఈగల్ విభాగం చేస్తున్న కృషిని, సైబర్ నేరాల నివారణకు వున్న సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేస్తున్న కృషిని సిఎం అ భినందించారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో నేడు దేశానికే ఆదర్శంగా వుందని ఆయన అన్నారు. పాస్‌పోర్టుల దరఖాస్తుల పరిశీలన సహా అనేక అం శాలలో తెలంగాణ పోలీసు విభాగం పనితీరును కేంద్రం ప్రశంసించిందని సిఎం తెలిపారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పాటు వైట్ కాలర్ నేరాలపై మనుషుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని, ఈ విషయంలో ఏమాత్రం రాజీపడవద్దని ఆయన కోరారు. పోలీసులపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్ల వుండబోదని ఆయన స్పష్టం చేశారు. పోలీసులు ధైర్యంగా విధులు నిర్వహించాలని, ఎవరికి భయపవద్దని ఆయన సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటయా ్యక 16 వేల పైచిలుకు పోస్టులను భర్తీ చేశామని ఆయన తెలిపారు. అయితే సోషల్ మీడియా వ్యవహారం నేపథ్యం లో పోలీసులు ప్రతీ విషయంలో ఆచీతూచి వ్యవహరించాలని, వేసే ప్రతీ అడుగు వెనుకముందు ఆలోచించి వుండాలని సిఎం కోరారు. సమాజం గ ర్వపడేలా పోలీసుల పనితీరు వుండాలని ఆయన కోరారు. శాంతి భద్రతల విషయంలో పోలీసుల పనితీరు ఆమోఘంగా వుందని సిఎం కితాబుని చ్చారు. పోలీసులకు సర్కారు ఎల్లవేళలా అండగా వుంటుందని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర పోలీసు శాఖలో మహిళలకు పెద్దపీట వేశామని సిఎం తెలిపారు. ట్రై కమిషనరేట్లలో ఏడు జోన్‌లకు మహిళా డిసిపిలను నియమించామని ఆయన తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసు అంటే చట్టాన్ని గౌరవిం చే వారికేనని, చట్టాలను ఉల్లంఘించే వారి విషయంలో ఏమాత్రం కనికరం లేకుండా వుండాలని పోలీసులను సిఎం ఆదేశించారు. రాష్ట్రంలో మిగిలిపోయిన మావోయిస్టులు వెంటనే జనజీవన స్రవంతిలో కలవాలని, రాష్ట్రఅభివృద్ధిలో భాగస్వాములు కావాలని సిఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మావోయిస్టుల విషయంలో పోలీసులు చేబడుతున్న చర్యలను సిఎం ప్రశంసించారు. ఈ క్రమంలోనే అనేక మంది అగ్ర మావో యిస్టులు లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిశారని, మిగిలిన వారు కూడా ఇలాగే బయటకు రావాలని ఆయన కోరారు. తమ సర్కారు అభివృ ద్ధి విషయంలో ఒక పథకం ప్రకారం ముందుకు వెళుతుందని, మారుమూల ప్రాంతాలు, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలకు ప్రత్యేకంగా నిధులు కేటా యిస్తోందని సిఎం తెలిపారు.కాగా ఇదే సమావేశంలో పాల్గొన్న డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ నేరాల నివారణకు టెక్నాలజిని మరింత వాడాలని పోలీసులకు సూచించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో పోలీసులు ఎక్కడా రాజీపడకుండా వున్నారని అన్నారు. పోలీసులు విధి నిర్వహణలో పక్షపాతరహితంగా వు ండాలని ఆయన సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ సవ్యంగా వుండడం వల్లే మెరుగైన ఫలితాలు అందుకున్నామని డిజిపి తెలిపారు. అంతకు ముందు అమరులు వారు అనే పుస్తకాన్ని సిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. సమావేశం ముగిసిన తరువాత రాష్ట్రంలో అమరులైన పోలీసు కుటు బీకులతో సిఎం కొద్దిసేపు మాట్లాడారు. వారికి పోలీసు తరపున జ్ఞాపికలు అందించడంతో పాటు అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న విశ్రాంత పోలీసు ఉన్నతాధికారులతో సిఎం రేవంత్ రెడ్డి కొద్దిసేపు మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్‌తో పాటు సిటీ కొత్వాల్ సజ్జన్నార్, నిఘా విభాగం అధిపతి విజయ్‌కుమార్, గ్రేహౌండ్స్ చీఫ్‌అనిల్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.



ఉండవల్లి నివాసంలో దీపావళి వేడుకల్లో ఏపి సీఎం చంద్రబాబు దంపతులు

# రియాజ్ ఎన్‌కౌంటర్

>> రియాజ్ ఎన్‌కౌంటర్‌పై డిజిపి శివధర్ రెడ్డి స్పందిస్తూ అతన్ని పట్టుకునేందుకు పోలీసులతో పాటు స్థానికులు తీవ్రంగా కష్టపడ్డారని తెలిపారు. ఈ క్రమంలో రియాజ్ తనను పట్టుకునేందుకు వచ్చిన ఆసిఫ్ అనే వ్యక్తిపై కత్తితో దాడిచేయగా అతను తీవ్రంగా గాయపడ్డారని, దీని తరువాత రియాజ్ ను పట్టుకున్నామని డిజిపి తెలిపారు. ఇదే సమయంలో రియాజ్‌కు గాయాలు కాగా వాటికి వైద్యం చేయించేందుకు ఆసుపత్రిలో చేర్చించామని. ఆ సమయంలో ఆసుపత్రిలో అద్దాలు పగులగొట్టి రభస చేశాడని, భద్రతగా వున్న ఏఆర్ కానిస్టేబుల్ వద్ద తుపాకిని లాక్కుని కాల్పులకు యత్నించగా స హచర సిబ్బంది ఎదురు కాల్పులు జరిపారని, ఈ కాల్పుల్లో రియాజ్ చనిపోయాడని ఆయన తెలిపారు. ఒకవేళ రియాజ్ తుపాకితో కాల్పులు జరి పివుంటే మరింత మంది మరణించి వుండేవారని ఆయన తెలిపారు.

**మంగళవారం తెల్లవారుజామున రియాజ్ మృతదేహానికి పోస్టుమార్టం**

ఇదిలావుండగా పోలీసు ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన నేరగాడు రియాజ్ మృతదేహానికి సోమవారం అర్ధరాత్రి సమయంలో జిల్లా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మంగళవారం తెల్లవారుజామున ఆరు గంటల సమయంలో పట్టణంలోని స్మశానవాటికలో కుటుంబ సభ్యుల స మక్షంలో అంత్యక్రియలు పూర్తి చేశారు. కాగా రియాజ్ ఎన్‌కౌంటర్‌పై రాష్ట్ర మానవ హక్కుల సంఘం సుమోటోగా విచారణకు స్వీకరించింది. రియాజ్ ఎన్‌కౌంటర్‌పై మానవ హక్కుల వేదిక అంతకు ముందు హక్కుల సంఘంలో పిటిషన్ దాఖలు చేసి దీనిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచార ణ చేయించాలని, ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులను సస్పెండ్ చేయాలని కోరింది. కాగా ఈ ఎన్‌కౌంటర్‌పై రాష్ట్ర మానవ హక్కుల సంఘం మ ంగళవారం సుమోటోగా విచారణకు స్వీకరించింది. మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా దీనిపై సుమోటోగా విచారణకు స్వీకరించిన మానవ హ క్కుల సంఘం ఈ ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన అన్ని వివరాలు, పోస్టుమార్టం నివేదిక, ఎఫ్ఐఆర్ కాపీ నవంబ ర్ 24వ తేదీలోగా సమర్పించాలని పోలీసులను సంఘం ఆదేశించింది.

# ఎపిలో మళ్లీ కుండపోత

## అల్పపీడనంతో మరో నాలుగు రోజులు భారీ వర్షాలకు అవకాశం

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయువ్యంగా కదిలి 36 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలుపుతున్నారు. ఈ కారణంగా ఏపీ వ్యాప్తంగా వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇవాళ ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కడప జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రానున్న నాలుగు రోజుల తర్వాత దక్షిణ మధ్య,పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, ఇది మంగళవారం నాటికి అల్పపీడనంగా బలపడి, అ తర్వాత వాయుగుండంగా మారే అవకాశం ఉందని చెప్పింది. ఈ ప్రభావంతో నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు పడొచ్చని వాతావరణ విభాగం పేర్కొంది. ఈ నెల 20 బాపట్ల,ప్రకాశం,శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు,చిత్తూరు,తిరుపతి,21న పశ్చిమగోదావరి,ఏలూరు,కృష్ణా,ప్రకాశం,శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు,చిత్తూరు,తిరుపతి,22న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ,తూర్పు గోదావరి.పశ్చిమ గోదావరి,కృష్ణా,బాపట్ల,ప్రకాశం,శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు,శ్రీకాకుళం,విశాఖ,అనకాపల్లి,కాకినాడ,ఏలూరు,గుంటూరు,వైఎస్సార్ కడప,అన్నమయ్య,చిత్తూరు,జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వానలు కురుస్తాయని తెలిపింది.ఇక ఇప్పటికి అందుబాటులో ఉన్న సమాచారాన్ని అనుసరించి గత 48గంటల్లో వర్షానికి మచిలీపట్నం, పెడనలో రహదారులతో పాటు పల్లపు ప్రాంతాలు కూడా జలమయమయ్యాయి. జనజీవనం అస్తవ్యస్తంగా మారిపోయింది. రోడ్లపై ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. వాహనాలు ఆగిపోయి అవస్థలు పడ్డారు. కొన్ని ఇళ్లల్లోకి నీరు చేరడంతో నివాసితులు అవస్థలకు గురయ్యారు. విజయవాడలో నగరంలోని వర్షం తెరిపిస్తూ కురుస్తుంది.వర్షం తగ్గిందనుకునే లోపే మళ్ళీ వాన ముసురుకుంటుంది.గత రాత్రి బెంజిసర్కిల్, నిర్మలాకాన్వెంట్ రోడ్డు, పాలిక్లినిక్ రోడ్డు, రామవరప్పాడు కూడలి నుంచి ఎనికేపాడు వరకు రహదారులు చెరువులను తలపించాయి.

విజయవాడ రూరల్ 109.2 మిల్లీ మీటర్లు : ఆదివారం ఉదయం వరకు నమోదైన వివరాల ప్రకారం విజయవాడ గ్రామీణ మండలంలో అత్యధికంగా 109.2 మిల్లీ మీటర్ల వర్షం పడిందని సంబధిత అధికారులు తెలిపారు. నగరంలోని పటమట 98.2, అజిత్‌సింగ్‌నగర్ 97.8, గాంధీనగర్, భవానీపురం 97.2, జి.కొండూరు 57.8, ఎ.కొండూరు 30.4, విస్సన్నపేట 25.6, వీరులపాడు 22.2, రెడ్డిగూడెం 18.6, చందర్లపాడు 18.4, కంచికచర్ల 16.6, తిరువూరు 14.8, ఇబ్రహీంపట్నం 12.6, మేర వర్షం పడింది.

## ఎఫ్ సెట్ బైపిసి ఫైనల్ ఫేజ్‌కి
# 96 శాతం సీట్ల కేటాయింపు
### రేపటిలోగా ఫీజు చెల్లించి కాలేజీల్లో చేరాలి
### 68 కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు
### ఈడబ్ల్యూఎస్‌లో 536 మందికి సీట్లు
### సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన

**హైదరాబాద్, ప్రభాతవార్త, అక్టోబరు 21:** ఇంటర్మీడియట్‌లో బైపీసీ చదివిన విద్యార్థులు ఎఫ్ సెట్-2025 ద్వారా బి ఫార్మసీ, ఫార్మా-డి, బయో టెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే కౌన్సెలింగ్‌లో భాగంగా ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు మంగళవారం చేశారు. 10,960సీట్లకి గానూ ఫైనల్ ఫేజ్‌లో 10,595 మందికి సీట్లను కేటాయించారు. సీటుపొందిన విద్యార్థులు రేపు(గురువారం)లోగా ఫీజుచెల్లించి సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలని లేదంటే సీటు రద్దవుతుందని సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఒక ప్రకటనలో తెలిపారు. 71,309 మంది ఎప్‌సెట్-2025లో అర్హత సాధించగా వారిలో 16,336 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరయ్యారు. వారిలో 15,192 మంది 3,90,122 వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 10,595 మందికి సీట్లు కేటాయించగా మరో 365 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 96.67శాతం సీట్లను కేటాయించారు. మొదటి ఫేజ్‌లో 536 మంది ఈడబ్ల్యూఎస్ కోటా సీట్లను కేటాయించారు. 68 కాలేజీల్లో 100 శాతం సీట్లను కేటాయించారు. వాటిలో 8 యూనివర్సిటీ కాలేజీలుండగా, ఒకటి గవర్నమెంట్ కాలేజీఉంది. మరో 59 ప్రైవేటు కాలేజీల్లో 100 శాతం సీట్లను కేటాయించారు. బి ఫార్మసీ లో 124 కాలేజీల్లో 8908 సీట్లు ఉండగా వాటిలో 8560 సీట్ల(96.09శాతం)ను కేటాయించగా మరో 348 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఫార్మా డీలో 74 కాలేజీల్లో 1682 సీట్లు ఉంటే వాటిల్లో 1671 సీట్ల(99.35శాతం)ను కేటాయించారు. మరో 11 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. బయో మెడికల్ ఇంజనీరింగ్‌లో 2 కాలేజీల్లో 49 సీట్లు ఉంటే మొత్తం సీట్లను కేటాయించారు. బయో టెక్నాలజీలో 5 కాలేజీల్లో 205 సీట్లు ఉండగా మొత్తం సీట్లను కేటాయించారు. ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్‌లో 3కాలేజీల్లో 116సీట్లుండగా వాటిలో 110సీట్లను(4.83శాతం)ను కేటాయించగా మరో 6సీట్లు ఖాళీగాఉన్నాయి. మొత్తం 10,708సీట్లకుగానూ 10,012 సీట్ల(93.5 శాతం)ను కేటాయించగా మరో 696 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

## టాటాట్రస్ట్స్ ట్రస్టీగా వేణుశ్రీనివాసన్



**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** టాటా ట్రస్ట్ ట్రస్టీగా వేణు శ్రీనివాసన్ పునర్నియమితులయ్యారు. ఆయన జీవితకాలం ట్రస్టీగా వ్యవహారించేందుకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. శ్రీనివాసన్ పదవీకాలం అక్టోబర్ 23తో ముగియనున్న నేపథ్యంలో ఆయనను జీవితకాలం కొనసాగేలా నిర్ణయం తీసుకు న్నారు. టాటా సన్స్ బోర్డులో కొత్త డైరెక్టర్ల నియామకాల అంశంలో టాటా ట్రస్టీలు, మిస్త్రీ కుటుంబానికి మధ్య భిన్నాభిప్రాయలు ఉన్న సమయంలో ఈ నియామకం చోటు చేసుకోవడం గమనార్హం. అయితే ఈ నిర్ణయంపై టాటా ట్రస్ట్స్ అధికారికంగా వ్యాఖ్యానించేందుకు నిరాకరించింది. మరోవైపు, వేణు శ్రీనివాసన్ నియామకం నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టి మిస్త్రీ కుటుంబానికి చెందిన మెహ్లీ మిస్త్రీ పునర్నియామకంపై పడింది. ఆయన పదవీకాలం అక్టోబర్ 28న ముగియనుంది. ఆయన కొనసాగింపుపై అభిప్రాయ భేదాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఉత్కంఠ నెలకొంది. టాటా ట్రస్ట్స్‌కు దశాబ్దాల పాటు రతన్ టాటా ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఆయన సమయంలో టాటా ట్రస్ట్స్‌కు, గ్రూప్ ప్రధాన సంస్థ టాటా సన్స్‌కు మధ్య మంచి సమన్వయం ఉండేది. రతన్ టాటా మరణానంతరం గత ఏడాది అక్టోబర్‌లో టాటా ట్రస్ట్స్‌కు నోయల్ టాటా ఛైర్మన్‌గా నియమితులయ్యారు. టాటా సన్స్‌లో రతన్ తీసుకున్న ఏ నిర్ణయానికి ట్రస్టీలు గానీ, నామినీ డైరెక్టర్లు గానీ అడ్డుపడిన దాఖలాలు లేవు. అయితే ఆ తర్వాత నోయల్ చేసే ప్రతి పనిని ట్రస్టీలు తప్పుబడుతున్నారని సమాచారం. మెహ్లీ మిస్త్రీ కొన్ని నిర్ణయాలను వ్యతిరే కించారు. టాటా సన్స్ బోర్డులో కొత్తడైరెక్టర్ల నియామకాల అంశంలో ట్రస్టీల మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రస్టీల అంశం చర్చనీయాంశమైంది.


## మార్చి నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలిస్తాం
### ఢిల్లీలో పోలీస్ స్మారక స్థూపం వద్ద బండి సంజయ్ శ్రద్ధాంజలి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు21:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఢిల్లీలోని చాణిక్యపురి జాతీయ పోలీస్ స్మారక స్థూపం వద్ద అసువులు బాసిన పోలీసుల అమర వీరుల సేవలను స్మరిస్తూ కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో కలిసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పోలీస్ అమరవీరులను స్మరిస్తూ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. పోలీసు వీరులారా మీ త్యాగాలను ఈ దేశం ఎన్నటికీ మరవదు. మీ ధైర్య, సాహసాలు, త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడుస్తాం అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో తుపాకీ ఉండాల్సింది పోలీసుల, సైనికుల చేతుల్లోనేనని పేర్కొన్నారు. బుల్లెట్ ను నమ్ముకున్న వాళ్లు కాలగర్భంలో కలిసిపోతారన్నది చరిత్ర చాటిన సత్యం. బ్యాలెట్ ను నమ్ముకున్న వాళ్లను ప్రజాస్వామ్యవాదులంతా స్వాగతించి అక్కున చేర్చుకుంటారన్నది అక్షర సత్యం అని పేర్కొన్నారు. బుల్లెట్ ద్వారా సాధించిది ఏమీ లేదు. ప్రపంచవ్యాప్తంగా బ్యాలెట్‌కు, బుల్లెట్ కు మధ్య ప్రతి ఘటనలో చివరకు గెలిచింది బ్యాలెట్ మాత్రమేనని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ మొదటి నుండి బుల్లెట్ ను వ్యతిరేకిస్తోంది. ప్రధానినరేంద్ర మోదీ ఆధ్వర్యంలో హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకంలో కొనసాగుతున్న మావోయిస్టు నిర్మూలన తుది అంకానికి చేరుకుందన్నారు. బుల్లెట్ ను నమ్ముకున్న వాళ్లు పశ్చాత్తాపంతో ఆయుధాలను వదిలి జన జీవన స్రవంతిలోకి రావడాన్ని స్వాగతిస్తున్నాం, రాబోయే మార్చినాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించడం తథ్యమన్నారు.

## సిటిజన్ సర్వేలో పాల్గొన్న 3 లక్షల మంది
### 25తో ముగియనున్న సర్వే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు21:** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ -2047 " సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల నుండి దాదాపు మూడు లక్షలకు పైగా పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ -2047 సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీతో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున తెలంగాణడాట్‌గవ్‌డాట్‌ఇన్ అనే వెబ్‌సైట్ లో సందర్శించి ప్రతీ ఒక్కరు తమ సలహాలు సూచనలను అందించాల్సింగా ఒక అధికార ప్రకటనలో తెలియ చేశారు.

## ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు జైలుకు..



**పారిస్, అక్టోబరు 21:** ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ ఐదేళ్ల శిక్ష నిమిత్తం మంగళవారం జైలుకెళ్లాడు. తన ఎన్నికల ప్రచారానికి లిబియా నియంత గడాఫీ నుంచి అక్రమంగా నిధులు సమకూర్చుకునేందుకు కుట్ర పన్నినందుకు సర్కోజికి ఆ దేశ న్యాయస్థానం ఐదేళ్లు జైలు శిక్ష విధించింది. అందులో భాగంగానే మంగళవారం పారిస్‌లోని తన విల్లా నుండి తన భార్య కార్లా బ్రూని చేయి పట్టుకుని బయటకు రాగా, డజన్ల కొద్దీ పోలీసు అధికారుల భద్రత నడుమ మోంట్‌పర్నాస్సే జిల్లాలోని 19వ శతాబ్దపు జైలుకు వెళ్లారు. మరోవైపు జైలు శిక్ష విధింపుపై హైకోర్టులో అప్పీల్ చేశాడు. ఆ పిటిషన్‌పై ఇంకా విచారణ ప్రారంభం కాలేదని అతడి న్యాయవాది క్రిస్టోఫ్ ఇంగ్రెయిన్ తెలిపారు. సర్కోజి జైలు నుంచి త్వరలోనే నిర్దోషిగా విడుదలవుతారని ఆశా భావం వ్యక్తం చేశారు. 2007-2012 మధ్య కాలంలో ఫ్రాన్స్ అధ్యక్షుడిగా నికోలస్ సర్కోజీ కొనసాగిన విషయం తెలిసిందే.

# రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా దీపావళి వేడుకలు
### ఇళ్లు, దుకాణాలు పూలు, విద్యుద్దీపాలతో అలంకరణ
### ఆనందోత్సాహాల నడుమ బాణాసంచా కాలుస్తూ సంబరాలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు21:** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దీపావళి పండుగను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఇళ్లు, దుకాణాలను పూలు, విద్యుద్దీపాలతో అలంకరించారు. భక్తి శ్రద్ధలతో లక్ష్మీదేవిని పూజించారు. సాయంత్రం చిన్నా పెద్ద అంతా కలిసి ఆనందోత్సవాల నడుమ బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. యాదగిరిగుట్ట ఆలయంలో దీపావళి పర్వదినం సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి విశేష పూజలు నిర్వహించారు. సాయం కాలం ఆరాధన అనంతరం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం స్వామి వారికి అమ్మవారికి మహాలక్ష్మీ ఆరాధన నిర్వహించారు. అమ్మవారి ఆలయ ముఖ మండపంలో ప్రత్యేక మండపం పై అధిష్ఠింప చేసి, వివిధ రకాల పుష్పాలతో, అలంకరించి అమ్మవారికి మాలగా చేసి, మంగళ హారతులు, ఫలహారాలతో నైవేద్యాలతో అమ్మవారికి సమర్పించి శాస్త్రోక్తంగా పూజలు చేపట్టారు. సాయంత్రం అమ్మవారికి ధనలక్ష్మీ పూజా కార్యక్రమాన్ని చేసి బాణ సంచా కాల్చడం మొదలగు కార్యక్రమం నిర్వహించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంపిణీ చేశారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి జరుపుకున్నారు. బాణసంచా కాల్చి రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. బోయినపల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి మల్లారెడ్డి కుటుంబ సభ్యులతో బొమ్మల కొలువును దర్శించుకుని కుటుంబ సభ్యులతో టపాసులు కాలుస్తూ సందడిగా గడిపారు. ఖమ్మంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తన నివాసంలో కుటుంబ సభ్యులతో దీపావళి సంబరాలు చేసుకున్నారు. హైదరాబాద్ నగర వ్యాప్తంగా దీపావళి సంబరాలు జోరుగా సాగాయి. లోగిళ్లతోపాటు దుకాణాల సముదాయాలు దీపాల వెలుగులో కాంతులీనాయి. చిన్నా పెద్ద అంతా కలసి ఆనందోత్సాహాల నడుమ బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. హిమాయత్‌నగర్, నారాయణగూడలలో లక్ష్మీదేవి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బొమ్మా కొలువును అందంగా అలంకరించారు. టపాకాయల శబ్దాలతో నగరమంతా మారుమోగింది. పట్నమంతా పొగతో నిండ పోయింది. హనుమకొండ జిల్లా పరకాలలో దీపావళి పండుగ ఘనంగా జరుపుకున్నారు. బాణసంచా షాపుల వద్ద కొనుగోలుదారుల సందడి నెలకొంది. హనుమకొండ, కాజీపేట, హసన్‌పర్తి కేంద్రాలలో ప్రజలు దీపాలు వెలిగించి టపాసులు పేల్చారు.

**హైదరాబాద్‌లో 57 ఫ్లోర్ల బిల్డింగ్‌పై టపాసులు**

దీపావళి టపాసుల మోతకు హైదరాబాద్ నగరం షేక్ అయింది. టపాసుల వెలుగుల్లో మెరిసిపోయింది. నగరంలోనే అతిపెద్ద స్కై.స్క్రాపర్‌పై టపాసులు కాల్చిన వీడియో వైరల్ అవుతోంది. కోకాపేట్‌లో నిర్మిస్తోన్న 57 ఫ్లోర్ల బిల్డింగ్‌పై నుంచి షాట్స్ పేల్చగా మరింత అద్భుతంగా కనిపించింది. ఆకాశాన్ని తాకే ఈ కాంతుల వెలుగులో భాగ్యనగరం ప్రకాశించింది. రాత్రి వేళ ఎటు చూసినా నగరపు వెలుగులు,టపాసుల రంగులు మైమరిపించాయి.

## కానిస్టేబుల్ ప్రమోద్‌పై రియాజ్ దాడి మొదలు ఎన్‌కౌంటర్ పరిణామాలు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన నిజామాబాద్ పట్టణ సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ దారుణ హత్య, ఈ హత్యకు కారకుడైన నేరగాడు రియాజ్ ఎన్‌కౌంటర్, ఆ తరువాత జరిగిన పరిణామాలు వరుసగా ఇలావున్నాయి

1. ఈ నెల 17వ తేదీ రాత్రి రియాజ్ అనే పాత నేరగాడిని సిసిఎస్ కానిస్టే బుల్ ప్రమోద్ తన బైక్‌పై మరో యువకుడితో కలిసి పోలీసు స్టేషన్‌కు తీసుకువస్తుండగా దాడిచేశాడు. ఈ దాడి లో ప్రమోద్ చనిపోగా మరో యువకుడు గాయపడ్డాడు.
2. కానిస్టేబుల్ ప్రమోద్‌ను హత్యచేసిన నేరగాడు రియాజ్ కోసం 18వ తేదీ ఉదయం నుంచి ఎనిమిది బృందాల పోలీసుల గాలింపు, డ్రోన్లతో పర్యవేక్షణ.
3. ఈ నెల 19వ తేదీన అతి కష్టంతో పాత లారీ క్యాబిన్‌లో వుండగా రియాజ్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఈ క్రమంలో తనను పట్టుకునేందుకు పోలీసులతో పాటు వచ్చిన ఆసిఫ్ అనే వెల్డర్‌ను కత్తితో పొడిచి రియాజ్ గాయపరిచాడు. ఈ క్రమంలో రియాజ్‌కు కూడా గాయాలు అవడంతో అత న్ని ఆసుపత్రికి తరలింపు. తనను పోలీసులు పట్టుకోగానే స్పందించాలని తన అనుచరులకు రియాజ్ పిలుపు. ఈ నేపథ్యంలోనే రియాజ్ పట్టుబడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్.
4. సోమవారం అంటే ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నం రియాజ్‌కు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలో భాగంగా ఎక్స్‌రే తీస్తుండగా ఆసుపత్రి గది అ ద్దాలు పగులగొట్టి భద్రతగా వున్న ఏఆర్ కానిస్టేబుల్ తుపాకి లాక్కుని కాల్పులకు యత్నించాడు. పోలీసులు వెంటనే స్పందించి కాల్పులు జరపడం తో రియాజ్ ఆసుపత్రిలో ఎక్స్ రే యూనిట్ వద్ద హతమయ్యాడు.
5. రియాజ్ మృతదేహం వున్న ప్రాంతాన్ని కొన్ని గంటల పాటు సీజ్ చేసిన పోలీసులు.
6. రాత్రి ఏడు గంటల ప్రాంతంలో రియాజ్ మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రి మార్చ్యురీకి తరలింపు.
7. అర్ధరాత్రి ఒంటి గంట నుంచి రెండు గంటల సమయంలో రియాజ్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహణ.
8. మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు రియాజ్ మృతదేహాన్ని అతని కుటుంబ సభ్యులకు అప్పగింత.
9. మంగళవారం తెల్లవారుజామున ఐదు గంటల ప్రాంతంలో స్థానిక స్మశానవాటికలో రియాజ్ మృతదేహానికి అంత్యక్రియలు పూర్తి.
10. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా నిజామాబాద్ పట్టణంలో భారీగా పోలీసుల మోహరింపు.
11. మంగళవారం సాయంత్రం రియాజ్ ఎన్‌కౌంటర్ గురించి డిజిపి శివధర్ రెడ్డి మీడియాకు వివరాల వెల్లడి.

## త్వరలో భారత్‌కు నెతన్యాహు

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమిన్ నెతన్యాహు త్వరలోనే భారత్ పర్యటనకు రానున్నారు. దీపావళి పురస్కరించుకుని భారత ప్రధాని మోడీకి, దేశ ప్రజలకు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. "దీపావళి పండుగ గొప్ప దేశానికి ఆశ, శాంతి, శ్రేయస్సు తీసుకురావాలి. ఇరు దేశాల మధ్య శాశ్వత స్నేహం కొనసాగాలి" అని ఆకాంక్షించారు. ఈ మేరకు నెతన్యాహు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. 'భారతదేశం అంతటా లక్షలాది మంది చీకటిపై విజయానికి గుర్తుగా దీపాలను వెలిగిస్తారని, ప్రతి ఒక్కరి జీవితంలో దీపావళి వెలుగులు ప్రకాశింపజేయాలి. ఈ దీపాల పండుగ ప్రకాశవంతమైన రేపటిపై విశ్వాసం ఉంచడానికి మనందరికి స్ఫూర్తినివ్వాలి' అని పేర్కొంటూ నెతన్యాహు రాసుకొచ్చారు. ఇదే సందర్భంలో ఈ ఏడాది ఆఖరులో భారత పర్యటనకు వస్తున్నట్లు తెలిపారు. ఆత్మీయ సోదరుడు నరేంద్రమోడీతో సమావేశం కావడానికి ఆతృతగా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు.

### ట్రంప్- పుతిన్ భేటీ వాయిదా

ఉక్రెయిన్- రష్యా మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు ఇంకా కొలిక్కిరావడం లేదు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో హంగేరి రాజధాని బుడాపెస్ట్‌లో డొనాల్డ్ ట్రంప్ భేటీ కావాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ట్రంప్- పుతిన్ భేటీకి సంబంధించి వ్యవహారాలపై ఇరు దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం నిరవధికంగా వాయిదా పడింది. ఈ నేపథ్యంలోనే పుతిన్‌తో ట్రంప్ భేటీ వాయిదా పడినట్లు అమెరికా మీడియాలో వార్తలు వెలువడ్డాయి. అయితే, అధికారికంగా ఎలాంటి ప్రకటనవిడుదల కాలేదు.

# జీవన్‌రెడ్డి ఆరోపణలపై అధ్యయనం చేస్తాం
### కొండా సురేఖ వివాదం ముగిసింది: మహేశ్‌కుమార్ గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు21:** తనను మానసికంగా హింస పెడుతున్నారని.. కాంగ్రెసోడు అడిగితే అభివృద్ధి చేయరా? అంటూ ఆ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి చేసిన భావోద్వేగ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డి తమ సీనియర్ నేత అని.. ఆయన చెప్పున్న అంశాలను పరిశీలిస్తామని చెప్పారు. జీవన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై అధ్యయనం చేస్తామన్నారు. జీవన్ రెడ్డికి ఏమైనా సమస్యలుంటే అక్కడి మంత్రి లక్ష్మణ్ పరిష్కరిస్తారని చెప్పారు. మంత్రుల్లో తనకంటే సీనియర్లు ఉన్నారని. తనకంటే జూనియర్లుఉన్నారని వ్యాఖ్యానించారు. మంత్రి కొండాసురేఖ వివాదం ముగి సిందని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మాట్లాడేప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. సున్నితమైన అంశాలపై స్పందించేటప్పుడు సంయమనం పాటించాలన్నారు.

కొండా సురేఖతో మాట్లాడమని సీఎం రేవంత్ ఆదేశించారని, ముఖ్యమంత్రికి మంత్రులం దరూ సమానమేనని స్పష్టం చేశారు. సురేఖకు ఉన్నఇబ్బందులను ముఖ్యమంత్రితో చెప్పానని, తన కూతురు పొరపాటున మాట్లాడిందని కొండా దంపతులు విచారంవ్యక్తం చేశారని తెలిపారు. ఇక నుండి ఏ సమస్య ఉన్నా తనకే చెప్పమని సురేఖతో సీఎం రేవంత్ చెప్పారని వివరించారు. పార్టీలో ఉన్న సమస్యలను క్రమశిక్షణ కమిటీ పరిష్కరిస్తుందన్నారు. కాంగ్రెస్‌పార్టీలో సమస్యలను చాలా పెద్దమనసుతో పరిష్కారం చేసుకుంటామని చెప్పారు. తనను హలాల్ చేసి రోజుకింత ఎందుకు చంపే స్తున్నారు? అంటూ సోమవారం జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఒకేసారి చంపండంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముందు అసహనంవ్యక్తం చేశారు. కమిటీలు, కాంట్రాక్టులు బీఆర్ఎస్ నుంచి వచ్చినవారికే ఇస్తున్నారని మండిపడ్డారు. తాము వలస దారుల మేమీ కాదని ఆగ్రహించారు. తాము కాంగ్రెస్ కౌలుదారులంకాదని పట్టాదారులమంటూ వ్యాఖ్యానించారు.

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై జీవన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వాడె వడు అసలు మామీద పెత్తనం చెలాయిం చడా నికి? మేము చెప్తే అభివృద్ధి చేయడంలేదు! ఫిరాయింపు ఎమ్మెల్యేల మాటలువింటున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు అడిగితేనే అభివృద్ధి చేస్తాం అనిబోర్డు పెట్టుకున్నారా? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## 25న నాగులచవితి రాత్రికి పెద్దశేషవాహనసేవ



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** దీపావళిపర్వదినం తరువాత నాల్గవరోజు శనివారం నాగులచవితి పర్వదినం జరుగుతుంది. శనివారం రాత్రి 7గంటలకు నాగులచవితి పర్వదినాన మలయప్ప స్వామి ఏడు తలల పెద్దశేషుని వాహనంగా చేసుకుని ఊరేగనున్నారు. పెద్దశేషునిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగడం ప్రత్యేకత.

# నేచురల్ ఫార్మింగ్‌కు ప్రాధాన్యం
### పప్పుదినుసుల వంగడాల విత్తనం పంపిణీ చేసిన వ్యవసాయ మంత్రి తుమ్మల




పప్పుదినుసుల వంగడాలను రైతులకు అందజేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేచురల్ ఫార్మింగ్‌కు ప్రాధన్యతనిస్తున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. హైదరాబాద్ నుండి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని పప్పుదినుసుల వంగడాల విత్తనం పంపిణీ చేసినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రాయోజిన పథకాలను పునరుద్ధరిస్తూ, గరిష్ట స్థాయిలో రైతుల ప్రయోజనం చేకూరేలా చర్యలు చేపట్టామన్నారు. గౌరవ వ్యవసాయశాఖ మంత్రి తెలియజేశారు. వీటకి గత ప్రభుత్వం రాష్ట్ర వాటా విడుదల చేయకపోవడంతో రైతాంగం పదేళ్లలో దాదాపు రూ.3 వేల కోట్లు నష్టపోయిందని చెప్పారు. రాష్ట్రంలో వరితో పాటు పప్పుదినుసులు, నూనె గింజల సాగును కూడా పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ యాసంగిలో రూ.2.68 కోట్ల సబ్సిడీతో 49,397 ఎకరాలకు సరిపడా 5825 క్వింటాళ్ల శనగ విత్తనాలు 14 జిల్లాలలో పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రూ.48.54 కోట్లతో ఆహార భద్రత పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే పత్తి కొనుగోలు ప్రారంభం అయినట్టు తెలిపారు. కపాస్ కిసాన్ యాప్‌లో ఇప్పటి వరకు 21,07,272 మంది రైతులు రిజిస్టర్ చేసుకున్నారని పంటను అమ్ముకోవడానికి స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని వెల్లడించారు. రైతుల మొబైల్ నెంబర్ అప్ డేట్ చేసేందుకు వ్యవసాయ శాఖ యాప్‌లో ప్రత్యేక ఆప్షన్ అందుబాటులో తెచ్చిందన్నారు. రైతులు తమ పంటను తడవకుండా చూసుకోవడంతో పాటు, నిర్దిష్ట తేమ శాతం, ప్రమాణాలతో తెచ్చే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కాగా మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న పంటను ఇప్పటికే 100 సెంటర్లు ప్రారంభం కాగా, ఇందులో 30 సెంటర్ల ద్వారా 220 టన్నులు కొనుగోలు చేసినట్టు పేర్కొన్నారు.

## రూపాయి హారతితో నూతన వస్త్రాల్లో మెరిసిన తిరుమలేశుడు
### వేడుకగా దీపావళి ఆస్థానం



**తిరుమల, అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమంప్రకారం పూజలందుకునే ఏడు కొండల వేంకటేశ్వ రస్వామికి దీపావళి ఆస్థానం ఆలయ అర్చకులు, అధికారులు వేడుకగా నిర్వహించారు. శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి విశ్వక్సేనుల ఉత్సవమూర్తులను ఆనంద నిలయంలో గరుడాళ్వార్ సన్నిధిలోఉంచి ఆస్థానం చేపట్టారు. ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపించి కర్పూర మంగళహారతులతో ప్రసాద నివేదనలు చేశారు. మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలు ధరింపజేసి రూపాయి హారతితో ప్రత్యేక హారతులు నివేదించడంతో ఆస్థానం ముగిసింది. అనంతరం తీర్థం.శఠారితో అర్చకులు అధికారులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో పెద్దజీయంగారు, చిన్నజీయంగారు, ఆలయ డిప్యూటీ ఇఒ ఎం.లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, టిటిడి సివిఎస్‌ఒ కెవి మురళీకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీలంకెల సుబ్బరాయుడు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, బొక్కసం ఇన్‌ఛార్జి గురురాజరావు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అవకాడో సాగుపై దృష్టి

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణలో అవకాడో సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. దీంతో రాష్ట్రంలోని రైతులు కొత్తపంటలు సాగు చేయాలనే లక్ష్యంతో ములుగు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఫ్రూట్స్ సంస్థ పరిశోధనలు చేస్తోంది. అందులో భాగంగా అత్యంత పోషకాలు, ఔషధాలు ఉండే అవకాడో సాగును ఎంచుకున్నది. అమెరికా, మెక్సికోలో విస్తారంగా సాగుచేసే అవకాడోలో అనువైన రకాలను ఎంపికచేసి పరిశోధనలు మొదలు పెట్టింది. తెలంగాణకు అనుకూలమైన ఆర సుప్రీం, కూర్గ్ అనే రకాలను ఎంచుకున్నది. ఇటీవల ఉద్యానశాఖ డైరెక్టర్ యాస్మిన్‌బాషా, జాయింట్ డైరెక్టర్ సునీత, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీధర్ స్వయంగా ఎకరా విస్తీర్ణంలో 208 మొకలు నాటారు. ప్రధానంగా ఆర్క సుప్రీం, కూర్గ్ రవి అవకాడో వంగడాలను తీసుకొచ్చి ఎకరా విస్తీర్ణంలో సాగు చేయాలని నిర్ణయించారు. ఇందుకు ప్రత్యేకంగా స్థలాన్ని గుర్తించారు. అవకాడో మొక్కలను పెంచే విధానం, దిగుబడి ఎలా వస్తుంది, మార్కెట్‌లో విక్రయాలు తదితర అంశాలను అధ్యయనం చేస్తారు. ఫలాలు చేతికొచ్చిన తర్వాత ఎక్సలెన్స్‌లో మొక్కలు పెంచి రాష్ట్రంలోని రైతులకు అందించాలని నిర్ణయించారు. కాగా తెలంగాణలో అవకాడో సాగు ఇప్పుడు కొత్తగా వస్తున్న పంటలలో ఒకటి. రైతులు ఈ పంటను సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు, ఎందుకంటే ఇది మంచి లాభదాయకమైన పంటగా భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అవకాడో సాగుకు అనుకూలమైన వాతావరణం ఉందని, అలాగే దీనికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని కొందరు రైతులు ఇప్పటికే నిరూపించారు. ఎకరా విస్తీర్ణంలో ఈ పంట సాగుకు 208 మొక్కలు అవసరం. ఇక ఎకరాలో సాగుకు రూ.1.20 లక్షల ఖర్చవుతుంది. నాటిన మూడేళ్ల తర్వాత దిగుబడి ప్రారంభమై, 20 ఏళ్ల పాటు నిరంతరాయంగా దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో రూ.300 రూ.400 వరకు ధర పలుకుతోంది. ఈ అంశాలు పరిశీలించి భవిష్యత్తులో రైతులకి అందించాలని నిర్ణయించినట్లు ఏడీహెచ్ శ్రీధర్ తెలిపారు.

# సింగరేణిలో లైజన్ అధికార్ల నియామకం

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో ఎస్సీ, ఎస్టీ లైజన్ ఆఫీసర్లను నియమిస్తూ ఆ సంస్థ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఏడు ప్రాంతాలకు కొత్తగా లైజన్ ఆఫీసర్లను నియమించింది. వీరిలో కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాకు డీవైసీఎంవో కె మాలతి, శ్రీరాంపూర్ ఏరియాకు డీజీఎం ఆనంద్ కుమార్, ఎస్టీపీపీ ఏరియాకు డీజీఎం జె శ్రీనివాస్, మంద మర్రి ఏరియాకు ఈఎం ఎస్ఈ చంద్రమౌళి, బెల్లంపల్లి ఏరియాకు డి.ప్రసాంత్, రామగుండం -2 ఏరియాకు డీజీఎం ఎస్.సంతోస్ కుమార్, రామగుండం-3 ఏరియాకు అడిషనల్ మేనేజర్ మహేశ్వరి యమితులయ్యారు. సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించిన ప్రమోషన్లు, ఇతర సమస్యల పరిష్కారానికి లైజన్ ఆఫీసర్లు చొరవచూపాలని సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసింది.

శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానము
గ్రా॥ & మం॥ ఐనవోలు, హనుమకొండ జిల్లా
లేఖ నెం. SMSD/109/2025 ఈ-టెండర్ & సీల్డు టెండర్ ప్రకటన తేది: 01.09.2025
[illegible] 2026సం.రము జాతర సందర్భంగా [illegible] ఈ-టెండర్స్‌లో [illegible] తేది: 20.10.2025 నుండి 03.11.2025 సా.4.00గం.ల వరకు ఆన్‌లైన్ http://www.tender.telangana.gov.in website నందు [illegible] 2. 2026 సం.రము జాతర సందర్భంగా [illegible] తేది: 24.10.2025 [illegible] ఫోన్ నెం. 9866440753, 9652516722 [illegible]
DIPR.NO. 9496-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 21.10.2025 సం/-. కార్యనిర్వహణాధికారి.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)
E PROCUREMENT SHORT TENDER NOTICE

| | |
|---|---|
| NIT No. 93/MAU61-USI0HB(BG)/16/2025-HB, Dt.21.10.2025. | APCRDA- H&B (Housing)- "RFP for selection of Service Provider for House Keeping services and Security services for APCRDA project office building at Rayapudi, Amaravati capital city"-Tender Notice-Reg. |
| NIT No. 94/MAU61-USI0HB(BG)/17/2025-HB, Dt.21.10.2025. | APCRDA- H&B (Housing)- "RFP for selection of Service Provider for technical facility management services and IT operations & maintenance services for APCRDA project office building at Rayapudi, Amaravati Capital City."-Tender Notice-Reg. |

The bid can be downloaded on AP e-procurement portal from 22.10.2025 to 29.10.2025 up to 14.00 Hrs. Pre-Bid Meeting Date 24.10.2025 Due date for submission of Bid 29.10.2025 up to 15.00 Hrs, Technical bid opening 29.10.2025 @16.00 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

NIT No. 95/MAU61-USI0US(OTH)/32/2025-IFR, Dt.18.10.2025
E PROCUREMENT TENDER NOTICE
NAME OF WORK: APCRDA - "RFP for Engagement of Consultant for the Preparation of a Comprehensive Disaster Risk Management & Resilience Plan for Amaravati Capital City Area, Andhra Pradesh".
The bid can be downloaded on AP e-procurement portal from 22.10.2025 to 12.11.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 12.11.2025 up to 15.00 Hrs, Technical bid opening 12.11.2025 @16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Commissioner, APCRDA, Vijayawada


మంచి పనులు చేసి అహంకారం పెంచుకున్న వాడికంటే పాపం చేసి పశ్చాత్తపడ్డ వాడు ముందుగా తరిస్తాడు.

-సిసిరో

# కాలుష్యం కరాళనృత్యం!

టపాసులకు ఢిల్లీ వాతావరణానికీ అసలే పడదని తేలిపోయింది. అంతకుముందు అందరూ అనుకున్నట్లు పంట వ్యర్థాలు కాల్చిన పొగ కాలుష్యానికి తాజాగా టపాసుల కాలుష్యం వచ్చి చేరింది. గత యేడాది దీపావళి నాటి కన్నా ఈసారి ఢిల్లీలో కాలుష్యం కరాళనృత్యం చేసింది. న్యూఢిల్లీలో దీపావళి వేడుకల సందర్భంగా వాయుకాలుష్యం పెరిగిపోయింది. బాణసంచా పేలుళ్లతో వాయు నాణ్యత బాగా తగ్గిపోయింది.దీపావళి మరుసటి రోజున అంటే మంగళవారం ఉదయం గాలి నాణ్యత సూచి ఐక్యూఐ 979గా నమోదైంది. ఈసారి ఢిల్లీ కాలుష్యస్థాయిపై గత అనుభవాల రీత్యా 'గ్రీన్ క్రాకర్స్'కు మాత్రమే సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. అయినా కాలుష్య స్థాయిని స్థిరీకరించడం లేదా తగ్గించడం సాధ్యపడలేదు. గత యేడాది పండగ జరిగిన మరునాడు ఈ రీడింగ్ 296 క్యూఐతో పోల్చి చూసుకున్నప్పుడు తాజాగా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అతి ప్రమాదకరస్థాయిని చేరుకుందని కేంద్ర, కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. సోమవారం సాయంత్రానికి ఢిల్లీలో ఏక్యూఐ 345 వద్ద నిలబడి ఉందని సిస్టమ్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్ కాస్టింగ్ అండ్ రిసెర్చ్(సఫర్) వివరించింది.కాగా ఇలాంటి కాలుష్యం వల్ల ప్రజలకు శ్వాసకోస వ్యాధులు సోకే ప్రమాదముందని హెచ్చరించింది కూడా. ఈ గాలిని ఏ మాత్రం పీల్చినా తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులకుగురయ్యే అవకాశముంది. గత యేడాది ఇంతకన్నా తక్కువ రీడింగ్‌కే ప్రాణాపాయమున్నట్లు ప్రభుత్వాలు, కాలుష్య నియంత్రణ సంస్థలు హెచ్చరించాయి. అయినా అనారోగ్యాల సంఖ్య తక్కువ స్థాయి నమోదై అప్పట్లో ప్రభుత్వాలు ఊపిరి పీల్చుకున్నాయి. కానీ ఈసారి అలా కాదు. టపాసుల వేడుక ఎలాంటి ప్రమాదం తెచ్చిపడుతుందోననే భయంతో సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా జోక్యం చేసుకొంది. గ్రీన్ దీపావళి కోసం చేయదగిన అన్ని సలహాలను, సూచనలనూ ఇచ్చింది. అయినా కాలుష్యం ఏ మాత్రమూ తగ్గలేదు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో సుప్రీంకోర్టు తీర్పు విషయంలో పర్యావరణ ప్రేమికులు కాస్త తత్తర పడ్డారు. కారణం ఢిల్లీవాసులకు టపాసులు కాల్చుకోడానికి మాత్రమే అనుమతినిచ్చింది. పెరిగే వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు అందుబాటులో ఉన్న ఏ ప్రక్షాళన ప్రక్రియ ఢిల్లీ వాసులకు ఊరట కలిగించలేకపోయింది. దీపావళిని కేవలం బాణసంచా కాల్చుకోడానికే పరిమితం చేయరాదని అక్కడి ప్రభుత్వాలు ఎవరున్నా ఘోషిస్తుంటాయి. టపాసుల మీద గత ప్రభుత్వం విధించిన నిషేధాన్ని సుప్రీంకోర్టు సడలించి గ్రీన్ కాకర్స్‌ను అనుమతించింది. గతంలోనూ ఇలాంటి సూచనలు సలహాలు ఉన్నప్పటికి ప్రజలు వాటిని పాటించలేకపోయారు. ప్రభుత్వం చతికిలపడిపోయింది. గాలి నాణ్యతను తగ్గించి, వాయుకాలుష్యం పెరిగే విషయంలో గతంలో ఎన్నడూ ప్రభుత్వ ప్రతిపాదిత పథకాలు కానీ కార్య క్రమాలు కానీ పూర్తిగా అమల్లోకి రాలేదు. దాంతో ఢిల్లీకి కాలుష్య బాధలు పెరిగిపోయాయి. దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. కోర్టులు కూడా ఆరోగ్యంగా జీవించే హక్కు మాటున టపాసులకు అనుమతినివ్వడం మంచిదే. అయి నప్పటికీ ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడమే అయింది.తమ అనుభవంలోకి వచ్చేసరికి న్యాయకోవిదులకు సైతం కళ్లు తేలవేసే ప్రమాదం ఏర్పడింది. పర్యావరణ పరిరక్షణ,ప్రజా రోగ్యం ఈ రెండూ ఏ సమాజానికైనా ముఖ్యమే. ఈ నేపథ్యంలోనే ఈయేడాది అక్టోబరు 15న సుప్రీంకోర్టు తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే 'గ్రీన్ క్రాకర్స్'ను కాల్చుకో వచ్చని ఆదేశించింది. సాధారణ టపాసులతో పోలిస్తే గ్రీన్ క్రాకర్స్ 30 శాతం నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీ రింగ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అభివృద్ధి చేసింది. వీటిలో అల్యూమినియం, బేరియం వంటి హానికర రసాయనాలు అతి తక్కువగా ఉంటాయి. కనుక ఢిల్లీ కాలుష్యానికి అడ్డుకట్ట వేయగలవని అందరూ భావించారు. ఇదే నమ్మకం తో అధికారుల అంచనాలతో ధర్మాసనం 'గ్రీన్ క్రాకర్స్'ను అనుమతించింది. హానికర రసాయనాలు తక్కువగా ఉండే గ్రీన్ క్రాకర్స్‌ను సుప్రీంకోర్టు అనుమతించి ఉండకపోతే సోమవారం నాటి రాత్రి బాణాసంచా పేలుళ్ల ప్రభావంతో ఎంతమంది ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యే వారో తలచుకుంటేనే ఆందోళన వ్యక్తమవుతోంది. టపాసుల కాల్చేందుకు నిర్దిష్ట సమయాలను కూడా సుప్రీంకోర్టు నిర్దేశించింది. సాధారణ అపాయకర క్రాకర్స్ స్థానే తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే 'గ్రీన్ క్రాకర్స్'నే వాడాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలయ్యే విషయంలో ప్రభుత్వ శాఖల వైఫ ల్యం ఉండటం వల్లనే పూర్తిస్థాయి ఫలితం దక్కలేదన్నది విమర్శ. తమ చుట్టూ ముంచుకొచ్చే కాలుష్య పొగలను తట్టుకునేందుకైనా ఢిల్లీ ప్రజలు గ్రీన్ క్రాకర్స్‌ను వినియోగించి ఉండాల్సిందే. వారే సహకరించకపోతే ఏ రీతిన ఢిల్లీ వాసులు కాలుష్య రహిత జీవనం సాగించగలరో ఆలోచించుకోవాలి. ఢిల్లీకి దరిదాపుల్లో ఉన్న పొరుగు రాష్ట్రాలలో పంట వ్యర్థాలను తగులబెట్టే అలవాటే ఆ ప్రాంతాన్ని కాలుష్యంతో ముంచెత్తుతోంది. ప్రస్తుతం పంట వ్యర్థాలను తగులబెట్టే సమయం కూడా కాదు. దీపావళి బాణసంచాపై నిషేధాలున్నా లేకున్నా ఢిల్లీలో కాలుష్యం బాగా పెరిగిపోయింది. పట్టపగలు కూడా ఇల్లు విడిచి బయటకు రాలేని పరిస్థితికి గాలి నాణ్యత దిగజారిపోయింది. తాజాగా ఢిల్లీలో కాలుష్యస్థాయి ఎక్యూఐ 979ఉంది. కోల్‌కత్తాలో కూడా కాలుష్య సూచిక ఎక్యూఐ 350 ఉంది. కాలుష్యం తగ్గించడానికి ఎన్ని చర్యలు తీసుకున్నా ఉపశమనం లభించలేదంటే ఏం చేయాలో అంతర్జాతీయ నిపుణుల సహాయం తీసుకోవాల్సిందే.

పుస్తకం విలువ దాని ఖరీదుతో వెలకట్టకండి. ఆ పుస్తకం ఇచ్చే అపార విజ్ఞానంతో వెలకట్టండి.



ఆస్కార్‌వైల్డ్

ప్రపంచాన్ని జయించిన వాడి కంటే తన మనస్సును జయించినవాడు వీరుడు, ధైర్యవంతుడు.



థామస్ ఫుల్లర్

## ప్రజావాక్కు



### మావోయిస్టు అగ్రనేతల కొత్త మార్గం

ఇటీవలి కాలంలో మావోయిస్టు అగ్రనేతలు అడవులను వీడి సాధారణ జనజీవన స్రవంతిలోకి అడుగుపెడుతున్నారు.ఏళ్లతరబడి ఆయుధ పోరాటం, రహస్య జీవనం, పోలీసు ఎదుర్కొళ్లతో గడిపినవారు ఇప్పుడు శాంతియుత మార్గంలో ప్రజలతో కలిసిపోవాలని నిర్ణయించుకోవడం ఒక సానుకూల పరిణామం. ఇది ప్రభుత్వం చేపడుతున్న పునరావాస విధానాలు, సంభాషణ ప్రయత్నాల ఫలితమని చెప్పవచ్చు. గతంలో ఆలోచనా వాదాల కోసం అడవుల్లోకి వెళ్లిన వీరు, ఇప్పుడు ఆ ఆలోచనలను ప్రజా ప్రగతికిఉపయోగించాలనే దిశగా మారుతున్నారు. విద్య, ఉపాధి, కుటుంబ జీవితం పట్ల ఆకర్షితులవడం, తమ పిల్లల భవిష్యత్తు కోసం శాంతి మార్గం ఎంచుకోవడం కూడా ప్రధాన కారణాలు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### శిథిలావస్థకు చేరువలో విద్యా కేంద్రాలు

రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలోని మండలాలలో మండల విద్యా వనరుల కేంద్రాలు శిథిలావస్థకు చేరువలో ఉన్నాయి. అనేక మండల విద్యావనుల కేంద్రంలలో పై భాగములు పెచ్చులుఊడి సలాకులు సైతంబహిర్గతం కావడం వల్ల నిత్యం మండల విద్యావనాల కేంద్రానికి వచ్చే ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారు. విద్యా వనరుల కేంద్రాలు ఎప్పుడు కూలిపోతుందో అనేటువంటి ఆందోళనల మధ్య మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పని చేస్తున్నారు. వివిధ మండలంలో అనేక ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలు అధిక సంఖ్యలో ఉన్నాయి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### కాలుష్యానికి కారణాలు వెతకాలి

దేశంలో జరుగుతున్న వాయు, ధ్వని, జల కాలుష్యానికి కారణాలు వెతకాలి. అందుకు ప్రభుత్వం నివారణా చర్యలు తీసుకోవాలి. దేశ రాజధాని ఢిల్లీలో వాయు శబ్ద కాలుష్యాలు అధికంగా నమోదు అవుతుండడం విచారకరం. ఢిల్లీతో పాటు దేశంలో అతిపెద్ద నగరాల్లో కూడా వాయు శబ్ద,జల,కాలుష్యాలు జరుగుతున్నాయి. కాలుష్యం ముఖ్యంగా మోటారు వాహనాల ద్వారా పరిశ్రమల ద్వారా వంట చెరుకు కాల్చడం వల్ల జరుగుతుంది.

- డి. చాంద్ బాషా, కర్నూలు

### సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త

ఇప్పుడు మన జీవితంలో ప్రతి పని ఆన్‌లైన్ ద్వారా జరుగుతోంది. డబ్బుబదిలీ, షాపింగ్, బిల్లులచెల్లింపు, సామాజిక మాధ్యమాల వాడకం. ఈఅవకాశాన్ని సైబర్ నేరగాళ్ల దుర్వినియోగం చేస్తున్నారు. సైబర్ నేరగాళ్ల మన వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ సమాచారం, పాస్‌వర్డ్, ఓటీపీలు తెలుసుకొని మోసాలు చేస్తారు. వీరు ఫిషింగ్ లింకులు, ఫేక్ కాల్స్, సోషల్ మీడియా ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు వంటి మార్గాల ద్వారా మనల్ని మోసం చేస్తారు. ప్రజలు జాగ్రత్తగా ఉండడం అత్యవసరం. ఎవరైనా బ్యాంక్ నుండి కాల్ చేశామని చెప్పి ఓటీపీ అడిగితే ఇవ్వకూడదు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదు. పాస్‌వర్డ్‌లు తరచూ మార్చడం, భద్రమైన వెబ్‌సైట్లు మాత్రమే వాడడం మంచిది. ప్రభుత్వం, పోలీసులు కూడా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజలందరూ సైబర్ భద్రతపై చైతన్యంగా ఉండాలి.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### భద్రతా వ్యవస్థల వైఫల్యం

ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా బస్సుల్లో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాలు ప్రజలను తీవ్రఆందోళనకు గురిచేస్తున్నాయి. రోడ్డు ప్రయాణాల్లో అత్యంత సురక్షితంగా భావించిన బస్సు ప్రయాణం, క్షణాల్లోనే మృత్యుశాలగా మారిపోవడం మన భద్రతా వ్యవస్థల వైఫల్యాన్ని బట్టబయలు చేస్తోంది. సాంకేతిక లోపాలు, నిర్లక్ష్యం, లాభదాహంతో చేసిన అనధికార మార్పులు, ఇవన్నీ కలసి ప్రాణాంతక దుర్ఘటనలకు దారితీస్తున్నాయి. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో జరిగిన ఘోరఅగ్నిప్రమాదం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. అక్టోబర్ 2025లో జరిగిన ఈ దుర్ఘటనలో 21మంది సజీవదహనమయ్యారు. దర్యాప్తులో తేలిన వివరాలు మరింత భయానకంగా ఉన్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పరీక్ష విధానాల్లో లోపాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంత విప్లవాత్మకమైన మార్పు, తరతరాలుగా ఉన్న నల్లబల్లశుద్ధ ముక్కకు బదులుగా అండ్ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌ను ఏర్పాటు చేయడం, వాటికి ఇరువైపులా గ్రీన్‌బోర్డులు ప్రొవైడ్ చేయడం, ఇంటర్నెట్‌తో కనెక్ట్ చేస్తూ అవసరమైన విద్యార్థులకు ట్యాబ్స్ డిక్షనరీస్ ప్రొవైడ్ చేస్తూ పాఠాలు చెప్పించడం. అయితే పాఠ్య పుస్తకాలు పరీక్ష విధానాల్లో ఇంకా లోపాలున్నాయి.

- వీరగంట భాస్కర్ రావు,బొబ్బిలి

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భారత్, చైనాల మైత్రి ప్రపంచాభివృద్ధి కోసమే

*25వ యస్.సి.ఓ (సింఘై కోపరేషన్ ఆర్గనైజేషన్) టియన్‌జిన్‌లో జిన్‌పింగ్ మోడీ సమావేశం గ్లోబల్ శాంతిస్థాపనకు, బహుముఖాభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ సమ్మిట్‌లో గ్లోబల్ గవర్నన్స్ ఇనీషియేటివ్ (జిజిఐ) ప్రత్యేకస్థానం వహిస్తుంది. జిన్‌పింగ్ ప్రతిపాదించిన అయిదు సూత్రాలు మార్గదర్శకంగా ఉన్నాయి. సార్వభౌమాధికార సమానత్వం, ఇంటర్నేషనల్ రూల్ ఆఫ్ లా పాటించడం, బహుళపక్ష వాదం, ప్రజలను కేంద్రీకరించే ఏ విధానమైనా,నిజమైన ఫలితాలు రాబట్టాలి. జిజిఐ ప్రజల బాగుకోసం జిన్‌పింగ్ ప్రతిపాదించడం హర్షణీయం. మోడీ బలపర్చటం ఈ ప్రతిపాదనలకు మరింత ఊతానిచ్చింది. యస్.సి.ఓ, బ్రిక్స్ కీలక సభ్యులుగా చైనా, భారత్ గ్లోబల్ గవర్నెన్స్ కోసం శ్రమించాలి. అంతేగాదు అన్ని ప్రతిపాదనలు దేశాల స్థాయిలో ఆలోచించేలా చేయగలుగుతే భారత్, చైనా ఇతర దేశాల అభివృద్ధితోపాటు శాంతి స్థాపనకు కృషి చేసినవారవుతారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇతోధిక ప్రోత్సాహం అందించాలి. ప్రపంచపాలన సరైన దిశలో నడిచే విధంగా ఈ రెండు దేశాలు మరింత కృషి చేస్తే ప్రపంచశాంతికి అభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుంది.*



రావులపాటి సీతారాం రావు

భారత్, చైనాల మైత్రి మీద ప్రపంచ శాంతి ఆధారపడి ఉందని ఒక విజ్ఞుడు అన్న మాటల్లోని నిజం తరచి తరచి చూడాల్సిన అవసరం లేదు. కొన్ని దశాబ్దాల కిందట రష్యా, అమెరికాల వైఖరిని అనుసరించే దేశాల్లో శాంతి, సుస్థిరత భాసిల్లుతుందని అనేవారు. ఆ చైనా, భారత్‌లు ఆ స్థాయిలో ఇప్పుడు నాయకత్వ దశకు చేరుకున్నాయన్న ఆలోచనను కొట్టిపడేయొద్దు. ఇప్పటికి చైనా భారత్‌ల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి డెబ్బైఐదేళ్లు నిండాయి. 1950 సంవత్సరం నుంచి ఏర్పడిన ఈ సంబంధం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది. భాయీ-భాయీగా మెలగాలనుకున్న ఈ దేశాల నాయకులు విడిపోతూ, కలుస్తూనే ఉన్నారు. ఘర్షణలు పడ్డారు. అభివృద్ధిలో పోటీపడ్డారు. దౌత్య సంబంధాలు పూర్తిగా సత్సంబంధాల దిశగా అడుగులు వేయకపోయినా తొందరపడి తెగతెంపులు చేసుకోలేదు. అవసరాన్ని బట్టి ఒకరు కోపాన్ని ప్రదర్శిస్తే మరొకరు తగ్గే విధంగా ప్రవర్తించారు. కుటుంబంలోని సోదరుల మాదిరే నడుచుకున్నారు. అంతమాత్రాన చైనా,భారత్ అక్కరకు వస్తుందని గట్టిగా ఎవరూ చెప్పలేరు. చైనా కోసం భారత్ ఇతర దేశాలతో స్నేహం తెంపుకోదు. చైనాను కాదని ఇతర దేశాలను దగ్గరకు తీయదు. దౌత్య సంబంధాలు నిర్వచించటం కష్టం. ఒక త్రాసులో దేశాల విలువలను తూచేందుకు తూనిక రాళ్లను ఎవరూ కనిపెట్టలేదు. 'వరల్డ్ ఈజ్ స్మాల్' అన్న నానుడి ఊరికనే ప్రాచుర్యం పొందలేదు. చిన్న దేశాన్ని పెద్ద దేశం పక్కన పడేసి పెద్ద దేశానికే పెద్దపీట వేసే స్థితిలో అంతర్జాతీయ వ్యవహారాలు లేవు. ఎవరి దారి వారిదే కానీ అంత మాత్రాన వారి దారులు కలవవని ఎవరూ బల్లగుద్ది చెప్పలేరు. ఈ మధ్య కాలంలో చైనా ప్రసిడెంట్ జిన్‌పింగ్, భారత ప్రధాని నరేంద్ర మోడీ ( 2014-2024) 18 సార్లు కలిశారు. 2014 సంవత్సరాన్ని చైనా, ఇండియా ఫ్రెండ్‌షిప్ సంవత్సరంగా ప్రకటించారు. అందుకనే జిన్‌పింగ్ అధికారికంగా భారత్‌లోని అహమ్మదాబాద్‌ను అంటే ప్రధాని స్వంత రాష్ట్రాన్ని సందర్శించి మరింత దగ్గరగా స్నేహసంబంధాలను పెంపొందించుకుంటామని ప్రకటించారు. మోడీ కూడా 2015లో చైనాను మొదటి సారిగా జిన్‌పింగ్ సొంత రాష్ట్రంలోనే చైనా పర్యటన మొదలు పెట్టారు. ఇన్నిసార్లు కలిసినా, ఇద్దరు నాయకులు 2024లో 16వ బ్రిక్స్ సమ్మిట్ సందర్భంగా కజాన్‌లో ప్రత్యేకంగా విడిగా కలుసుకొని ఇరు దేశాల స్నేహసంబంధాలను మరింత దృఢతరం చేసుకోవాలని మాట్లాడుకున్నారు. ఇన్నిసార్లు కలుసుకొని మాట్లాడుకున్నంత మాత్రాన, విభేదాలు తొలిగిపోతాయని, విద్వేషాలు రగులుకోవని భావించటం పొరపాటే. కానీ ఇలా కలుసుకోవటం ఒకరినొకరు అర్థం చేసుకొనే ప్రయత్నం చేయడం సంబంధాలను మెరుగుపర్చుకొనేందుకు విద్వేషాలను తొలగించుకొనేందుకే! ఇది తెలుసుకోవాల్సిన అవసరం పాకిస్థాన్, అమెరికా లాంటి దేశాలకు ఉన్నది. జాగ్రత్తపడే



దేశాలు ఈ దేశాల వైఖరిని చూసి వాస్తవికతను దౌత్యపరంగా అర్థం చేసుకొని మార్పులూ, చేర్పులకు చోటిచ్చే ప్రయత్నం చేయొచ్చు. ఈ సందర్భంగా యు.ఎన్.ఓ పాత్ర గమనార్హం. యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ ఏర్పడి 80 సంవత్సరాలయింది. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలతో యావత్తు ప్రపంచానికి సంభవించిన నష్టాలను అధిగమించి, ఫాసిస్ట్ చర్యలకు చరమగీతం పాడేందుకు ఏర్పడ్డ వ్యవస్థ ముఖ్యోద్దేశం ప్రపంచ శాంతితోపాటు అభివృద్ధిని సాధించడం. ఆ లక్ష్యంతో ఏర్పడ్డ ఈ సంస్థ మీద ఎన్నో ఆశలున్నాయి. కొన్నిసార్లు ఆ ఆశలు అడియాసలైనా దేశాల మధ్య ఏర్పడ ఘర్షణలను యుద్ధాలను నివారించడానికి, నిర్మూలించడానికి మధ్యవర్తిత్వం వహించే దిశగా చాలాసార్లు విజయాన్ని తాత్కాలికంగా అయినా సాధించగలిగింది. ఈ మధ్యకాలంలో అమెరికా ఐ.ఎమ్.ఎఫ్ లాంటి అనుబంధ వ్యవస్థలు బలహీనపడుతున్న వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. సెక్యూరిటీ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం కలిగిన దేశాలు వీటో ఆయుధాన్ని అడ్డగోలుగా వాడుతూ అసలుకేమోసాన్ని తలపెట్టడం యు.ఎన్.ఓను దెబ్బతీస్తున్నది. అగ్రదేశాలు యు.యన్.ఓను బలహీనపర్చటాన్ని వ్యతిరేకించి గట్టి చర్యలు తలపెట్టకపోతే ప్రపంచ శాంతి అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితమవుతాయి. ఏకపక్షవాదం (యూనిలేటరలిజం) నుంచి (మల్టీ లేటరలిజం) బహుపక్షవాదం దిశగా అందుకే అడుగులు పడుతున్నాయి. కొందరు సభ్యులకు విటో పవర్, మారిన పరిస్థితుల్లో ధారాదత్తం చేయడం ఎంత మాత్రం సమంజసంగా లేదు. సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యత్వం విషయంలో సమగ్ర మార్పులు అవసరమనిపిస్తుంది. అన్ని దేశాలు సమానం అన్న సిద్ధాంత ప్రాతిపదిక మీద సెక్యూరిటీ కౌన్సిల్ విధానపర నిర్ణయాలను దృష్టిలో ఉంచుకొని శాంతి అభివృద్ధి కోసం నిర్ణయాలు తీసుకోవాలి. అగ్రదేశాల నాయకత్వం, యు.ఎన్.ఓ వ్యవస్థను బలోపేతం చేయాలి. నిర్వీర్యం చేయకూడదు. ప్రస్తుతం కొన్ని దేశాల మధ్య ఘర్షణలూ, యుద్ధాల విషయాలలో నిర్ణయాలు పక్షపాతరహితంగా ఉండటం లేదన్న విమర్శ వినపడుతున్నది. కంటితుడుపు చర్యలతో యుయన్ఓ లక్ష్యాలు నెరవేరవు. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్- పాలస్తీనా, పాకిస్థాన్- అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్- ఇండియాల మధ్య సరిహద్దు తగాదాలతో ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న కాశ్మీర్ సమస్య పరిష్కార దిశగా అడుగులు వేయలేకపోతున్నది. పహల్గాం సంఘటన తర్వాత తీసుకున్నచర్యలు తీవ్రంగాలేవు. ముఖ్యంగా టెర్రరిజం అణచివేత విధానంలో స్పష్టతను దేశాలకు ఇవ్వలేకపోతున్నది. చైనా, భారత్ దేశాలు ప్రస్తుత పరిస్థితులలో బహుళపక్ష వాదంతో శాంతి, అభివృద్ధి సాధించడం కోసం ముందడుగు వేయాలి. 25వ యస్.సి.ఓ (సింఘై కోపరేషన్ ఆర్గనైజేషన్) టియన్‌జిన్‌లో జిన్‌పింగ్ మోడీ సమావేశం గ్లోబల్ శాంతిస్థాపనకు, బహుముఖాభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ సమ్మిట్‌లో గ్లోబల్ గవర్నన్స్ ఇనీషియేటివ్ (జిజిఐ) ప్రత్యేకస్థానం వహిస్తుంది. జిన్‌పింగ్ ప్రతిపాదించిన అయిదు సూత్రాలు మార్గదర్శకంగా ఉన్నాయి. సార్వభౌమాధికార సమానత్వం, ఇంటర్నేషనల్ రూల్ ఆఫ్ లా పాటించడం,బహుళపక్ష వాదం, ప్రజలను కేంద్రీ కరించే ఏ విధానమైనా,నిజమైన ఫలితాలు రాబట్టాలి.జిజిఐ ప్రజల బాగుకోసం జిన్‌పింగ్ ప్రతిపాదించడం హర్షణీయం. మోడీ బలపర్చటం ఈ ప్రతిపాదనలకు మరింత ఊతానిచ్చింది. యస్.సి.ఓ, బ్రిక్స్ కీలక సభ్యులుగా చైనా, భారత్ గ్లోబల్ గవర్నెన్స్ కోసం శ్రమించాలి. అంతేగాదు అన్ని ప్రతిపాదనలు దేశాల స్థాయిలో ఆలోచించేలా చేయగలుగుతే భారత్, చైనా ఇతర దేశాల అభివృద్ధితోపాటుశాంతి స్థాపనకు కృషి చేసినవారవుతారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇతోధిక ప్రోత్సాహం అందించాలి. ప్రపంచపాలన సరైన దిశలో నడిచే విధంగా ఈ రెండు దేశాలు మరింత కృషి చేస్తే ప్రపంచశాంతికి అభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుంది. •

# ప్రశ్నార్థకంగా మారిన మహిళల భద్రత!

బుగ్గన మధుసూదనరెడ్డి

ఈ మధ్య కాలంలో కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు, లైంగిక వేధింపులు చూస్తూవుంటే కేంద్ర,రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెనుభూతమై మన హృదయాల్ని తీవ్రంగా కలిచి వేయకమానదు. ఎందుకంటే ఈ రోజుల్లో ఏ పేపర్ తిరిగేసిన ఏదో ఒక మూలన మహిళలపై, అభం, శుభం తెలియని చిన్నారులపై జరుగుతున్న దారుణాలకు సంబంధించిన వార్తలే మనకు తరచుగా కళ్లకు కడుతూ ఉంటాయి. దర్శనం ఇస్తూ ఉంటాయి. మన జాతిపిత, అహింసవాది గాంధీ మహాత్ముడు సెలవిచ్చినట్లుగా అర్థరాత్రి మహిళలు ఒంటరిగా స్వేచ్ఛగా తిరుగాడినప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యంలభించినట్లు. అయితే ఎందరో మన స్వాతంత్ర్య సమరయోధులు తమ తమ ప్రాణత్యాగాలతో, ఎనలేని దేశభక్తితో మనకు బ్రిటిష్ వారి దాస్య శృంఖలాల నుంచి బంధవిముక్తులు గావించి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లభించేటట్లు చేసి నేటికి దాదాపు 78 వసంతాలు కావస్తున్నప్పటికీ ముఖ్యంగా ఇంకను మహిళలకు భద్రత అనేది గగన కుసుమంగా పరిణమించడం అత్యంత దిగ్భ్రాంతికరం, ఆందోళనకరమైన విషయం. కేంద్ర ప్రభుత్వం వారు మహిళల భద్రత కోసమని ఎన్ని కఠిన, దిశ చట్టాల వంటివి తీసుకువచ్చినా మహిళలపై జరుగుతున్న అత్యాచారాల పరంపర నిరంతరం కొనసాగుతుండటం ముఖ్యంగా ఆడపిల్లలు గల ప్రతి ఒక్క తల్లిదండ్రులలో అత్యంత తీవ్రస్థాయిలో భయాందోళన రేకెత్తించే విషయం అనే మాట సత్యదూరం కాదు. పోలీస్, న్యాయవ్యవస్థ వారు మహిళలపై జరుగుతున్న ఇలాంటి అరాచకాలు,దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసేందుకు తమ శక్తి వంచన లేకుండా అవిరళ కృషి చేస్తున్నప్పటికీ, మహిళల జీవితాలతో ఆటలాడుకుంటున్న




మానవ మృగాలను చాలా తీవ్రస్థాయిలో కఠినంగా శిక్షిస్తున్నప్పటికీ అవి బూడిదలో పోసిన పన్నీరుగా మిగిలిపోతుండటం అత్యంత దురదృష్టకరం. ఏది ఏమైన కేవలం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, పోలీసుశాఖ, న్యాయవ్యవస్థ వారే కాకుండా ప్రతి ఒక్క మానవతావాదులు, మానవహక్కుల సంఘాల వారు, మహిళల భద్రతను కోరుకునే ప్రతిఒక్కరూ కూడా మహిళలపై జరుగుతున్న ఇలాంటి అమానుష అత్యాచారాలు, లైంగిక దాడులను నియంత్రించే విషయంలోతమ వంతుగా భాగస్వాములై మహిళల మాన, ప్రాణాలకు ఒక రక్షణ కవచంలా నిలబడి తీరాలి. అంతేగాకుండా గ్రామ, గ్రామాన, నగరాలలోని వీధి వీధిన మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై చాలా తీవ్రస్థాయిలో ఉద్యమించేలా మహిళ అభ్యున్నతి కోరే సంఘాలు ఏర్పడితే మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, దౌర్జన్యాలకు, అరాచకాలకు కొంతలో కొంతైన అడ్డుకట్ట వేయవచ్చు. ఏమైనా రానున్న రోజుల్లోనైనా కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు పూర్తి స్థాయిలో రక్షణ చేకూరి,వారిలో నెలకొన్న అభద్రతాభావం తెరమరుగై వారి జీవితాలు సుఖ, శాంతి, సంతోషాలతో వర్ధిల్లాలని యావత్తు భారత దేశ ప్రజానీకం మనసా,వాచ కర్మణా కోరుకుందాం. అలాగే యావత్తు మహిళలోకం ఐకమత్యమే మహాబలం అనే మన పెద్దల నీతి సామెతకు లోబడి అత్యంత ధైర్య సాహసాలతో ఆనాటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సాహస నారిమణీ, వీరనారి అయిన ఝన్సీలక్ష్మీ బాయ్‌లా ముందుకు దూసుకెళ్లి ఈ సమాజంలో తమపై జరుగుతున్న దారుణ అకృత్యాలను పూర్తి స్థాయిలో నియంత్రించేలా,రక్షణ చేకూరేలా చేయమని ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై,పోలీసు,న్యాయ వ్యవస్థపై రాష్ట్ర మహిళా లోకం యావత్తు ఒకే త్రాటిపై నిలిచి చాలా తీవ్రస్థాయిలో వారిపై ఒత్తిడి తీసుకువచ్చి తమ హక్కులను కాపాడుకోవాలి.వాటి అమలుకు అత్యంత చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలి. జయ జయహో మహిళాలోకం, వారి హక్కులు మరో పది కాలాల పాటు వర్ధిల్లాలి. వారు తమ ఉనికిని చాలా గొప్పగా చాటాలి! •

# ఉద్యోగ కల్పనతోనే ఆర్థిక వృద్ధి సాధ్యం!



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

అధికారం చేపట్టక ముందు ఎన్నికల ప్రచారంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని ప్రధానిగా మోడీ గద్దెనెక్కినారు. ఇప్పుడు 11 ఏళ్ల తర్వాత నిరుద్యోగ సమస్యపై దృష్టి పెట్టి జాతీయ కార్మిక ఉద్యోగ విధానం శ్రమశక్తి నీతి 2025 పథకం ముసాయిదాయను రూపొందించడానికి నిర్ణయించాలంటే అధికారంలో ఉన్న ఈ 11 సంవత్సరాలు నిరుద్యోగం గురించి పట్టించుకోలేదా ?నేపాల్‌లో యువత తిరుగుబాటును చూసి నిరుద్యోగ సమస్య గుర్తొచ్చిందా? 2014లో నిరుద్యోగ రేటు 4.7 శాతంకాగా నేడు 6.1 శాతానికి పెరిగింది. 2014లో 89 మంది మాత్రమే ఉన్న డాలర్ బిలియనీయర్లు 2025 నాటికి 358 మంది మనదేశంలో పెరిగారు. ఈ బడా కార్పొరేట్లు ఉద్యోగాలు కల్పించలేదా? ఉద్యోగాలు కల్పించకనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశం ఎలామారింది. జిడిపి పరంగానా ? ఈ సంపద బిలియనీర్ల చేతుల్లో మాత్రమే ఉన్నదా? అంటే సంపద కేంద్రీకరణ జరిగిందా? పేద మధ్యతరగతి ప్రజలకు ఈ పెరిగిన జీడీపీ అందక ఉద్యోగాలు లేక కడు పేదరికంలో ఉన్నారు. బడా పారిశ్రామిక సంస్థలకు కారు చౌకగా ప్రకృతి వనరులను ధారదత్తం చేస్తున్నది ఎందుకు? వారికి రుణమాఫీలు, రాయితీలు ఇచ్చి ఆర్థిక వ్యవస్థను బలహీనపరిచి పేదరికం నిరుద్యోగం పెరిగే విధంగా చేస్తున్న మన పాలకులకు అప్పుడప్పుడు నిరుద్యోగం గుర్తొస్తుంది. నూతన ఆర్థిక విధానాలు చేపట్టిన తర్వాత అభివృద్ధి పేరు తో మన ప్రభుత్వాలు అధికారికంగా ప్రజల భూములను కార్పొరేట్లకు అప్పగించడం జరుగుతున్నది. పరిశ్రమలు పెడితే స్థానికులకు పెద్దసంఖ్యలో ఉద్యోగాలు వస్తాయని ప్రజలను మభ్యపెడుతూ వేలకువేల ఎకరాలు కార్పొరేట్లకు అప్పగించడం పరిపాటిగా మారింది. మన ప్రధానమంత్రులు ముఖ్యమంత్రులు పేర్లకన్నా మన కార్పొరేట్ల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఈ కార్పొరేట్ల వల్ల ఎన్నిఉద్యోగాలు వచ్చాయోగాని ఎన్ని లక్షల ఎకరాల భూములను తీరాలను సముద్రాలను చివరకు ఆకాశాన్ని కూడా వారికి ఏ మేరకు అప్పగించారు ప్రజలకు తెలుసు. పరిశ్రమల పేరిటకార్పొరేట్లకు అప్పగించిన భూములతోనే ఉపాధి కల్పన జరిగిఉంటే ఈ దేశంలో నిరుద్యోగం సమస్య ఉండేది కాదు. మనదేశంలో జిడిపి పెరుగుతున్నది బిలియనీర్లు పెరుగుతున్నారు. బిలియనీర్ల పెరుగుదలకు జిడిపి పెరుగుదలకు సంబంధం ఉంటుందే గాని నిరుద్యోగ నిర్మూలనకు సంబంధంలేదని మన పాలకులకు తెలియదా?మనదేశంలో స్థూల జాతీయోత్పత్తి( జిడిపి)



పెరుగుదల అందరినీ కలుపుకొని పోయేవిధంగా సమ్మిళిత వృద్ధిగా జరగక నేడు దేశంలో 50 శాతం జనాభా ఈ జిడిపి పెరుగుదలకు దూరంగా ఉన్నారని అందరికీ తెలిసిన మన పాలకులు దీనిని పట్టించుకోక ఎంతసేపు జిడిపి పెరుగుదలనే కొలమానంగా భావించి దేశ ఆర్థిక అభివృద్ధి జరిగిపోతున్నదని భావిస్తున్నారు. జిడిపి పెరుగుదలతో ఉద్యోగ కల్పన గాని ప్రజల ఆదాయాలు పెరగడంగాని ప్రజా శ్రేయస్సు పెంపొందించడంగాని నామ మాత్రంగా ఉన్నాయని అందరికీ తెలిసిన విషయమే.1980-1990 మధ్యకాలంలో పెరుగుతున్న జీడీపీ రేట్లు ప్రతి ఒక్క పాయింట్ పెరిగిన శాతానికి రెండు లక్షల ఉద్యోగాలు సంఘటిత రంగంలో పెరిగాయని ఆనాడు భారత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలియజేసింది.సంఘటిత రంగంలో అనగా ప్రభుత్వప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు లెక్కలు అంచనా వేసింది 1980లో 14 శాతం జీడీపీ పెరిగితే తద్వారా 28 లక్షల ఉద్యోగాలు రాగా తర్వాత 1990-2000 మధ్యకాలంలో ఉద్యోగాల పెరుగుదల రేటు జీడీపీ పెరుగుదల రేటుకు సగానికి పడిపోయింది.2000-2010 మధ్యకాలంలో ఒక శాతం జీడీపీ పెరుగుదల రేటుకు 52,000 కొత్త ఉద్యోగాలు మాత్రమే వచ్చినాయి. ఇలా వరుసగా సగానికి సగం ఉద్యోగాలు పెరుగుదల రేటు తగ్గిపోతున్నది. కాబట్టిపెరుగుదల రేటు ప్రజా శ్రేయస్సు సూచిక కాదు. ఆ తర్వాత ఎందుకో ఆర్బిఐ ఉద్యోగ పెరుగుదల రేటు అంచనా వేయడం మానేసింది. భారత్‌ను బహిరంగ ఆర్థిక వ్యవస్థగా ఓపెన్ ఎకానమీగా విదేశీ పెట్టుబడిదారులకు తలుపులు తెరిచారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ సి రంగరాజన్ దేశంలో జరుగుతున్న జీడీపీ వృద్ధి రేటును లోతుగా విస్తృతంగా తర్కించి ఏడాదికి 6.5 శాతంగా ఉన్నదని నిర్ణయానికి వచ్చినారు. ఈ వృద్ధిరేటు సహితికంగా అధిక స్థాయిలో ఉన్నదని రంగరాజన్ చెప్పుతూనే ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు ఈవృద్ధి రేటు సరిపోదని ఇంకా వృద్ధిరేటు అధికంగా జరగాలని భావించినారు.ఈ వృద్ధిరేటు వలన మన దేశం దిగువ మధ్యతరగతి ఆదాయ ఆర్థిక వ్యవస్థగానే ఉందనే తెలుస్తున్నది. ఇలా ఆర్థిక శాస్త్రవేత్తలు పాలకులు నిరుద్యోగ పెరుగుదల రేటును పరిగణలోకి తీసుకోకుండా వృద్ధి రేటును మాత్రమే దేశాభివృద్ధి సూచికగా పరిగణిస్తున్నారు. సెంటర్ ఫర్ ఇండియన్ ఎకానమీ ప్రకారం 2024సంవత్సరాల వయసు వారిలో 63శాతం నిరుద్యోగులు ఉన్నారు. యువతలో ప్రతి పదిమందిలోఆరుగురు నిరుద్యోగులు. సెప్టెంబర్ 2021లో 15-19 వయసు వాళ్లలో 67.21 శాతం 20-24 సంవత్సరాల వారిలో 46.28 శాతం 25-29 వయసు వాళ్లలో 13.24 నిరుద్యోగులు ఉన్నారు. దేశ భవిష్యత్తు యువశక్తిపై ఆధారపడి ఉంటుంది అనేది తెలిసిందే.జనాభాలో యువత శాతం పెరగడంయువ శక్తి పెరుగుదలకు చిహ్నం.ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని ముందుకు నడిపించేదివారే.అటువంటిది వారే నిరాశనిస్పృహలతో పనిపాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? 2010-2020 మధ్యకాలంలో ఉద్యోగావకాశాలు ఇంకా తగ్గిపోయాయి.మూలధన సాంద్రత పద్ధతుల ద్వారా ఉత్పత్తులు గణనీయంగా పెరిగి తద్వారా జీడీపీ గణనీయంగా పెరుగుతుంది.ఉపాధిఅవకాశాలుమాత్రం పెరగడంలేదనేది అక్షరసత్యం.యువతను ఉత్పత్తి కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసుకొని తద్వారావారికి ఉపాధి కల్పించి మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారాలి.ఆదిశగా జాతీయ కార్మిక ఉద్యోగవిధానం పథకం రూపొందించుకోవాలి. •

# ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి ..

## దేశప్రజలకు ప్రధాని మోడీ లేఖ!



**న్యూఢిల్లీ, అక్టోబర్ 21:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలను ఉద్దేశిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు. అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. కొన్ని నెలల క్రితం మనం చేపట్టిన ఆపరేషన్ సిందూరే ఇందుకు ఉదాహరణ. మనం భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం. ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉంది. మావోయిస్టుల నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాలతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు నిండాయి. మన దేశ రాజ్యాంగంపై విశ్వాసంతో అనేకమంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి జన జీవన స్రవంతిలోకి వచ్చిన అనేకమందిని మనం ఇటీవల చూశాం. దేశానికి ఇది ఒక గొప్ప విజయం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల జిఎస్టీ రేట్లను తగ్గించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఈ జిఎస్టీ రేట్ల తగ్గింపు కారణంగా ప్రజలకు పెద్ద మొత్తంలో లబ్ధి చేకూరుతుందన్నారు. ఇక, పౌరులు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రధాని పిలుపునిచ్చారు. అన్ని భాషలను గౌరవించాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. మనం తీసుకునే ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించి యోగాను ఆచరిద్దామన్నారు. ఈ ప్రయత్నాలన్నీ మనల్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తాయన్నారు.



# వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు

## - బీహార్ సిఎం నితీశ్‌కుమార్ హామీ

**పాట్నా, అక్టోబరు 21:** బీహార్‌లో మళ్లీ ఎన్‌డిఏయే విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలపైనే ప్రధానంగా దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. మంగళవారం ముజఫర్‌పూర్ జిల్లాలోని మినాపూర్‌లో ఎన్నికల బహిరంగ సభలో నితీశ్ కుమార్ మాట్లాడుతూ, రానున్న ఐదేళ్లలో యువతకు కోటి ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారు. 50 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మొత్తంగా వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాల కల్పిస్తామని నితీశ్ కుమార్ పునరుద్ఘాటించారు. ఇరవై ఏళ్లుగా తమ ప్రభుత్వం నిరంతరం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశాం. విద్య నుంచి శాంతిభద్రతల వరకు ఎంతో చేశాం. తాము అందరికోసం పనిచేశాం. ఇప్పుడు ఆ ఆటవిక పాలన నుంచి పూర్తిగా స్వేచ్ఛగా బయటపడ్డాం. రాష్ట్రంలో ప్రేమ, సోదరభావం, శాంతి వాతావరణం నెలకొంది. ఇది తమ ప్రభుత్వం ఘనత అని చెప్పుకొచ్చారు. లాలూప్రసాద్ అధికారంలో ఉన్నప్పుడు మహిళల కోసం ఏమీ చేయలేదని, దాణా కుంభకోణంలో చార్జిషీట్ ఆయన పదవి నుంచి తప్పుకునేలా చేసినప్పుడు భార్య రబ్రీదేవిని ముఖ్యమంత్రిని చేశారని విమర్శలు గుపినపంచారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని, ఇందులో భాగంగా పెద్ద ఎత్తున స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పథకాన్ని ప్రారంభించి ఇటీవల ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున కోటి మందికి పైగా లబ్ధిదారుల ఖాతాల్లోకి బదిలీ చేశామని వివరించారు.

### మహాకూటమిలో కుదరని సీట్ల సర్దుబాటు

**- స్నేహపూర్వక పోటీ పేరుతో బరిలోకి**

బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మహాఘట్ బంధన్‌లో సీట్ల సర్దుబాటు కుదరలేదు. ఎవరికి వారు అన్నట్లు ఆయా పార్టీలు తమ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. నామినేషన్లు వేయించారు. దీంతో కూటమిలోని పార్టీల మధ్యే పోటీ నెలకొంది. దాదాపు 20 స్థానాల్లో స్నేహపూర్వక పోటీ చేస్తున్నట్లు ఇటు ఆర్‌జెడి, అటు కాంగ్రెస్ ప్రకటించాయి. ఇక సీట్ల సర్దుబాటుకు సంబంధించి అధికారిక ప్రకటన ప్రకారం, ఆర్‌జెడి 143 స్థానాల్లో పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ 61, సిపిఐఎంఎల్ 20, విఐపి 15, సిపిఐ 6, సిపిఐ(ఎం) 4 స్థానాల్లో బరిలో నిలిచాయి. ఐదు స్థానాల్లో ఆర్‌జెడి స్నేహ పూర్వక పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ 12 సీట్లలో, వామపక్ష పార్టీలు కూడా ఫ్రెండ్లీ కాంటెస్ట్ చేస్తున్నాయి. విఐపి కూడా ఏడు నియోజక వర్గాలలో కాంగ్రెస్, ఆర్‌జెడి అభ్యర్థులతో స్నేహపూర్వక పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్‌ల మధ్య భేదాభిప్రాయాలతోనే ఈ సమస్య నెలకొందని ఆయా పార్టీల నేతలు పెదవి విరుస్తున్నారు. స్నేహపూర్వక పోటీతో ప్రత్యర్థి ఎన్‌డిఏయే కూటమికి లబ్ధి చేకూరుతుందని కూటమి నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**బరిలో నుంచి జెఎంఎం నిష్క్రమణ**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయట్లేదని జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) ప్రకటించింది. మహాఘట్ బంధన్ మిత్రపక్షాలు ఆర్‌జెడి, కాంగ్రెస్ పార్టీలు సంకీర్ణ ధర్మాన్ని నిలబెట్టడంలో విఫలమయ్యాయని జెఎంఎం సీనియర్ నాయకుడు సుదీప్ కుమార్ సోను ఆరోపించారు. కూటమిలోని పార్టీలను సంప్రదించ కుండా సీట్ల సర్దుబాటు చేశారని దుయ్యబట్టారు. అందుకే పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు వివరించారు. అయితే, ఏ కూటమికి జెఎంఎం మద్దతు ఇవ్వదని స్పష్టం చేశారు. కాంగ్రెస్, ఆర్‌జెడిలతో కూడిన బీహార్‌లోని మహాఘట్ బంధన్ నుండి విడిపోయి, ఆరు స్థానాల్లో పోటీ చేస్తుందని జెఎంఎం ప్రధాన కార్యదర్శి సుప్రియో భట్టాచార్య శనివారం ప్రకటన చేసిన రెండు రోజులకే ఆ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది.

**అలా నామినేషన్.. ఇలా అరెస్ట్**

రోహ్‌తాస్ జిల్లా ససారాం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆర్‌జెడి అభ్యర్థి సతేంద్ర సాహ్ నామినేషన్ దాఖలు చేశాడు. ఇలా ఇవో కార్యాలయం నుంచి బయటికి రాగానే పోలీసులు అరెస్టు చేశారు. సాహ్‌పై నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ పెండింగ్‌లో ఉన్నందున జార్ఖండ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రోహ్‌తాస్ జిల్లా ఎస్పీ కథనం ప్రకారం...

"ససారాం స్థానం నుండి నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి సోమవారం సంబంధిత సర్కిల్ అధికారి కార్యాలయానికి సతేంద్ర సాహ్ చేరుకున్నాడు. అతనిపై పెండింగ్‌లో ఉన్న ఒక ఎన్‌బిడబ్ల్యూను అమలు చేయడానికి జార్ఖండ్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అతను తన నామినేషన్ పత్రాలను దాఖలు చేయడానికి అనుమతించారు. తదనంతరం అతడిని అరెస్టు చేసి జార్ఖండ్‌కు తీసుకెళ్లారు" అని వివరించారు.

# హద్దుమీరితే హమాస్‌కు తీవ్రపరిణామాలు తప్పవు

## కాల్పుల విరమణపై ట్రంప్ మరోసారి హెచ్చరిక



**వాషింగ్టన్, అక్టోబరు 21:** గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో హద్దులు దాటితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హమాస్‌ను తీవ్రంగా హెచ్చరించారు. ఒప్పం దాన్ని ఉల్లంఘిస్తే హమాస్‌ను తుడిచిపెట్టేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో వైట్‌హౌస్‌లో సమావేశమైన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు రెండు వారాల క్రితం అమెరికా మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం పలుమార్లు ప్రమాదంలో పడింది. మృతదేహాల అప్పగింతలో హమాస్ జాప్యం చేస్తోందని, దాడులకు పాల్పడుతోందని ఇజ్రాయెల్ ఆరోపి స్తున్న నేపథ్యంలో ట్రంప్ స్పందించారు. హమాస్‌తో మేం ఒక ఒప్పందం చేసుకున్నాం. వారు మంచిగా, ప్రశాంతంగా ఉంటారని అను కుంటున్నాం. అలా జరగకపోతే, అవసరమైతే వారిని తుడిచిపెట్టేస్తాం. ఈ విషయం వాళ్లకూ తెలుసని ట్రంప్ తెలిపారు. ప్రత్యర్థులను బహిరంగంగా ఉరితీయడం వంటి చర్యలను వెంటనే ఆపాలని కూడా ఆయన హమాస్‌ను హెచ్చరించారు. అయితే, ఈ విషయంలో అమెరికా సైన్యం నేరుగా జోక్యం చేసుకోదని ట్రంప్ స్పష్టం చేశారు. ఒకవేళ అవసరమైతే గాజాలో శాంతి స్థాపన కోసం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దళాలు రంగంలోకి దిగుతాయని ఆయన తెలిపారు. నేను కోరితే ఇజ్రాయెల్ రెండు నిమిషాల్లో రంగంలోకి దిగుతుంది. కానీ ప్రస్తుతానికి మేం వారికి ఒక అవకాశం ఇస్తున్నాం. వారు హింసను ఆపకపోతే త్వర లోనే కఠిన చర్యలు తప్పవని ఆయన వ్యాఖ్యా నించారు. మరోవైపు తాము ఒప్పందానికి కట్టుబడి ఉన్నామని హమాస్ చర్చల ప్రతినిధి ఖలీల్ అల్‌హయా తెలిపారు. మృతదేహాలను వెలికితీయడం చాలా కష్టంగా మారిందని, అయినప్పటికీ తాము తీవ్రంగా ప్రయత్నిస్తున్నామని ఆయన ఈజిప్టు మీడియాకు వివరించారు. ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇజ్రాయెల్ పర్యటనకు బయలుదేరారు. ఆయన ప్రధాని నెతన్యాహుతో సమావేశం కానున్నారు. అంతకుముందే ట్రంప్ ప్రత్యేక దూత స్టీవ్ విట్‌కాఫ్, సలహాదారు జారెడ్ కుష్నర్ కూడా నెతన్యాహుతో భేటీ అయి, తాజా పరిణా మాలపై చర్చించారు.

# జపాన్ తొలి మహిళా ప్రధానిగా సనాయే తకైచి

## - శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ



**టోక్యో, అక్టోబరు 21:** జపాన్ రాజకీయ చరిత్రలో ఒక కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ దేశ ప్రధానమంత్రిగా ఓ మహిళ బాధ్యతలు చేపట్టారు. జపాన్ ఐరన్ లేడీగా పేరుగాంచిన సనాయే తకైచిని దేశ ప్రధానిగా పార్లమెంట్ దిగువ సభ మంగళవారం ఎన్నుకుంది. 64 ఏళ్ల సంప్రదాయవాద నాయకురాలు, చైనాపై బహిరంగ విమర్శలకు ప్రసిద్ధి. 465 స్థానాలున్న దిగువ సభలో తకైచికి 237 ఓట్లు లభించాయని, తద్వారా ఆమె మెజారిటీ మార్కును సునాయాసంగా దాటారని దిగువ సభ సిబ్బంది తెలిపారు. ఎగువ సభ ఈ నిర్ణయాన్ని ఆమోదించింది. జపాన్ ప్రధానమంత్రిగా సనాయే తకైచి ఎన్నికై నట్లు అధికారికంగా ప్రకటించారు. ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాజీనామా చేసిన షిగెరు ఇషిబా స్థానంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తకైచికి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జమ్మూకాశ్మీర్‌లో సిఎం వదులుకున్న సీటుకు ముగ్గురు 'ఆగా'ల పోటీ!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 21:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలతోపాటు దేశవ్యాప్తంగా ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో జమ్మూకశ్మీర్‌లోని బద్గాం నియోజకవర్గం ప్రముఖంగా వార్తల్లో నిలుస్తోంది. జమ్మూకశ్మీర్ ప్రస్తుత ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఈ స్థానాన్ని ఖాళీచేయడం ఒక కారణమైతే ఇక్కడి నుంచి మూడు ప్రధాన పార్టీల తరఫున ముగ్గురు 'ఆగా'లు పోటీపడుతుండటం మరొకటి. ఈ ముగ్గురూ రాజకీయంగా శక్తిమంతమైన షియా వర్గానికి చెందినవారే కావడంతో పోటీ రసవత్తరంగా మారింది. జమ్మూకశ్మీర్‌లో గత ఏడాది నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా గాందర్‌బల్, బద్గాం స్థానాల నుంచి పోటీ చేశారు. రెండు చోట్ల విజయం సాధించారు. ఈ క్రమంలోనే సిఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఆయన బద్గాం సీటును వదులుకున్నారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ప్రస్తుతం ఈ పార్టీ నుంచి మాజీ మంత్రి ఆగా సయ్యద్ మహమూద్ బరిలో దిగారు. ఎన్సీ ప్రభుత్వంపై వస్తున్న విమర్శలను ఆయన తిప్పికొడుతున్నారు. అయితే ఈ పార్టీ నుంచి బద్గాం స్థానంలో గతంలో వరుసగా మూడు సార్లు విజయం సాధించి, ఇప్పుడు ఎంపిగా ఉన్న ఆగా సయ్యర్ రుహుల్లా మెహదీ మాత్రం తమ పార్టీ ప్రచారానికి నిరాకరించడం గమనార్హం. జమ్మూకశ్మీర్ మాజీ సిఎం మెహబూబా ముఫ్తీకి చెందిన పిడిపి నుంచి యువనేత ఆగా సయ్యద్ ముంతజీర్ మెహదీ పోటీ చేస్తున్నారు. ఆయన తన ప్రచారంలో సిఎం ఒమర్ అబ్దుల్లాను లక్ష్యంగా చేసుకుంటున్నారు. భారీ మెజారిటీతో గెలిస్తే ఇక్కడే ఉంటానని చెప్పి బద్గాం ప్రజలను ఆయన మోసం చేశారని ఆరోపిస్తున్నారు. కలుషిత జలాలు, ఆరోగ్యం, రోడ్ల సమస్యలను లేవనెత్తుతున్నారు. మహమూద్, ముంతజీర్‌లు వరుసకు తాతామనవళ్లు కావడం గమనార్హం. అయితే రాజకీయాలు రాజకీయాలేనని, తాము వేర్వేరు పార్టీలకు చెందిన నేతలమని మహమూద్ స్పష్టం చేశారు. బిజెపి తరఫున ఆగా సయ్యద్ మొహ్సిన్ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతపై ఆశలు పెట్టుకున్నారు. ఎన్సీ, పిడిపిలు బద్గాం అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయని విమర్శిస్తున్నారు.

# బంగీజంప్‌కోసం బ్రిటన్‌నుంచి వచ్చిన మహిళ సాహసం

**రిషికేశ్, అక్టోబరు 21:** ఎనభైమూడేళ్ల వృద్ధురాలు చేసిన సాహసం ఇప్పుడు సోషల్ మీడియాలో అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఎలాంటి భయం లేకుండా, ఎంతో ఉత్సాహంగా ఆమె ఇండియాలోనే అత్యంత ఎత్తైన బంగీ జంప్ చేయడం అందరిలో స్ఫూర్తిని నింపుతోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన 83 ఏళ్ల మహిళ రిషికేశ్‌లోని శివపురిలో ఉన్న భారతదేశపు అత్యంత ఎత్తైన బంగీ జంప్ చేయడానికి ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చారు. ఈ సాహసానికి సంబంధించిన వీడియోను హిమాలయన్ బంగీ అనే సంస్థ తమ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకుంది. బంగీ జంప్ థ్రిల్ అనుభవించడం కోసమే 83 ఏళ్ల మహిళ యూకే నుంచి ఇక్కడికి వచ్చారు. ఇది ఆమె జీవితంలో తీసుకున్న ఉత్తమ నిర్ణయం కావచ్చని వారు ఆ పోస్టుకు



వ్యాఖ్యను జోడించారు. వైరల్ అయిన వీడియోలో, ఈ వృద్ధురాలు జంప్ చేయడానికి ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ కనిపించారు. ప్లాట్‌ఫామ్ పై నుంచి దూకే సమయంలో ఆమెలో ఏమాత్రం భయం కనపడలేదు. పక్షిలా గాల్లో తేలుతూ, స్వేచ్ఛగా చేతులు కదిలిస్తూ ఆమె ఈ సాహసాన్ని పూర్తి చేశారు. నెటిజన్లు ఆమె ధైర్యాన్నిప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

# దళిత యువకుడిపై అమానుషం

## బూట్లు నాకమని బలవంతం చేసిన అగ్రవర్ణాలవారు

**హమీర్‌పూర్(యూపి), అక్టోబరు 21:** కుల వివక్షకు సంబంధించిన అమానవీయ ఘటన ఒకటిఉత్తరప్రదేశ్‌లో వెలుగులోకి వచ్చింది. హమీర్‌పూర్ జిల్లాలో ఒక దళిత యువకుడిపై అగ్రవర్ణాలకు చెందిన కొందరు వ్యక్తులు అత్యంత పాశవికంగా దాడి చేసి, అతడితో బూట్లు నాకమని బలవంతం చేశారు. ఈ దాడిలో బాధితుడి చెయ్యి విరిగింది. అయితే, ఘటన జరిగి 12 రోజులైనా స్థానిక పోలీసులు కేసు నమోదు చేయకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. చివరికి జిల్లా ఎస్పీ జోక్యం చేసుకోవడంతో ఎట్టకేలకు ఎఫ్ఐఆర్ నమోదైంది. సిమ్నోడి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఉమేష్ బాబు వర్మ అక్టోబర్ 5న మార్కెట్‌కు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. మార్గమధ్యలో అభయ్ సింగ్ అనే వ్యక్తి మరో ఇద్దరితో కలిసి ఉమేష్‌ను అడ్డగించాడు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫొటోను చింపివేయడంపై ఉన్న పాత గొడవను మనసులో పెట్టుకుని వారు కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారు. నన్ను కులం పేరుతో తిడుతూ, వాళ్ల బూట్లు నాకమని బలవంతం చేశారు. ఆ తర్వాత నాపై దాడి చేసి చేయి విరగ్గొట్టారని బాధితుడు ఉమేష్ స్థానిక మీడియాకు తన ఆవేదనను వివరించాడు. దాడి తర్వాత న్యాయం కోసం స్థానిక పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగినా అధికారులు పట్టించుకోలేదని వాపోయాడు. చాలాసార్లు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాను, కానీ నా ఫిర్యాదును ఎవరూ స్వీకరించలేదని తెలిపాడు. స్థానిక పోలీసుల నుంచి స్పందన లేకపోవడంతో ఉమేష్ నేరుగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) డాక్టర్ దీక్షా శర్మను కలిసి జరిగిన అన్యాయాన్ని వివరించాడు. ఆమె ఆదేశాలతో పోలీసులు 12 రోజుల ఆలస్యంగా అభయ్ సింగ్, మరో ఇద్దరిపై దాడి, దళితులపై అకృత్యాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై స్థానికంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, ఫిర్యాదును నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## సంక్షిప్తంగా..

### అమెరికాలో ఆస్ట్రేలియా రాయబారిపై ట్రంప్ అసహనం



**వాషింగ్టన్, అక్టోబరు 21:** అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ సమక్షంలోనే, అమెరికాలో ఆ దేశ రాయబారిగా ఉన్న కెవిన్ రడ్‌పై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన అసహనాన్ని తీవ్రస్థాయిలో వ్యక్తం చేశారు. నేను నిన్ను ఇష్టపడను. బహుశా ఎప్పటికీ ఇష్టపడకపోవచ్చని ఆయన ముఖం మీదే చెప్పడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వైట్‌హౌస్‌లో జలాంతర్గాముల ఒప్పందంపై చర్చించేందుకు ట్రంప్, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ సమావేశమయ్యారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరుగుతున్న సమయంలో, ఒక విలేకరి కెవిన్ రడ్‌ను ఉద్దేశించి ఒక ప్రశ్న అడిగారు. గతంలో రడ్ చేసిన విమర్శలపై మీరెలా భావిస్తున్నారని ట్రంప్‌ను ప్రశ్నించారు. ట్రంప్ స్పందిస్తూ, "ఆయనెక్కడ? ఇంకా మీ దగ్గరే పనిచేస్తున్నారా?" అని అల్బనీస్‌ను అడిగారు. ప్రధాని అల్బనీస్ ఇబ్బందిగా నవ్వుతూ ఎదురుగా కూర్చున్న రడ్‌ను చూపించారు. వెంటనే రడ్ వివరణ ఇచ్చేందుకు ప్రయత్నిస్తూ, అధ్యక్షా, నేను ఈ పదవి చేపట్టక ముందు చేసిన వ్యాఖ్యలవి అని చెప్పబోయారు. అయితే, అడ్డు తగిలిన ట్రంప్, నువ్వంటే నాకు ఇష్టం లేదు అని ఘాటుగా బదులిచ్చారు.

### కోటలోపల ముస్లిం నమాజ్.. గోమూత్రంతో శుద్ధిచేసిన బిజెపి కేడర్



**శనివార్‌వాడ(మహారాష్ట్ర), అక్టోబరు 21:** మహారాష్ట్రలోని పుణెలో ఉన్న చారిత్రక శనివార్‌వాడ కోటలో చోటుచేసుకున్న పరిణా మాలు తీవ్ర రాజకీయ దుమారానికి దారి తీశాయి. కొందరు ముస్లిం మహిళలు కోట లో పల నమాజ్ చేసిన ప్రదేశాన్ని బీజేపీ ఎంపీ మేధా కులకర్ణి నేతృత్వం లోని బృందం గో మూత్రంతో శుద్ధి చేయడం పెద్ద వివాదంగా మారింది. శనివారం నాడు కొందరు ముస్లిం మహిళలు శనివార్‌వాడ ప్రాంగణంలో నమాజ్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. దీనిపై భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) అధికారి ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, నమాజ్ చేసిన గుర్తుతెలియని మహిళలపై కేసు నమోదు చేశారు.

# బాలీవుడ్ సీనియర్ కమెడియన్ అస్రానీ కన్నుమూత




ముంబయి, అక్టోబరు 21: బాలీవుడ్ సీనియర్ నటుడు, దర్శకుడు గోవర్ధన్ అస్రాని కన్నుమూశారు. ఆయన వయసు 84 సంవత్సరాలు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న అస్రానిని నాలుగు రోజుల క్రితం కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆయన నిన్న సాయంత్రం తుదిశ్వాస విడిచారు. అస్రాని మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు, సహచరులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 1941లో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో జన్మించిన అస్రాని ప్రారంభంలో ఆల్ ఇండియా రేడియోలో వాయిస్ ఆర్టిస్ట్‌గా పనిచేశారు. అదే సమయంలో తన విద్యను పూర్తి చేశారు. నటనపై ఉన్న ఆసక్తితో 1962లో ముంబయికి వెళ్లారు. అక్కడ దర్శకులు కిశోర్ సాహు, హృషికేశ్ ముఖర్జీ సలహా మేరకు పుణెలోని ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరారు. 1966లో విడుదలైన"హమ్ కహా జా రహే హై సినిమాతో వెండితెరపై తొలి అడుగుపెట్టిన ఆయన, 1967లో వచ్చిన"హరే కాంచ్ కీ చూడియాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే షోలే" సినిమాలో ఆయన పోషించిన జైలర్ పాత్ర ఆయనకు విశేషమైన పేరు తెచ్చిపెట్టింది. సుదీర్ఘ సినీ ప్రస్థానంలో అస్రాని 350కిపైగా సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు. హీరో హిందూస్థానీ,డ్రీమ్ గర్ల్ 2 వంటి చిత్రాల్లో కూడా ఆయన గుర్తుండిపోయే పాత్రలు పోషించారు.

# చాయ్‌వాలా ఇంట్లో కోటి నగదు

**- భారీగా బంగారం, వెండి స్వాధీనం**

**- 85 ఎటిఎం కార్డులు, 75 పాస్‌బుక్‌లు సీజ్**

**- ఇద్దరు అరెస్టు: సైబర్ క్రైమ్ డిఎస్పీ**



**పాట్నా, అక్టోబరు 21:** బీహార్‌లోని గోపాల్‌గంజ్‌లో ఓ చాయ్‌వాలా ఇంట్లో పోలీసులు సోదాలు చేయగా, రూ.కోటికి పైగా నగదు, భారీగా బంగారు, వెండి ఆభరణాలు, డజన్ల కొద్దీ ఎటిఎం కార్డులు, పాస్‌బుక్‌లు బయటపడ్డాయి. సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్లుగా గుర్తించి అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ డిఎస్పీ అవంతిక దిలీప్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం... గోపాల్‌గంజ్‌లోని టీ విక్రేత ఆన్‌లైన్ మోసాల నెట్‌వర్క్ నడుపుతున్నాడు. అంతర్రాష్ట్ర సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌లో ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే పక్కా సమాచారంతో సైబర్ క్రైమ్ పోలీసులు చాయ్‌వాలా ఇంట్లో తనిఖీలు చేశారు. ఈ సోదాల్లో రూ.1.05,49,850 నగదు, 344 గ్రాముల బంగారం, 1.75 కేజీల వెండి ఆభరణాలతోపాటు 85 ఎటిఎం కార్డులు, 75 బ్యాంక్ పాస్‌బుక్‌లు, 28 చెక్‌బుక్‌లు, ఆధార్ కార్డులు, రెండు ల్యాప్ టాప్‌లు, మూడు మొబైల్ ఫోన్లు, ఒక లగ్జరీ కారు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు అభిషేక్ కుమార్ ఒకప్పుడు ఓ చిన్న టీ స్టాల్ నడిపేవాడు. తర్వాత సైబర్ క్రైమ్ రాకెట్‌లో చేరాడు. దుబాయ్‌కెళ్లి సైబర్ క్రైమ్‌కు సంబంధించి సమన్వయం చేస్తుండగా, సోదరుడు ఆదిత్యకుమార్‌ను ఇండియాలో లావాదేవీలు నిర్వహిస్తున్నాడు. ప్రాథమిక దర్యాప్తులో ముఠా మోసపూరితంగా సంపాదించిన డబ్బును వివిధ బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసి, తర్వాత దాన్ని నగదుగా మార్చిందని డిఎస్పీ అవంతిక దిలీప్‌కుమార్ వివరించారు. నెట్‌వర్క్ బీహార్ దాటి విస్త రించి ఉన్నట్లు గుర్తించామని, ఈ ముఠాలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే అంశంపై దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇద్దరినీ అదుపులోకితీసుకుని విచారిస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు.

### జర్నలిస్టుపై నోరుపారేసుకున్న వైట్‌హౌస్ సెక్రటరీ



**వాషింగ్టన్, అక్టోబరు 21:** అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్, ఓ జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు అత్యంత వివాదాస్పద రీతిలో సమాధానమిచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరగబోయే భేటీ వేదిక గురించి ప్రశ్నించగా, మీ అమ్మే నిర్ణయించారు అంటూ ఆమె బదులివ్వడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో త్వరలో సమావేశం కానున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ భేటీకి వేదికను ఎవరు ఎంపిక చేశారని హాఫింగ్‌టన్ పోస్ట్ రిపోర్టర్ ఎస్‌వీ డేట్ టెక్స్ట్ మెసేజ్‌లో ప్రశ్నించగా, లెవిట్ పైవిధంగా స్పందించారు. అనంతరం, జర్నలిస్టుతో జరిగిన సంభాషణ స్క్రీన్‌షాట్‌ను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ ఘటనపై కరోలిన్ లెవిట్ వివరణ ఇస్తూ, సదరు రిపోర్టర్‌పై తీవ్ర విమర్శలు చేశారు.

# హెచ్ 1బి వీసా ఫీజులో ఊరట

## దేశంలో ఇప్పటికే చదువుతున్న విదేశీ విద్యార్థులకు మినహాయింపు!

**న్యూఢిల్లీ, అక్టోబర్:** అమెరికా ఉద్యోగం కోసం కలలు కనే వారికి ఊరట. హెచ్ 1 బి వీసా ఫీజు విషయంపై ఆ దేశంలో ఇప్పటికే చదువుతున్న విదేశీ విద్యార్థులకు భారీ ఊరట లభించింది. ఈ ఫీజు చెల్లింపుల విషయంపై అమెరికా పౌరసత్వం, వలస సేవల సర్వీస్ కీలక ప్రకటన చేసింది. హెచ్1 బి వీసా కోసం పెంచిన లక్ష డాలర్ల ఫీజు దేశం బయటనుంచి వచ్చే దరఖాస్తులకు మాత్రమే వరిస్తుందని స్పష్టం చేసింది. యుఎస్‌సిఐఎస్ ప్రకటన ప్రకారం అమెరికాలో చదువుకుని, ఉద్యోగాల కోసం హెచ్1బి వీసాకు దరఖాస్తు చేసుకునే విదేశీ విద్యార్థులు లక్ష డాలర్లు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపింది. అయితే బయట దేశాల నుంచి వచ్చే దరఖాస్తుదారులు మాత్రం ఈ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. దీని ప్రకారం అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే విదేశీయులు ముందుగా కొన్నేళ్లు అక్కడ చదవాల్సి ఉంటుంది. ఇక, సెప్టెంబర్ 21న హెచ్1బి వీసాపై ప్రకటన వెలువడిన తర్వాత దాఖలైన దఖాస్తులకు మాత్రమే ఇది వరిస్తుందని తెలిపింది. ఈ ఫీజు చెల్లింపులకు ఆన్‌లైన్ ప్రారంభించినట్లు వెల్లడించింది.

### టేకాఫ్ అయిన కొద్దినిమిషాలకే వెనక్కి మళ్లిన విమానం

**లాస్‌ఏంజెల్స్, అక్టోబరు 21:** అమెరికాలో ఓ విమానంలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. కాక్‌పిట్‌లోకి ఎవరో బలవంతంగా చొంబడేందుకు ప్రయత్నిస్తున్నారని పైలట్లు తీవ్రంగా ఆందోళన చెందారు. దీంతో టేకాఫ్ అయిన 40 నిమిషాలకే విమానాన్ని వెనక్కి మళ్లించి, బయలుదేరిన విమానాశ్రయంలోనే అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అసలు విషయం తెలుసుకుని అంతా ఊపిరి పీల్చుకున్నారు. అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఫ్లైట్ 6469 సోమవారం ఒమాహా నుంచి లాస్ ఏంజెలెస్‌కు బయలుదేరింది. విమా నం గాల్లోకి లేచిన కాసేపటికే పైలట్లకు కాక్‌పిట్ నుంచి ఒక రకమైన స్టాటిక్ శబ్దం వినిపించింది. ఎవరో దుండగులు కాక్‌పిట్ డోర్‌ను బద్దలుకొట్టి లోపలికి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని వారు అపార్థం చేసుకున్నారు. వెంటనే అప్రమత్తమై, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు సమాచారం అందించింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్‌దే

## షిషర్‌మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

**హైదరాబాద్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో 50 వేల మెజారిటీతో కాంగ్రెస్ గెలవబోతున్నది షిషర్‌మెన్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టుసాయికుమార్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం అవినీతి, కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ తదితర చిట్టా సిద్ధం చేసుకోవాలని, భవిష్యత్తులో కెటిఆర్ గెస్ట్‌హౌస్‌కు పరిమితం అవుతాడన్నారు. సిరిసిల్లలో వచ్చే ఎన్నికల్లో మీరు గెలవండి చూద్దామన్నారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ప్రజలు 100 అడుగుల లోతు బొంద పెట్టింది మర్చిపోయరా అంటూ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ, సిఎం రేవంత్ రెడ్డి మీద పొద్దున లేవగానే విమర్శలు చేస్తున్నారని, కెటిఆర్, బిఆర్ఎస్ నేతలంతా అహంకారంతో రెచ్చిపోతున్నారన్నారు. గతంలో దోచుకున్న డబ్బు ఉందనే ధైర్యంతో అహంకారంతో రెచ్చిపోయి మాట్లాడుతున్నారని అన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు సిఎం రేవంత్ రెడ్డి మీద తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని అన్నారు.

అక్రమ సంపాదనతో లక్ష కోట్లతో సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులతో ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నం చేస్తు న్నా రని, బిఆర్ఎస్ పార్టీని అక్రమ చిట్టా విప్పి ఇంకా బొందపెట్టే ముహూర్తం పెట్టామన్నారు. ఎవరె వరు ఏమీ చేస్తున్నారో అందరి చిట్టా సిద్ధం చేశామని, అవసరమైనప్పుడు బయటకు తీసి బిఆర్ఎస్ నేతల భరతం పడతామన్నారు.

# ఓటర్లను ఇంటింటికి వెళ్లి కలుస్తాం

## పెద్ద సభలు, ర్యాలీలు ఉండవు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి




మంగళవారం నామినేషన్ దాఖలు చేస్తున్న బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), అక్టోబరు 21, ప్రభాత వార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కుటుంబ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు ఒక్కటై రాజకీయాలు చేస్తున్నాయన్నారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి నామినేషన్ ర్యాలీలో కేంద్ర మంత్రి బండి సంజయ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు ఈటెల రాజేందర్, రఘునందర్‌రావుతో కలిసి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అంటే ఎంతో అభివృద్ధి చెందిన ధనవంతులు ఉండే ప్రాంతమని అనుకుంటాం, రోడ్లు బాగుంటాయని భావిస్తాం, కాని ఎక్కడ చూసినా చెత్త, మురుగు నీరు ఉంటుంది, సరైన రోడ్లు, వీధిదీపాలు ఉండవు, హైదరాబాద్‌ను లండన్, వాషింగ్‌టన్, సింగపూర్ చేస్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫాంహౌజ్‌లో ఉన్నారు. ఇక్కడ ప్రజలకు డ్రైనేజీ ఇతర సమస్యలు మిగిలాయని అన్నారు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామినిచ్చింది. ఉద్యోగాలు ఎక్కడ? కాంగ్రెస్ అభ్యర్థిని మజ్లిస్ కార్యాలయం దారుసలాంలో నిర్ణయించారు. కాంగ్రెస్ అభ్యర్థి మజ్లిస్ నేతల ఆశీస్సులు తీసుకున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి పక్కన మజ్లిస్ చేరి ప్రజలపై పెత్తనం చేస్తుందన్నారు. అందుకే ఆ మూడు పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో గురువారం నుంచి అధికారికంగా తాము ప్రచారాన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి కలిసి ఓటు అభ్యర్థిస్తామని ఆయన స్పష్టం చేశారు. భారీ సభలు, ర్యాలీలు ఉండబోవని ఆయన స్పష్టం చేశారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఈ 20 రోజులు కార్యకర్తలంతా ప్రతి ఇంటికి వెళ్లి దేశం సురక్షితంగా, సుభిక్షంగా ఉండాలన్నా, దోపిడి రాజ్యం అంతం కావాలన్నా బీజేపీని గెలిపించాలని ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మల్కా కొమురయ్య, ఏవీఎన్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, గౌతంరావు తదితరులు పాల్గొన్నారు.

**భారీ ర్యాలీ:** యూసుఫ్‌గూడ డివిజన్ వెంకటగిరిలోని విజయదుర్గ పోచమ్మ దేవాలయంలో దీపక్‌రెడ్డి పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు రాంచందర్‌రావు, కిషన్‌రెడ్డి, రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు. అక్కడి నుంచి ర్యాలీని ప్రారంభించి డప్పు నృత్యాలు, కళాకారుల మధ్య కృష్ణానగర్ ప్రధాన రహదారి, యూసుఫ్‌గూడ చెక్‌పోస్టుల మీదుగా బంజారా హిల్స్‌లోని ఎమ్మార్వో కార్యాలయంలో ఉన్న ఎన్నికల నామినేషన్ కేంద్రానికి ర్యాలీ కొనసాగింది. యూసుఫ్‌గూడ బస్తీలో క్రేన్ సాయంతో భారీ పూలదండను ఏర్పాటుచేసి లంకల దీపక్‌రెడ్డికి స్వాగతం పలికారు.



బస్తీ దవాఖానాలో వైద్యురాలు నవ్య వద్ద వివరాలు తీసుకుంటున్న కెటిఆర్

# ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసిన కాంగ్రెస్

## బస్తీ దవాఖానా పర్యటనలో కెటిఆర్

**జూబ్లీహిల్స్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రజల ప్రాణాలంటే లెక్కలదేని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. బంజారాహిల్స్ గురుబ్రహ్మ నగర్‌లోని బస్తీ దవాఖానాను మంగళవారం ఆయన మాజీ ఉపముఖ్యమంత్రి రాజయ్య, కార్పొరేటర్లు మన్నె కవితారెడ్డి, వెల్దండ వెంకటేష్, బీఆర్ఎస్ నేతలు మన్నె గోవర్ధన్‌రెడ్డి, జెజోళ్ల రాజు ముదిరాజ్, బసవగౌడ్, నాగరాజు, శ్రీను, చందు, శ్రీధర్ యాదవ్, జెట్టి విజయ్‌కుమార్ తదితరులతో కలిసి పరిశీలించారు. అక్కడున్న వైద్యులు, సిబ్బంది, రోగులతో మాట్లాడి వివరాలు తీసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కొవిడ్ వచ్చినప్పుడు పట్టణంలో ఉండే పేదలకు విస్తృతస్థాయిలో వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో 450 బస్తీ దవాఖానాలను, వైద్య పరీక్షల కోసం 33 జిల్లాలో టీ-డయాగ్నిస్టిక్స్ కేంద్రాలను ఏర్పాటుచేశారన్నారు. 108 రకాల మందులను ఉచితంగా అందు బాటులో ఉంచామన్నారు. ఈ రెండేళ్లలో మున్సిపల్ శాఖకు మంత్రి లేరని, హైదరాబాద్ నగరం చెత్తాచెదారంతో నిండిపోయిందని, ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించే టీ-డ యాగ్నిస్టిక్ కేంద్రాలను పక్కన పెట్టారన్నారు. బస్తీ దవాఖానాల వైద్యులకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. తమ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఆరోగ్యశాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య నేతృత్వంలో ఎమ్మెల్యే సంజయ్, డాక్టర్ మెతుకు ఆనంద్‌లతో సబ్ కమిటీ వేసి రాష్ట్రంలో ఉన్న ఆరోగ్య, ఆసుపత్రుల పరిస్థితిపై నివేదికను రూపొందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ పక్కనే ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఆయా, టీచర్లకు జీతాలు పెంచుతామని హామినిచ్చి ఇవ్వలేదని అన్నారు.

**పార్టీ తెలియదు.. స్టార్ క్యాంపెయినర్:** ఈ సందర్భంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై కేటీఆర్ విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిదానం ఏ పార్టీలో ఉన్నారో అందరికీ తెలుసు, కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల స్టార్ క్యాంపెయినర్ జాబితాలో దానం పేరును చేర్చడంసిగ్గుచేటు. పార్టీ మారలేదంటూ స్పీకర్ వద్ద అబద్దాలు చెబుతున్నారంటూ వ్యాఖ్యానించారు. ఏ పార్టీనో చెప్పుకోలేని ధైర్యం లేదన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పరిశీలకులుగా ముగ్గురు ఐఎఎస్‌లు

**జూబ్లీహిల్స్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక కోసం ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా(ఈసీఐ) ముగ్గురు ఐఏఎస్‌లను పరిశీలకులుగా నియమించింది. ఎలాంటి అవకతవకలు జరగకుండా, నిస్పాక్షికంగా, పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులను పరిశీలకులుగా నియమించింది. సాధారణ పరిశీలకులుగా ఐఏఎస్ అధికారి రంజిత్ కుమార్ సింగ్, పోలీస్ పరిశీలకులుగా ఓం ప్రకాశ్ త్రిపాఠి, అభ్యర్థుల ఖర్చుకు సంబంధించిన పరిశీలకులుగా సంజీవ్ కుమార్ లాల్‌లను నియమిస్తున్నట్లు ప్రకటించింది. ఎన్నికలు పూర్తి అయ్యేంతవరకు ఎన్నికల నిబంధనల అమలు, శాంతిభద్రతలు, ఎన్నికల ఖర్చు పర్యవేక్షణ అంశాలను దగ్గరగా పరిశీలిస్తారు. ఎలాంటి ఉల్లంఘనలను గుర్తించినా ఆయా అధికారులకు ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

కాంట్రాక్టులు, కమీషన్లపై

# బిఆర్ఎస్ నేతలు మాట్లాడటం హాస్యాస్పదం




మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** మాఫియా, డాన్లు, కాంట్రాక్టులు, కమిషన్ల గురించి బిఆర్ఎస్ నేతలు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని మంత్రి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బ్లాక్ మెయిలింగ్ చేయడంలో దిట్ట అయిన బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మంత్రుల గురించి మాట్లాడే ముందు కెసిఆర్ పదేళ్ల పాలనపై ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో గురుకులాల పరిస్థితిని, ప్రస్తుతం గురుకులాల్లో పరిస్థితులను బేరీజు వేసుకుంటే బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం కాంగ్రెస్ ఎంత ప్రాధాన్యతి స్తుందో స్పష్టమవుతుందన్నారు. కెసిఆర్ హయాంలో గురుకులాలు అస్తవ్యస్తంగా ఉన్నా నోరు ఎత్తని ప్రవీణ్ కుమార్ ఇప్పుడు రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. కొందరు గురుకులాల విద్యార్థుల ను, వారి తల్లిదండ్రులను ప్రలోభాలకు గురిచేసి సొంత సైన్యాన్ని నిర్మించుకొని ప్రవీణ్ కుమార్ చేసిన అరాచకాలు బహిరంగ రహస్యమే అన్నారు. తాను ఐపిఎస్ అధికారి అని చెప్పుకునే ప్రవీణ్ కుమార్ తెలంగాణలో సంచలనం రేపిన నేరెళ్ల సంఘటనపై ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. అప్పుడు బిఆర్ఎస్ నేతలను కెసిఆర్ ప్రభుత్వం కాపాడుతుంటే దళితులకు న్యాయం కోసం ప్రవీణ్ కుమార్ ఎందుకు ముందుకు రాలేదన్నారు. ఉద్యమం పేరుతో యువతను, విద్యార్థులను రెచ్చగొట్టిన బాల్క సుమన్ బిఆర్ఎస్‌లో పదవులు అనుభవించారే కానీ, యువత కోసం ఎప్పుడు పోరాడలేదని, బిఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు లేకుండా యువత ఉద్యమిస్తుంటే యువనేతగా చెప్పుకునే సుమన్ ఎక్కడ దాక్కున్నారంటూ ప్రశ్నించారు. కెసిఆర్ కుటుంబంతో సన్నిహితంగా మెలిగే బాల్క సుమన్ వారి అండతో చేసిన అరాచకాలపై చర్చకు సిద్ధమా అన్నారు. శాంతి భద్రతల గురించి మాట్లాడుతున్న ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ హయాంలో కెసిఆర్ కుటుంబం చేసిన ఫోన్ ట్యాపింగ్, దౌర్జన్యాల గురించి చర్చకు మందుకొస్తారా?సొంత కుటుంబ సభ్యులను, మంత్రుల ఫోన్ ట్యాపింగ్ చేసి తమ చెప్పుచేతల్లో పెట్టుకున్న కెటిఆర్ గురించి ప్రవీణ్ కుమార్ ముందుగా మాట్లాడితే మంచిదన్నారు. సొంత మంత్రులపైనే నిఘా పెట్టి బ్లాక్ మెయిలింగ్ చేసిన కెసిఆర్ కుటుంబానికి దాసోహమైన ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్ లకు కాంగ్రెస్ మంత్రులపై మాట్లాడే హక్కే లేదన్నారు. సోషల్ మీడియాలో కెసిఆర్ ప్రభుత్వం అరాచకాలను ప్రశ్నించిన వారిని వేధించిన ఘటనలను ప్రవీణ్ కుమార్ మర్చేపోయారని, గ్రేటర్ చుట్టు పక్కల భూకబ్జాలకు పెట్టింది పేరు కెటిఆర్ అండ్ కంపెనీ కాదాఅని ప్రశ్నించారు. కెసిఆర్ కుటుంబ సభ్యుల బెదిరింపులకు, అరాచకాలకు బెదిరి ఎన్నో కంపెనీలు పక్క రాష్ట్రాలకు వెళ్లిన సంగతి వీరికి తెలియదా?రైతులకు బేడీలువేసిన మీరు రైతుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. హరీష్ రావుకి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఛాలెంజ్ విసిరారు. సిద్దిపేట వెంకటేశ్వర ఆలయంలో ప్రమాణం చేద్దామా?హరీష్ సెంటిమెంట్‌గా భావించే దేవుడిపైప్రమాణం చేయగలడా? ఇద్దరం తడిబట్టలతో ప్రమాణం చేద్దామా?మా తల్లి తండ్రులపై ప్రమాణంచేసి నేను ప్రమాణం చేస్తాను అన్నారు. నేను ముఖ్యమంత్రి అనుమతి తీసుకొని వస్తాను, క్యాబినెట్ సమావేశంలో వ్యక్తి గత అంశాలు చర్చ చేయలేదని నేను ప్రమాణం చేస్తాను అన్నారు. హరీష్ ఆరోపించిన విషయా లను నిజమని ప్రమాణం చేయగలవా? అన్నారు. హరీష్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# పరిపాలనకు అనుగుణంగా ఉద్యోగులు పని చేయాలి

## ఎఎస్‌డబ్ల్యూవోలుగా నియమితులైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించిన మంత్రి అడ్లూరి

**హైదరాబాద్, ప్రభాతవార్త, అక్టోబరు 21:** రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని, సీఎం అవలంబిస్తున్న ఫ్రెండ్లీ గవర్నమెంట్ పరిపాలనకు అనుగుణంగా ఉద్యోగులు పని చేయాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. గ్రూప్-2 పరీక్షల్లో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులు(ఏఎస్‌డబ్యూవో)గా నియమితులైన అభ్యర్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని ఎస్సీ డెవలప్మెంట్ అభివృద్ధి శాఖ మంత్రి కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు. గ్రామీణ ప్రాంతాలలో చదువుకుంటున్న ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల సంక్షేమ కోసం క్రమశిక్షణతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి సూచించారు. తల్లిదండ్రులు ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి శ్రమిస్తే మీరు ఈ స్థాయికి వచ్చారని, మంచి పాలన అందించి ప్రభుత్వానికి, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు మంచి చదువుని ఇచ్చి, మంచి భవిష్యత్తును ఇవ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ మంత్రి లక్ష్మణ్ కుమార్ చొరవతో గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం (బిఏఎస్) పథకానికి సంబంధించిన 25 శాతం నిధులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఇప్పించారని అభినందించారు. హాస్టల్ విద్యార్థులకు 40 శాతం చార్జీలను 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని, సహకరించిన మల్లు భట్టి విక్రమార్కకు, మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ ఏఎస్‌డబ్ల్యూఓ అధికారులకు అభినందనలు తెలిపారు. ఎస్సీడిడి సెక్రెటరీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ ఏఎస్డబ్ల్యూఓ అధికారులుగా నియమితులైన వారందరూ వృత్తిరీత్యా సామర్థ్యాలను పెంపొందించుకోవాలని, హాస్టల్ విద్యార్థుల సంక్షే మమే ధ్యేయంగా పని చేయాలని, ఇంతటితో ఆగకుండా గ్రూపు-1 అధికారులుగా రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, ఎస్సీడిడి స్పెషల్ చీఫ్ సెక్రటరీ సభ్యసాచి గోష్, ఎస్ సి డి డి అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్, జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# సిఎం ప్రజావాణికి 62 దరఖాస్తులు



**హైదరాబాద్ (బేగంపేట), అక్టోబరు 21,ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 62దరఖాస్తులు అందాయి. దీపావళి వేడుకలు ఉన్నా ప్రజలు సీఎం ప్రజావాణికి వచ్చారు. వచ్చిన దరఖాస్తులలో పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 18 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 10దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం 14దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణీకి 02దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 18 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సీఎం ప్రజావాణీ ఇంచార్జి ,రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జీ.చిన్నారెడ్డి ,స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దర ఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సం బంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

# దీపావళి వేడుకల్లో పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్న పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, చిత్రంలో తొలుపునూరి కృష్ణగౌడ్, నాగభూషణం తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** చీకటిని తరిమికొట్టేందుకు, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి చిహ్నంగా ప్రజలు తమ ఇళ్ల వెలుపల మట్టి దీపాలను (దియాలు) వరుసలుగా వెలిగిస్తారని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆపార్టీ సీనియర్ నాయకులతో దీపావళి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణగౌడ్, మాజీ కార్పొరేటర్లు దిడ్డి రాంబాబు, గరిగంటి రమేష్, గుర్రం శంకర్, శ్రీకాంత్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై విజయం సాధించిన సందర్భంగా దీపావళి జరుపు కోవడం జరుగు తుందని దీపావళి ప్రతి కుటుంబాలలో వెలుగులు నింపాలని మహేష్ కుమార్ గౌడ్ ఆకాంక్షి ంచారు.

# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రత్యేక పూజలు

## చార్మినార్ పరిసర ప్రాంతాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు



చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో పూజలు నిర్వహిస్తున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కుటుంబ సభ్యులు

**హైదరాబాద్ (చార్మినార్), అక్టోబరు 21 ప్రభాతవార్త:** చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరంలో దీపావళీ మహా మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కుటుంబ సభ్యులతో కలిసి చార్మినార్ శ్రీ భాగ్య లక్ష్మీ మందిరాన్ని సందర్శించారు. గవర్నర్‌కు మందిరం ట్రస్టీ శశికళ ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతబస్తీకి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ విచ్చేసిన సందర్భంగా దక్షిణ మండలం పోలీసులు చార్మినార్ ప్రాంతాలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. రాజ్యసభ సభ్యులు డాక్టర్. కె.లక్ష్మణ్, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు టి.హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, దానం నాగేందర్, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మీ, మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మె ల్యే తీగల క్రిష్ణారెడ్డి, చింతల రామచంద్రరెడ్డి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రామచందర్‌రావు, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ మాజీ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్ తోపాటు పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని చార్మినార్ శ్రీభాగ్యలక్ష్మి మందిరంలో పూజలు జరిపారు.

# పేదబ్రాహ్మణ విదేశీవిద్య పథకానికి ప్రభుత్వం 21కోట్లు విడుదల

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 21 ప్రభాతవార్త :** తెలంగాణ బ్రాహ్మణసంక్షేమ పరిషత్తు వివేకానంద ఓవర్సీస్ విద్యాపథకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం 21కోట్ల నిధులు విడుదల చేయడంతోపాటు వారివారి ఖాతాల్లో జమ అయినట్లు తెలపడంపట్ల తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు పూర్వాధ్యక్షుడు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా.కె.వి.రమణాచారి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గత రెండేళ్లుగా ఈ పథకం కింద విదేశాల్లో విద్యాభ్యాసం చేస్తున్న వందలాదిమంది విద్యార్థులు సకాలంలో ప్రభుత్వ సహాయం అందక విలవిలలాడుతున్న పరిస్థితుల్లో దీపావళి వారి జీవితాల్లో కాంతులు నింపిందన్నారు.

# రామ్మూర్తిగౌడ్‌ను పరామర్శించిన ఎంపి కృష్ణయ్య

**హైదరాబాద్ అక్టోబరు 21, ప్రభాతవార్త:** బీసీ ఉద్యమా నేత, బిసి సంక్షేమ సంఘం విద్యార్థి నేత అనంతుల రామ్మూర్తిగౌడ్‌ను బిసి జెఎసి చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పరామర్శించారు. బిసి బంద్ సందర్భంగా పోలీసుల అరెస్టు అనంతరం అనారోగ్యానికి గురైన, ఆయన శిష్యుడిగా ఎదిగిన రామ్మూర్తిగౌడ్‌ను కృష్ణయ్య పరామర్శించి అరోగ్య సమస్యలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయనకు బిసి రిజర్వేషన్లు, ఉద్యమ నేపథ్య వ్యూహ్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అల్లంపల్లి రామకోటి, బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ యుగేందర్ గౌడ్, న్యాలిబరేషన్ కేంద్ర కార్యదర్శి బోర సుభాష్, ఎంబీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు బడే సాహెబ్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ గౌడ సంఘం నాయకులు గౌని వీరస్వామిగౌడ్, నరసింహాగౌడ్, శ్రవణ్‌కుమార్‌గౌడ్, నరేందర్‌గౌడ్, బిజెపి ఎస్సీ మోర్చా రంగారెడ్డిజిల్లా అధ్యక్షులు రమేష్, కాంగ్రెస్‌పార్టీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శంకర్, ఈశ్వర్, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, బీసీ సంఘం నాయకులు అనంతుల గోపి గౌడ్, బొరురమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నిజమైన హిందువులు బిసిలు

## టిపిసిసి ప్రధాన కార్యదర్శిగజ్జల కాంతం

**హైదరాబాద్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** భారత్‌లో నిజమైన హిందువుల బిసిలేనని, అలాంటి బిసిలను బిజెపి మోసం చేస్తుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం అన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బిసి రిజర్వేషన్ మద్దతు ఇవ్వము అని మాట్లాడారని, అంటే బిజెపి కేంద్ర నాయకత్వం బిసి రిజర్వేషన్ కానివ్వదన్న స్పష్టంగా తెలిసిపోతుందన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ అలా ఎందుకు చెప్పారని ప్రశ్నించారు. ఉగ్రవాదుల కంటే ప్రమాదం అయినవాళ్ళు ఆర్ఎస్ఎస్, బిజెపి వాళ్ల అన్నారు. వాళ్ళని నమ్మి ప్రజలు మోసపోయారన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ హిందువుల ముసుగులో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి దుర్మార్గులని బిసిలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కిషన్ రెడ్డి, రామచంద్ర రావు, బండి సంజయ్ బంద్‌లో పాల్గొన లేదన్నారు. వాళ్ళకి తోడు దొంగలు కెటిర్ హరీష్ రావులు అన్నారు. 42శాతం రిజర్వే షన్ ఇవ్వటం బిఆర్ఎస్‌కి ఇష్టం లేదు తప్పని సారి పరిస్థితిలో వారు అసెంబ్లీలో సపోర్ట్ చేశారన్నారు.

# అతి వేగానికి బాలుడు బలి

## గుండెలవిసేలా రోదించిన తండ్రి



జోయల్(ఫైల్)

**నార్సింగి, అక్టోబరు 21 ప్రభాతవార్త:** కారు డ్రైవర్ అతి వేగానికి రెండేళ్ల బాలుడు దుర్మరణం చెందాడు. ఈ విషాదకర సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నార్సింగి ప్రాంతానికి చెందిన నవీన్ కుమార్ తన రెండేళ్ల కుమారుడు జోయల్‌ను వెంట తీసుకెళ్లి దీపావళి షాపింగ్ చేసుకొని, తిరిగి వస్తుండగా మణికొండలోని అల్కాపూర్‌టౌన్‌షిప్‌లో వెనుక నుంచి వేగంగా దూసుకు వచ్చిన కారు వీరి ద్విచక్రవాహనంను ఢీకొంది. ఈ సంఘటనలో తండ్రి, కుమారుడు ఇద్దరు ఎగిరి కింద పడ్డారు. రెండేళ్ల కుమారుడికి తీవ్ర రక్తస్రావం అవడంతో వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే కన్నుమూశాడు. కన్న కొడుకు తన చేతుల్లోనే కన్నుమూయడంతో ఆ తండ్రి హృదయం ముక్కలైంది. అప్పుడే నీకు నూరేళ్లు నిండాయా బిడ్డా అంటూ ఆ తండ్రి గుండెలు అవిసేలా రోధించాడు. విషయం తెలుసుకున్న నార్సింగి పోలీసులు మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రవీణ్‌గా గుర్తించి, అతడిని నార్సింగి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాలుడి తండ్రి నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

# ఎపి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్యకి మంత్రి పొన్నం శుభాకాంక్షలు

## విద్యార్థి రాజకీయాల్లో కలిసి పనిచేశాం

**హైదరాబాద్, ప్రభాతవార్త, అక్టోబరు 21:** భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఈశ్వరయ్యకి తెలంగాణ బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన మిత్రుడు గుజ్జుల ఈశ్వరయ్యకి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి రాజకీయాల రోజుల్లో అనేక ఉద్యమాలలో కలిసి పనిచేయడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. సీపీఐ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి బాధ్యతల్లో కూడా అదే ఆత్మవిశ్వాసం, అదే ఉత్సాహంతో ఆంధ్రప్రదేశ్ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి, సామాజిక న్యాయం, సమానత్వం, వర్గహి తమైన శ్రేయస్కర కార్యక్రమాల కోసం అవిశ్రాం తంగా కృషి చేస్తారని కోరుకుంటున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## నూనె గింజల్లో స్వయం సమృద్ధి

### రూ.66.66కోట్లతో కొత్త పథకం

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూనె గింజల ఉత్పత్తిని పెంచి, స్వయం సమృద్ధి సాధించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 66.66 కోట్లతో ఒక పథకాన్ని ప్రారంభించాయి. ఈ నిధులతో బ్రీడర్ విత్తనాభివృద్ధి, సీడ్‌హబ్‌ల ఏర్పాటు, నూనె తీసే యంత్రాల సరఫరా వంటి చర్యలు చేపడతారు. ముఖ్యంగా వేరుశనగసాగు చేసే 8 జిల్లాల్లోని రైతులకు 100 శాతం సబ్సిడీపై అధిక దిగుబడినిచ్చే విత్తనాలను సాగు చేయడం ద్వారా రాష్ట్రంలో నూనెగింజల ఉత్పాదకతను పెంచేందుకు చర్యలు చేపట్టాయి. వ్యవసాయశాఖ అధికారవర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం ప్రత్యేకంగా వేరుశనగ పండించే ఎనిమిది జిల్లాలపై (మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, రంగారెడ్డి, వికారాబాద్, నల్గొండ) దృష్టి సారించారు. ఈ జిల్లాల్లోని రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా ఎంపిక చేసిన రైతులకు 100 శాతం సబ్సిడీపై విత్తనాలను సరఫరా చేస్తారు. దీనికోసం రూ. 46.14 కోట్లు వ్యయం చేయనుంది. తద్వారా 45,350ఎకరాల్లో 38,434 క్వింటాళ్ల విత్తనాలను నాటనుంది. ఇందుకుగాను ఈ ఏడాది నూనెగింజల సాగుచేసే రైతులకు వివిధ రకాల ప్రోత్సాహకాలు అందించేందుకు రూ.66.66 కోట్లను ఖర్చు చేయనుంది. రూ.27 లక్షలతో నాణ్యమైన బ్రీడర్ విత్తనాన్ని అభివృద్ధి చేయడం, వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రూ.2.50 కోట్లతో సీడ్ హబ్, సీడ్ స్టోరేజ్ యూనిట్లను ఏర్పాటు చేయడం అనేవి విత్తన అభివృద్ధిలో భాగంగా ఉంటాయి. అలాగే రూ.8.13 కోట్లతో క్షేత్రస్థాయిలో ప్రదర్శనలు, రూ.2.37కోట్లతో 24నూనె తీసే యంత్రాలను సరఫరా చేస్తాయి. అంతేకా కుండా రూ.47.06కోట్లతో నూనె గింజలలో అధిక దిగుబడినిచ్చే, చీడపీడ లను తట్టుకునే కొత్త రకాల వంగడాలను రైతులకు సబ్సిడీపై అందించడం కూడా ఈ పథకంలో ఒక భాగంగా ఉందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

## ధర్నాచౌక్‌లా మారిన సచివాలయం: హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు21:**పరిపాలన కేంద్రంగా ఉండాల్సిన సచివాలయం కాంగ్రెస్ పాలనలో ధర్నాచౌక్‌లా మారిందని బిఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మొన్న చిన్న కాంట్రాక్టర్లు సచివాలయం లోపల ధర్నా చేస్తే.. బిల్లులు చెల్లించాలంటూ ప్రభుత్వ అద్దె వాహన యజమానులు నేడు సచివాలయం ఎదుట ఆందోళన చేసిన దుస్థితి నెలకొందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ, అసమర్థ పాలనకు నిదర్శనమిదీ అని అన్నారు. కమీషన్ల కోసం బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న కాంట్రాక్టర్లు, చిరు ఉద్యోగులకు చెల్లించాల్సిన బిల్లులు, జీతాలు నెల తరబడి పెండింగ్‌లో పెట్టడం శోచనీయమని హరీశ్‌రావు విమర్శించారు. వాహన అద్దె బిల్లులు హైదరాబాద్‌లో 10 నెలలుగా, జిల్లాల్లో 2 సంవత్సరాలుగా పెండింగ్‌లో పెట్టడం అన్యాయమని అన్నారు. కమీషన్లు ఇవ్వడంలేదని అద్దె వాహనాల బిల్లులు చెల్లించడం లేదా అని ప్రశ్నించారు. యజమానుల కష్టాలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే అద్దె వాహనాల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పోలింగ్ రోజు

### ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి: సిఇఒ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు21:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక సందర్భంగా పోలింగ్ రోజు లేదా దానికి ముందురోజు పత్రికల్లో రాజకీయ ప్రకటనలు ప్రచురించాలంటే తప్పనిసరిగా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మంగళవారం తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ నవంబర్ 11, 2025 (మంగళవారం)న జరగనుందని ఆయన చెప్పారు.రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, మీడియా సంస్థలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. ఓటర్లను ప్రభావితం చేసే తప్పుడు, మభ్యపెట్టే లేదా నిర్ధారణ లేని ప్రకటనలను నిరోధించడమే ఈ నిబంధన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రకటనలను ప్రచురించే ముందు కనీసం రెండు రోజుల ముందుగానే ఎంసీఎంసీకి దరఖాస్తు చేయాలని, తద్వారా సమీక్షకు తగిన సమయం లభిస్తుందని వివరించారు. రాష్ట్ర, జిల్లా స్థాయి ఎంసీఎంసీ కమిటీలు ఇప్పటికే క్రియాశీలంగా పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఇప్పటికే అమల్లో ఉందని, ప్రచారం,వ్యయం, ప్రకటనల విషయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని,ఉల్లంఘన జరిగితేచట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జూబ్లీ హిల్స్ ఉపఎ న్నిక దేశవ్యాప్తంగా బీహార్ అసెంబ్లీఎన్నికలతో పాటు జరుగుతున్న ఎనిమిది ఉపఎన్నికల్లో ఒకటిగా ఉన్నదని తెలిపారు. స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక, ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

## సీనియర్ సిటిజన్లకు బిఎస్ఎన్ఎల్ అదిరిపోయే ఆఫర్

### రూ.1812కే 365 రోజుల పాటు అపరిమిత సేవలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు21:**ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. 60 సంవత్సరాలు పైబడిన వినియోగదారుల కోసం బీఎస్ఎన్ఎల్ సమ్మాన్ ప్లాన్ పేరుతో ఒక ప్రత్యేకమైన ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకం ద్వారా రూ.1,812 చెల్లించి 365 రోజుల పాటు అపరిమిత సేవలను పొందవచ్చు. ఈ అద్భుతమైన ఆఫర్ అక్టోబర్ 18 నుంచి నవంబర్ 18వరకు అందుబాటులో ఉంటుందని బీఎస్ఎన్ఎల్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్లాన్ ద్వారా వినియోగదారులు రూ.1,812కు 365 రోజుల పాటు అపరిమిత వాయిస్‌కాల్స్, ప్రతిరోజు 2జీబీ డేటా, 100 ఎస్ఎంఎస్‌లను ఉచితంగా పొందవచ్చు. ఈ ఆఫర్ పొందడానికి వినియోగదారులు సమీపంలోని బీఎస్ఎన్ఎల్ సర్వీస్‌సెంటర్ లేదా రిటైలర్‌ను సంప్ర దించవచ్చు. అయితే, ఈ ఆఫర్ కొత్త వినియోగదారులకే మాత్రమే అందుబాటులో ఉంటుందని సంస్థ తెలిపింది.

## ఉన్నికృష్ణన్ పొట్టి వెనుక భారీ శక్తులు

### శబరిమలై బంగారు తాపడం కేసులో హైకోర్టు ప్రశ్నలు

**తిరువనంతపురం, అక్టోబరు 21:** శబరిమల అయ్యప్ప దేవాలయంలోని విగ్రహాల బంగారం తాపడం బరువులో వ్యత్యాసం కేసులో ఏదైనా కుట్ర జరిగిందా అనే దర్యాప్తు చేయాలని కేరళ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్ని కృష్ణన్ పొట్టి వెనుక భారీ శక్తులే ఉన్నాయని అనుమానం వ్యక్తం చేసింది. ఈ కేసులో వేగవంతమైన, కచ్చితమైన దర్యాప్తు జరగాలని జస్టిస్ రాజా విజయరాఘవన్ వి,జస్టిస్ కేవీ జయకుమార్ నేతృత్వంలోని ధర్మాసనం సిట్‌ను ఆదేశించింది. మంగళవారం ఈ కేసును సంబంధించిన సిట్ తన తాత్కాలిక నివేదికను సీల్డ్ కవర్‌లో కోర్టుకు సమర్పించింది. మరోవైపు దర్యాప్తు గోప్యతను కాపాడేందుకు హైకోర్టు సుమోటోగా కొత్త పిటిషన్‌ను నమోదు చేయాలని నిర్ణయించింది. దీనిలో ప్రస్తుత పిటిషన్‌లోని ఉన్నికృష్ణన్ పొట్టి, స్మార్ట్ క్రియేషన్స్ సంస్థ మినహాయించాలని, బదులుగా ప్రభుత్వాన్ని, ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు, పోలీసులను చేర్చాలని ధర్మాసనం స్పష్టం చేసింది. బంగారం దొంగతనం జరిగిన సమయంలో ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు, కమిషనర్ తీసుకున్న చర్యలు అనుమానాస్పదంగా ఉన్నాయని పేర్కొంది. దేవస్థానం బోర్డు అధ్యక్షుడు, ఉన్నికృష్ణన్ పొట్టికు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని తేలికగా తీసుకోలేమని తెలిపింది. దేవస్థానం మాన్యువల్ ఉల్లంఘనలపై కూడా తీవ్ర అనుమానాలు ఉన్నాయని చెప్పింది. ఈ క్రమంలో గత రెండు సంవత్సరాల్లో జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు, కుట్రలను పూర్తిగా పరిశీలించాలని సిట్‌ను ధర్మాసనం ఆదేశించింది. సుమారు 500 గ్రాముల బంగారం ఎక్కడికి వెళ్లిందో దేవస్థానం అధికారులకే తెలిసి ఉండవచ్చని కూడా కోర్టు వ్యాఖ్యానించింది. ఉన్నికృష్ణన్ పొట్టి ఉద్దేశాలు సరైనవి కాదని, అన్ని సంబంధిత పత్రాలు పరిశీలించి తుది నివేదిక సమర్పించాలని సిట్‌కు సూచించింది. ఈ కేసు కేవలం కేరళ పోలీసుల ప్రతిష్ఠకే కాకుండా, హైకోర్టు నమ్మకానికీ సంబంధించినదని బెంచ్ పేర్కొంది. కేసు విచారణ వచ్చే నెలలో మళ్లీ జరుగుతుంది. ప్రస్తుతం శబరిమల దేవాలయంలో విలువైన వస్తువుల లెక్కింపును రిటైర్డ్ జడ్జి జస్టిస్ కేటీ శంకరన్ నేతృత్వంలో కొనసాగుతోంది. విజిలెన్స్ కమిటి ఇచ్చిన నివేదిక ఆధారంగానే హైకోర్టు సిట్‌ను ఏర్పాటు చేసింది. ఇదిలా ఉండగా, బెంగళూరులోని ఉన్నికృష్ణన్ పొట్టి స్నేహితుడు అనంత సుబ్రహ్మణ్యన్‌ను సోమవారం కేరళకు తీసుకొచ్చి సిట్ ప్రశ్నించింది. విజిలెన్స్ నివేదికలో కూడా సుబ్రహ్మణ్యన్ పేరు ఉంది.

# అద్భుతమైన సేవలు, అనూహ్య ప్రగతి



### వేగవంతంగా బిల్డింగ్, లేఔట్‌ల అనుమతులు

### రికార్డు స్థాయిలో రూ.1225 కోట్ల ఆదాయం

### హెచ్‌ఎండిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ వెల్లడి

**హైదరాబాద్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** నగరం నలు మూలల విస్తృత అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న హెచ్‌ఎండిఏ అనూహ్యమైన ప్రగతి సాధిస్తూ, వేగవంతమైన పనితీరుతో ముందుకు దూసుకుపోతున్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు అనుగుణంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండిఏ) భవనాలు, బహుళ అంతస్తుల భవనాలు, ఇళ్ల లేఔట్‌లు, విల్లా లేఔట్‌ల అనుమతులలో గణనీయమైన ఫలితాలు సాధిస్తున్నది.గత సంవత్సరాలలో ఎప్పుడు లేని విధంగా ఈ ఏడాది మొదటి తొమ్మిది నెలలలోనే అనుమతుల మంజూరు విషయంలో కానీ, ఆదాయం విషయంలో కానీ అద్భుతమైన పనితీరును ప్రదర్శించి ప్రజల మన్ననలు అందుకుంటున్నది. హెచ్‌ఎండిఏ ప్రస్థానంలో ప్రధానమైన అంశం నిర్దిష్ట కాలపరిమితిలో దరఖాస్తుల పరిష్కారం, ఈ యేడాది దీనిలో గొప్ప ప్రగతిని సాధించింది. 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు మాత్రమే పరిశీలిస్తే మొత్తం ఇది 2024లోని మొదటి తొమ్మిది నెలలతో పోలిస్తే 49 శాతం, 2023తో పోలిస్తే 36 శాతం అధికం.భవన అనుమతుల కోసం మొత్తం 2,961 దరఖాస్తులు వచ్చాయి. వీటి సంఖ్య 2024తో పోలిస్తే 18 శాతం, 2023తో పోలిస్తే 8 శాతం పెరిగాయి. వాటిలో 2,904 పరిష్కారం అయ్యాయి. 2025లో, హెచ్‌ఎండిఏ మొత్తం 3,677 కొత్త దరఖాస్తులను స్వీకరించిందని వీటిలో బహుళ అంతస్తుల భవనాల (ఎంఎస్‌బి) అనుమతులు, ఓపెన్ ప్లాట్‌లతో లేఅవుట్, గృహాలతో లేఅవుట్‌లు,భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయని హెచ్‌ఎండిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు.వాటిలో 2,887 దరఖాస్తులకు అనుమ తులు మంజూరు చేసి 79 శాతం ఆమోద రేటును సాధించమని ఆయన వివరించారు. 2024లో 3,209 కొత్త దరఖాస్తులలో 1,216 అనుమతులు ఇచ్చి 38 శాతం ఆమోదం రేటు సాధించామని అన్నారు. 2023లో కొత్త దరఖాస్తులకు అనుమతులను ఇవ్వడంలో 58 శాతం ఆమోద రేటు నమోదయ్యిందని ఆయన చెప్పారు. 2023 ముందు కంటే ప్రస్తుతం అనుమతులు మంజూరు చేయడంలో గణనీయమైన వేగాన్ని సాధించామని తెలిపారు. నిర్మాణదారులకు, ప్రజలకు తమ సంస్థ ఒక నమ్మకాన్ని కలిగించడంతో వారిలో సానుకూల స్పందన వస్తుందని ఆయన తెలిపారు. నిర్దిష్ట కాలపరిమితిలో వివిధ భవనాలు, లేఔట్‌లు, లేఔట్ గృహాలు, బహుళ అంతస్తుల భవనాలకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో కూడా హెచ్‌ఎండిఏ ఉన్నత ఫలితాలను సాధించిందని వెల్లడించారు. 2025 జన వరి నుండి సెప్టెంబర్ మధ్య కాలంలో మొత్తం 6,079 ఫైళ్ళు పరిష్కారం అయ్యాయని, ఇది 2024తో పోలిస్తే 49 శాతం మరియు 2023తో పోలిస్తే 36 శాతం అధికం అని ఆయన వెల్లడించారు. ఈ గణాంకాలు హెచ్‌ఎండిఏ నిబద్ధతను ప్రతిబింబిస్తాయని ఇది పౌరులు, నిర్మాణదారులు పెట్టుబడిదారుల కోసం విశ్వసనీయమైన వాతావరణాన్ని వివరించారు. ఫైళ్ళను త్వరితగతిన పరిష్కరించడంలో ఒక పద్ధతి ప్రకారం నిర్వహిస్తున్న విధానం, ఎప్పటికప్పుడు పరిశీలన, ఇందుకు సంబంధించి ప్రతి అధికారిని జవాబుదారీ చేయడం, కమిషనర్ స్థాయిలో రోజువారీ వాటిని సమీక్షించడం దీనిలో ముఖ్యమైన అంశాలుగా పేర్కొన్నారు. మొత్తం పెండింగ్ ఫైళ్ళను ఒక నిర్దిష్ట కాలపరిమితి ప్రకారం విభజించి వాటిని పరిశీలించే యంత్రాంగాన్ని అభివృద్ధి చేశారు. 60 రోజు లకు పైగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్ళు, 30 నుండి 60 రోజులుగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్ళు, 30 రోజుల లోపు పెండింగ్‌లో ఉన్న ఫైళ్ళు, వారం రోజులుగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్ళుగా మొత్తం ఫైళ్ళను విభజించుకుని, ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించే విధానాన్ని అమలు చేస్తున్నారు.ఇలా చేయడంతో మంచి ఫలితాలను ఇస్తోందని కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. మొత్తం దరఖాస్తుల రావడం,వాటిని పరిష్కరించడం తమ పని విధానంలో చాలా ముఖ్యంగా భావిస్తున్నామని, అందుకే మంచి ఫలితాలు సాధించగలిగామని కమిషనర్ వెల్లడించారు. 2023 ముందు నాటి పరిస్థితులతో పోలిస్తే, హెచ్‌ఎండిఏలో పని వేగం పెరగడంతో పాటు, తక్కువ సమయంలో దరఖాస్తులను పరిష్కరించడం, ప్రతి దరఖాస్తుకు తగినప్రతిస్పందన ఇచ్చేలా చూడడం, సరైన సమాచారాన్ని తగు రీతిలో పంచుకోవడం వంటి చర్యలు హెచ్‌ఎండిఏ పట్ల ప్రజలలో సంతృప్తి స్థాయిని పెంచిందని తెలిపారు. హెచ్‌ఎండిఏలో 30 రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను కఠినమైన మానిట రింగ్, నిరంతర ఫాలోఅప్ ద్వారా 2శాతంలోపు తగ్గించగలిగామని, పూర్తిగా పెండింగ్ లేకుండా చేయడానికి మరిన్ని ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. పట్టణాభివృద్ధికి ఆర్థిక పరిపుష్టి ఈ సంస్కరణల వల్ల ఆర్థికంగా కూడా చాలా సానుకూల ధోరణి కనిపిస్తున్నది. 2025 జనవరి నుంచి సెప్టెంబర్ వరకు 9 నెలల్లో పర్మిట్ ఫీజు వసూళ్లు రూ.1225 కోట్లకు పెరిగాయి. 2025 మొదటి తొమ్మిది నెలలు బహుళ అంతస్తుల భవనాల అనుమతుల పరంగా చూస్తే అసాధారణమైన ప్రగతి సాధించమని మెట్రోపాలిటన్ కమిషనర్ స్పష్టం చేశారు.ఈ కాలంలో తమ మొత్తం 77 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేశామని,వీటి ద్వారా 78.71 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మాణాలకు అనుమతి లభించగా, రూ.514 కోట్ల ఆదాయాన్ని రికార్డు స్థాయిలో సాధించగలిగామని చెప్పారు. ఇదే కాలంలో 2023లో కేవలం 55 దరఖాస్తులు మాత్రమే మంజూరయ్యాయి. అప్పుడు నిర్మాణ విస్తీర్ణం 37.03 లక్షల చదరపు మీటర్లు కాగా, ఆదాయం రూ.215 కోట్లుగా నమోదైంది. ఈ ఏడాది వృద్ధి గణనీయమైనదిగా నిలిచిందని ఆయన వెల్లడించారు. అనుమతులు, ఆదాయ పరంగా గత రెండు సంవత్సరాల్లో హెచ్‌ఎండిఏ ప్రగతి రెట్టింపు స్థాయికి చేరింది. ఇది పెరుగుతున్న డిమాండ్‌ను, హెచ్‌ఎండిఏ పారదర్శక విధానాలపై ప్రజల విశ్వాసాన్ని, అభివృద్ధి ప్రాజెక్టుల క్లియరెన్స్‌లో ఉన్న వేగాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఓపెన్ ప్లాట్‌లకు మంజూరైన లేఅవుట్ అనుమతులు 2,862 ఎకరాలను కవర్ చేశాయి (2024తో పోల్చితే 512 వృద్ధి), హౌసింగ్‌తో కూడిన లేఅవుట్లు 38.24 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణాన్ని చేరాయని,(2024తో పోల్చితే 186 వృద్ధి) బిల్డింగ్ అనుమతుల ద్వారా 88.15 లక్షల చదరపు మీటర్ల అభివృద్ధికి ఆమోదం లభించిందని, (2024తో పోల్చితే +239 ; 2023తో పోల్చితే +87 )ఈ అసాధారణ ఆదాయ వనరులు హైదరాబాద్ నగర ప్రణాళికకు ప్రాణాధారంగా నిలుస్తున్నదని తెలిపారు. రోడ్లు, ప్రజా సౌకర్యాలు, పచ్చదన ప్రదేశాలకు ఇది కొత్త శక్తినిస్తుందన్నారు. హెచ్‌ఎండిఏ వేగవంతమైన పురోగతి వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన దార్శనికత, ప్రోత్సాహకరమైన మద్దతు, అధికారుల అహర్నిశ శ్రమ ఉందని మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పేర్కొన్నారు. పారదర్శకత, బాధ్యత, నిబద్ధత ప్రతి అధికారిని అంచనాలకు మించి పనిచేయడానికి ప్రేరేపించింది. ఈ విధంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ పురోగతికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు.

### కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించిన డిజిపి

## అన్నివిధాలా ఆదుకుంటామని హామీ

### మావోయిస్టులు లొంగిపోవాలని పిలుపు




**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** ఈ నెల 17వ తేదీన నేరగాడు రియాజ్ దాడిలో గాయపడి చనిపోయిన నిజామాబాద్ జిల్లా సిసిఎస్ కానిసేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని డిజిపి శివధర్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఉదయం గోషామహల్‌లో సిఎం రేవంత్ రెడ్డితో కలిసి అమరవీరుల స oస్మరణ దినోత్సవంలో పాల్గొన్న డిజిపి అనంతరం నేరుగా నిజామాబాద్‌కు వెళ్లారు. పట్టణంలో నివసించే ప్రమోద్ కుటుంబాన్ని ఆయన పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా డిజిపి వెంట నిఘా విభాగం అధిపతి విజయ్ కుమార్, మల్టీ జోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డితో పాటు నిజామాబా ద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య కూడా వున్నారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిజిపి మా ట్లాడుతూ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియాతో పాటు మరో 30 లక్షల రూపాయలను భద్రత నుంచి ఇస్తున్నట్లు తెలిపారు. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటిస్థలాన్ని మంజూరు చేస్తున్నట్లు డిజిపి తెలిపారు. ప్రమోద్ చివరగా డ్రా చేసిన వేతనం ఆయన పదవీవిరమణ వరకు కుటుంబానికి అందేలా చూస్తామని డిజిపి హామీ ఇచ్చారు. ప్రమోద్‌ను హత్యచేసిన నేరగాడు రియాజ్ ఎన్‌కౌం టర్‌లో హతమయ్యాడని, దీనిపై విచారణ సాగుతోందని, ఈ విషయంలో ఎక్కువగా మాట్లాడడం సరికాదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో మావోయిస్టులు వెంటనే లొంగిపోవాలని డిజిపి ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో 65 మంది మావోయిస్టులు తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని తమకు సమాచారం వుందని, వారంతా తమ సహచరుల మాదిరిగానే లొంగిపోతారని భావి స్తున్నట్లు డిజిపి తెలిపారు. వా రిపై వున్న కేసు లను ఎత్తివేయడంతో పాటు పునరావాసం కల్పి స్తామని ఆయన హామీ ఇచ్చారు. మావోయిస్టులు ఎవరి ఆధ్వర్యంలో అయినా లొంగి పోవచ్చని ఆయన తెలిపారు. భవిష్య త్తులోనూ వారితో సానుభూతితో వ్యవహరిస్తామని డిజిపి తెలిపారు. డిజిపి వెంట కలెక్టర్ వినయ్ కుమార్ రె డ్డితో పాటు రూరల్ ఎంఎల్ఎ భూపతి రెడ్డి తదితరులున్నారు. అనంతరం జరిగిన మరో కార్యక్రమంలో విధి నిర్వహణలో అమరులైన నిజామాబా ద్ జిల్లాకు చెందిన తొమ్మిది మంది పోలీసులకు ఇళ్ల స్థలాల పట్టాలను అందజేశారు.

**ఆసిఫ్‌ను పరామర్శించిన డిజిపి**

అంతకు ముందు సోమవారం నాడు నేరగాడు రియాజ్ దాడిలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిజామాబాద్‌కు చెందిన ఆసిఫ్ అనే యువకుడిని మంగళవారం ఉదయం సిటీ కొత్వాల్ పజ్జన్నార్‌తో కలిపి డిజిపి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసి ఫ్ ఎంతో ధైర్యంతో కత్తితో వున్న రియాజ్‌తో తలపడి అతన్ని పట్టుకున్నాడని కొనియాడారు. ఈ క్రమంలో అతని ఎడమ చేయి తీవ్రంగా గాయపడిందని,వెంటనేఆసుపత్రికి తరలించడంతో కోలుకుంటున్నాడని తెలిపారు. ఆసిఫ్ వైద్యం కోసం అయ్యే ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని, అతనికి కేంద్రం ఇచ్చే గ్యాలంటరీ అవార్డుకు సిఫార్సు చేస్తామని డిజిపి తెలిపారు. ఆసిఫ్ కుటుంబాన్ని ఆదుకుంటామని ఆ యన హామీ ఇచ్చారు.

## సిఎం సిద్ధరామయ్య ఆరోపణలకు మాజీ సిఎం షెట్టార్ కౌంటర్

**బెంగళూరు, అక్టోబరు 21:** సీఎం సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు కర్నాటకలో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో కర్నాటకలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. తమ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు కొత్తవేమీ కాదని గత బీజేపీ ప్రభుత్వం ఆమోదించిందని సీఎం సిద్ధరామయ్య తెలిపారు. బీజేపీ మాజీ సీఎం జగదీశ్ శెట్టర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాదనలను తోసిపుచ్చారు. తన ప్రభుత్వ హయాంలో అలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని స్పష్టం చేశారు. ఏదైనా ప్రైవేట్ సంస్థ, సంఘం, వ్యక్తుల సమూహం తమ కార్యకలాపాల కోసం ప్రభుత్వ ఆస్తిని, ప్రాంగణాలను ఉపయోగించుకోవడానికి ముందస్తు అనుమతి తప్పనిసరి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఒక ఉత్తర్వు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వులో ఆర్ఎస్ఎస్ పేరు స్పష్టంగా చెప్పనప్పటికీ, ఆ ఉత్తర్వులోని నిబంధనలు దాని రూట్ మార్చ్‌లతో సహా సంఘ్ కార్యకలాపాలను ప్రభావితం చేయడానికి ఉద్దేశించినవేనని పేర్కొంటున్నారు. తన ఉత్తర్వును సమర్థించుకోవడానికి, కాంగ్రెస్ ప్రభుత్వం శెట్టర్ నేతృత్వంలోని అప్పటి బీజేపీ ప్రభుత్వం జారీ చేసిన 2013 సర్క్యులర్‌ను ఉదాహరణగా చూపిస్తున్నది. పాఠశాల ఆవరణలు, అనుబంధ ఆట స్థలాలను విద్యా ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించాలని ఆదేశించింది. సంఘ్‌ను లక్ష్యంగా చేసుకున్నారనే ప్రతిపక్షాల ఆరోపణలకు ప్రతిస్పందిస్తూ అధికార కాంగ్రెస్ పార్టీ, తాము గత బీజేపీ ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేస్తున్నామని మాత్రమే చెబుతున్నది. అయితే, హుబ్లీలో శెట్టర్ మాట్లాడుతూ జగదీశ్ శెట్టర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీజేపీ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాన్ని తాము (ప్రభుత్వం) కొనసాగిస్తున్నామని ఇప్పుడు చెబుతున్నారని ఇది అసలు ఆ ఉద్దేశం కాదన్నారు. ఒక సంస్థ తన కార్యకలాపాలకు పాఠశాల ప్రాంగణాన్ని ఉపయోగించడానికి అనుమతి కోరినప్పుడు విద్యా శాఖ అనుమతి నిరాకరిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. కాంగ్రెస్‌ను విమర్శిస్తూ ఆయన ఇది నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకున్న క్యాబినెట్ నిర్ణయం కాదని ఇది మొత్తం రాష్ట్రానికి సాధారణ సర్క్యులర్ కూడా కాదన్నారు. దానిలో ఆర్ఎస్ఎస్ గురించి ఎలాంటి ప్రస్తావన లేదన్నారు.

## రష్యా చమురు కొనుగోలు ఆపేయాలి

### లేదంటే భారీ సుంకాలు తప్పదు

### ట్రేడ్ డీల్ కుదుర్చుకోకుంటే చైనాపై 155శాతం సుంకాలు:ట్రంప్ వార్నింగ్



**వాషింగ్టన్, అక్టోబరు 21:** రష్యా చమురు కొనుగోలు నిలిపివేస్తామని భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ తనకు చెప్పారని, అలా చేయకపోతే న్యూఢిల్లీ భారీ సుంకాలను చెల్లించాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. "భారత ప్రధానమంత్రి మోడీతో మాట్లాడాను. ఆయన రష్యా చమురు ఇక కొనుగోలు చేయబోమని చెప్పారు" అని ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. మోడీ- ట్రంప్ మధ్య సంభాషణ జరిగినట్లు తమకు తెలియదని భారత్ చేసిన వాదన గురించి ప్రస్తావించగా, "కానీ వారు అలా చెప్పాలనుకుంటే, వారు భారీ సుంకాలను చెల్లిస్తూనే ఉంటారు. వారు అలా చేస్తారని తాను అనుకోవడం లేదు" అని ట్రంప్ సమాధానమిచ్చారు. అటు చైనాకు అమెరికా అధ్యక్షుడు వార్నింగ్ ఇచ్చారు. త్వరలో జిన్‌పింగ్‌తో సమావేశమవుతున్నా, ఈ లోపు అమెరికా-చైనా వాణిజ్య ఒప్పందం సానుకూలంగా ఉండాలి. లేదంటే, 155శాతం సుంకాలు చెల్లించాల్సి ఉంటుందని ట్రంప్ హెచ్చరించారు. నవంబర్ 1 నుండి చైనా వస్తువులపై 155 శాతం సుంకం విధించే ప్రణాళికలను ట్రంప్ ప్రకటించారు. అమెరికన్ పరిశ్రమకు మద్దతు ఇచ్చే విదేశీ కంపెనీలపై ప్రతీకారం తీర్చుకోవద్దని బీజింగ్‌ను హెచ్చరించారు. సోయాబీన్ కొనుగోళ్లను నిలిపివేయడం ద్వారా చైనా, అమెరికా రైతులను శిక్షిస్తోందని ట్రంప్ ఆరోపించారు. ఇలాంటి వాటిని తాము అనుమతించమని పేర్కొన్నారు. అమెరికాతో వ్యాపారం నిర్వహించడానికి నిరాకరిస్తే చైనా పెద్ద ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అమెరికా- చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ప్రకటన ప్రాధాన్యత ఏర్పడింది.


## 50 శాతం రిజర్వేషన్లు మించకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరిన ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు21:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ స్వాగతిస్తోందని, అయితే సుప్రీంకోర్టు సూచనల మేరకు 50 శాతం రిజర్వేషన్లు మించకుండా స్థానిక సంస్థలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రెసిడెంట్ ఎం. పద్మనాభరెడ్డి రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు.ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలకు 42 శాతం రిజర్వేషన్ల సమస్య అడ్డంకిగా మారిందని ఆయన అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 కోర్టుల్లో నిలబడలేదని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశం ఇప్పట్లో కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారం తేలే వరకు ఎన్నికలు జరపకపోవడం అంటే పంచాయతీలను నిర్వీర్యం చేయడమేనని ఆయన అన్నారు. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం అనుమతి అవసరం లేదని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు విస్తృతమైన అధికారాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఓటరు జాబితా తయారీ, ఎన్నికల నిర్వహణ బాధ్యత పూర్తిగా రాష్ట్ర ఎన్నికల సంఘానికే అప్పగించారని గుర్తు చేశారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపకపోవడంతో పంచాయతీలకు కేంద్రం నుంచి వచ్చే నిధులు ఆగిపోయాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎలాంటి నిధులు కేటాయించకపోవడంతో గ్రామాల అభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. గ్రామ పంచాయతీలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లతో పంచాయతీ ఎన్నికలను ముడిపెట్టడంతో సమస్య మొదలైందని అన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టులు తాజాగా వెల్లడించిన తీర్పు ప్రకారం ఇప్పటికే అమల్లో ఉన్న రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించుకోవచ్చని స్పష్టం చేశారు. అయితే ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి కోరినట్లు వార్తలు వచ్చాయని ఆయన అన్నారు. రాజ్యాంగం కల్పించిన అధికారాలతో ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. సెప్టెంబర్ చివరి నాటికి ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. అయినప్పటికీ రాష్ట్ర ఎన్నికల సంఘం రాజ్యాంగం కల్పించిన అధికారాలను వినియోగించుకోకుండా ప్రభుత్వంలో ఒక శాఖగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

## జబల్‌పూర్ రైల్వేస్టేషన్‌లో వెండార్ మాఫియా అరాచకం

**జబల్‌పూర్(ఎంపి), అక్టోబరు 21:** రైల్వే స్టేషన్లలో కొందరు వెండర్ల అరాచకాలకు అద్దం పట్టే ఓ దారుణ ఘటన మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో చోటుచేసుకుంది. కదులుతున్న రైలు ఎక్కబోతున్న ఓ ప్రయాణికుడిని అడ్డగించిన సమోసా వ్యాపారి, డబ్బులు చెల్లించలేదన్న కారణంతో అతని చేతి గడియారాన్ని బలవంతంగా లాక్కున్నాడు. ఈ అమానవీయ సంఘటన తాలూకు వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఓ ప్రయాణికుడు రైలు ఆగిన సమయంలో జబల్‌పూర్ స్టేషన్‌లోని ఓ దుకాణంలో సమోసాలు కొనేందుకు వెళ్లాడు. అయితే, అతను కొనుగోలు చేసేలోపే రైలు కదలడం ప్రారంభించింది. దీంతో సమోసాలు కొనకుండానే రైలు ఎక్కేందుకు అతను ప్రయత్నించాడు. ఇది గమనించిన వ్యాపారి అతడిని అడ్డగించాడు. సమోసాలు కొని, డబ్బులు చెల్లించిన తర్వాతే వెళ్లనిస్తానని పట్టుబట్టాడు. దీంతో చేసేది లేక ప్రయాణికుడు ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించడానికి ప్రయత్నించాడు. కానీ సాంకేతిక కారణాల వల్ల ఆన్‌లైన్ పేమెంట్ విఫలమైంది. దీంతో ఆగ్రహానికి గురైన వ్యాపారి, ప్రయాణికుడి చేతికి ఉన్న వాచీని బలవంతంగా లాక్కుని, ఆ తర్వాత అతనికి సమోసాలు ఇచ్చి పంపించాడు. ఈ ఘటనతో ప్రయాణికుడు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాడు. రైల్వే స్టేషన్లలో ఇలాంటి వెండర్ మాఫియా నడుస్తోందని, ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఇలాంటి వారిపై రైల్వే అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ తతంగాన్ని అక్కడే ఉన్న ఎవరో వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది క్షణాల్లో వైరల్‌గా మారింది. ఈ వీడియో పశ్చిమ మధ్య రైల్వే అధికారుల దృష్టికి వెళ్ళింది. వెంటనే స్పందించిన వారు, ప్రయాణికుడి వాచీ లాక్కున్నారనే ఆరోపణలపై విక్రేత సందీప్ గుప్తాను గుర్తించారు. జబల్‌పూర్ స్టేషన్‌లో ఓ విక్రేత ప్రయాణికుడి నుంచివాచీ లాక్కున్న ఘటన మా దృష్టికి వచ్చింది. వెంటనే చర్యలు తీసుకుని, ఆ విక్రేతను గుర్తించాం. రైల్వే చట్టం కింద కేసు నమోదు చేసి అతడిని అరెస్ట్ చేశామని పశ్చిమ మధ్య రైల్వేసీపీఆర్ఓ హర్షిత్ శ్రీవాస్తవ తెలిపారు. అంతేకాకుండా, సందీప్ గుప్తా లైసెన్సును కూడా రద్దు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.



# తెర



జాన్వీ కపూర్

## దీపావళి స్పెషల్ పోస్టర్
### 'మన శంకర వరప్రసాద్ రావు గారు'

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం 2026 సంక్రాంతికి బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లో ఒకటి. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రాన్ని అర్చన గర్వంగా సమర్పిస్తున్నారు. దీపావళి సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. చిరంజీవి అద్భుతమైన యంగ్ లుక్‌లో కనిపిస్తున్నారు. లైట్ గ్రీన్ హూడ్ జాకెట్, వైట్ టీషర్ట్, మ్యాచింగ్ ట్రౌజర్స్‌లో స్టైలిష్‌గా అదరగొట్టారు. మెగాస్టార్ చిరంజీవి తన సిగ్నేచర్ స్మైల్‌తో బ్లాక్ మోంటెన్ బైసికిల్‌పై సవారీ చేస్తూ కనిపించడం ఆకట్టుకుంది. స్టైలిష్ గ్లాసెస్, ట్రిమ్ చేసిన గడ్డం ఆయన లుక్‌కు మరింత యూత్‌ఫుల్ ఫీల్ ఇచ్చాయి. పోస్టర్ మొత్తం ఎనర్జీ, ఫెస్టివ్ వైబ్స్‌తో నిండిపోయింది. చిరంజీవి పక్కనే ఇద్దరు స్కూల్ పిల్లలు కూడా తమ సైకిళ్లపై సవారీ చేస్తూ కనిపించటం పోస్టర్‌కి మరింత ఫ్యామిలీ ఫ్రెండ్లీ టచ్‌ను జోడించింది. ఫస్ట్ సింగిల్ 'మీసాల పిల్ల' ఇప్పటికే సూపర్ హిట్‌గా దూసుకెళ్తోంది. రికార్డ్ వ్యూస్ సాధించిన ఈ మెలోడియస్ సాంగ్ ప్రస్తుతం అన్ని మ్యూజిక్ ప్లాట్‌ఫార్మ్‌లో ట్రెండింగ్‌లోనే ఉంది. చిరంజీవి గ్రేస్, స్వాగ్‌ను అద్భుతంగా చూపించిన ఈ పాట విడుదలతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా, తమ్మిరాజు ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఎస్. కృష్ణ, జి. ఆదినారాయణ సహరచయితలు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా పనిచేస్తున్నారు. నటీనటులు: మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వీటీవీ గణేష్.



## ఓజీపై రూమర్స్‌కు చెక్ పెట్టిన సుజీత్





పవర్‌స్టార్‌పవన్‌కళ్యాణ్ నటించిన రీసెంట్ బ్లాక్‌బస్టర్ చిత్రం ఓజీ ఇటీవల రిలీజ్ అయి బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేసింది .దర్శకుడు సుజీత్ ఈ సినిమాను ప్యూర్ మాస్‌యాక్షన్ ఎంటర్ టైనర్‌గా రూపొందిం చిన తీరు ప్రేక్షక ులనుమెప్పి ంచింది. ఇకపవన్ కళ్యాణ్ నిఅభి మానులు ఎలా అయితే చూడా లని కోరుకున్నారో, సుజీత్ అలా చూపెట్టడంతో ఈ సినిమాకు అభిమానులు పట్టం కట్టారు. బాక్సాఫీస్ దగ్గర ర్యాంపేజ్ చూపెట్టిన ఓజీ, ఇప్పుడు ఓటీటీ స్ట్రీమింగ్‌కు రెడీ అవుతున్న ఈ సినిమాపై సోషల్ మీడియాలో పలు రూమర్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఈ చిత్రా నిర్మాత, డైరెక్టర్‌కుమధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయనే వార్తు సినీ సర్కిల్స్‌లో రుగా చక్కర్లు కొట్టాయి. అయితే, ఈ పుకార్లకు దర్శకుడు సుజీత్ తాజాగా చెక్ పెట్టాడు. ఆయన ఓఓపెన్‌లెటర్‌తో ఈరూమర్స్‌కు ఫుల్‌స్టాప్‌పెట్టాడు. ఓజీ చిత్రాన్ని రూపొందించేందుకు చిత్ర యూనిట్ అందరూ తీవ్రంగా కష్టపడ్డామని.. తనకు అండదండగా నిలిచిన నిర్మాతలకు తాను ఎప్పటికీ రుణపడి ఉంటానని.. సినిమాను పూర్తి చేసేందుకు పనిచేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్ అంటూ ఆయన లెటర్ రాశారు. దీంతో ఓజీ చుట్టూ వస్తున్న వార్తలకు ఫుల్ స్టాప్ పడింది .

## అట్లీ, చింగ్స్ దేశి చైనీస్ ధమాకేదార్ చిత్రం
### 'ఏజెంట్ చింగ్ దాడి'

రికార్డుబ్రేకర్ సినిమాలైన్‌జవాన్, బిగిల్, మెర్సల్‌తో ప్రసిద్ధి చెందిన బ్లాక్‌బస్టర్ దర్శకుడు అట్లీ, చింగ్స్ దేశి చైనీస్ యొక్క ధమాకేదార్ చిత్రం 'ఏజెంట్ చింగ్ దాడి'తోపేలుడుప్రకటనలలోతనమొదటి డెబ్యూని చేస్తున్నాడు. ఇదిఒకఅతి పెద్దప్రకటన క్యాంపెయిన్. చింగ్స్ మాస్కాట్, సెన్సేషనల్ రాణ్వీర్ సింగ్‌తో ఇప్పుడు సూపర్‌స్టార్లు శ్రీలీల, బాబీ డియోలు చేరారు. ఈ భారీ చిత్రం అట్లీ శైలిలో, ఎన్నడూ చూడని విజువల్ ఎఫెక్ట్స్, థ్రిల్లింగ్ యాక్షన్‌తో వస్తోంది. అద్భుతమైన క్రూ ఏకం అయి స్పెక్టాకిల్‌ను సృష్టించారు. దర్శకుడు అట్లీ మాట్లాడుతూ, నాకు ప్రేమే రహస్య పదార్థం. చింగ్స్ భారతదేశం ఇంతవరకు చూడనిది చూడాలని కోరుకుంది. అందుకే నేను నా మొదటి ప్రకటనకు అవును అని చెప్పాను. రాణ్వీర్ ఉన్మాదం, బాబీసర్ మ్యాజిక్, శ్రీలీల తాజాతనం మేము ఇదంతా చాలా హృదయపూర్వకంగా చేసాము. ఇప్పుడు ప్రేక్షకులు దానిని చూడాలి. కొత్తచింగ్స్ దేశి చైనీస్ ప్రకటన నిజంగానే ప్రకటన సినిమా మధ్య ఉన్న రేఖను తుడిచిపెట్టింది. ఇది 8నిమిషాల గూస్‌బంప్ అనుభవం, డ్రామా, కామెడీ, యాక్షన్, సంగీతం, మసాలాతో నిండినది. ఈ ప్రకటన శ్రీలీలతో గ్లామర్ కోట్‌ను పెంచి, లార్డ్ బాబీతో వేడిని పెంచింది! యానిమల్, దిబాడ్స్ ఆఫ్‌బాలీవుడ్‌లో బ్లాక్‌బస్టర్ కమ్‌బ్యాక్‌ల తర్వాత, బాబీ డీఓల్ తన స్వాగ్‌ను మళ్లీ చింగ్స్ యూనివర్స్‌కు తీసుకువచ్చాడు. టాటాకన్స్యూమర్ ప్రొడక్ట్స్ అధ్యక్షురాలుదీపికాభాన్ మాట్లాడు తూ, చింగ్స్‌లోప్రతి ప్రాజెక్ట్ ఒక బ్లాక్‌బస్టం అయిఉండాలని మేము ఎల్లప్పుడూ నమ్ముతునా న్నము. బోల్డ్, ఫ్లేవర్‌ఫుల్‌గా రాణ్వీర్‌చింగ్‌యాక్షన్‌లో తిరిగివచ్చాడు. ఉత్తేజం అందరిసమయంలో అత్యధికం .ఐదు చిత్రాల తర్వాత, అతనిఎనర్జీ ఇంకా ఇంటిపై కప్పును ఊపేస్తోంది. ఇదిమాఅతిపెద్ద, అతిబోల్డ్ దేశిచైనీస్ ప్రాజెక్ట్. మసాలా, డ్రామా, ప్యూర్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పేలుతోంది. ఇదిఖచ్చితంగా అగ్‌లగాదే! ఈ చిత్రంలో శంకర్‌ఏషాన్‌లాయ్‌కంపోజ్‌చేసినఐకానిక్ ఆంథెమ్ మైనేమ్ ఇజ్‌రాణ్వీర్ చింగ్ సౌండ్‌ట్రాక్‌కూడా ఉంది. అరిజీత్‌సింగ్‌వాయిసెస్, లెజెండరీగుల్జార్ సాహెబ్ లిరిక్స్, ఇప్పుడుసాయి అభ్యంకర్ రీవర్షన్‌తో, ఇప్పటికే ప్రతిచోటాఎయిర్‌వేవ్స్‌లో తాకుతోంది. నిజమైన అర్థంలో, చింగ్స్ దేశి చైనీస్ యొక్క ఏజెంట్ చింగ్ దాడి అగ్‌లగాదే చేయడానికి సిద్ధంగా ఉంది.



## దీపావళి సందర్భంగా
## ప్రభాస్ హనుకాన్సెప్ట్ పోస్టర్ రిలీజ్



రెబెల్‌స్టార్ ప్రభాస్, క్రియేటివ్ డైరెక్టర్ హను రాఘవపూడి, మైత్రి మూవీ మేకర్స్, టిసిరీస్ ప్రజెంట్స్ పాన్ ఇండియాప్రాజెక్ట్ ప్రభాస్ హను కాన్సెప్ట్‌పోస్టర్‌దీపావళి సందర్భంగా రిలీజ్, డీక్రిప్షన్ అక్టోబర్ 22న ప్రారంభం వరుస బ్లాక్‌బస్టర్‌లైన సలార్, కల్కి 2898 ఎడిచిత్రాలతో ఫుల్‌స్వింగ్‌లో ఉన్న రెబెల్‌స్టార్ ప్రభాస్ ప్రస్తుతం క్రియేటివ్ డైరెక్టర్ హను రాఘవపూడిదర్శకత్వంలో బిగ్గెస్ట్ పాన్‌ఇండియా వెంచర్‌లో నటిస్తున్నారు.

ప్రఖ్యాత పాన్ ఇండియా నిర్మాణసంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. టిసిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్‌కుమార్ సమర్పిస్తున్నారు. దీపావళి శుభ సందర్భంగా ఈచిత్రం కాన్సెప్ట్ పోస్టర్ విడుదలైంది. మ్యాసీవ్ రైఫిల్స్ ఒకక్లస్టర్‌లో అమర్చబడి, కొన్ని యాంగిల్స్ నిటారుగా, కాల్పులు జరుపుతూ, యుద్ధవాతావరణాన్ని చూపించాయి.

ఒంటరి బెటాలియన్‌లాగా నిలబడిఉన్నప్రభాస్‌సిల్హౌట్ అదిరిపోయింది. అతను పద్మవ్యూహాన్ని జయించిన పార్థుడు"అని పోస్టర్ పై రాసి వుండటం మహాభారతంలోని అర్జునుడిని పొయెటిక్ గా ప్రజెంట్ చేస్తోంది. ఈ హైస్టేక్స్ వార్ డ్రామాలో ప్రభాస్‌తోపాటు అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద, భాను చందర్ లాంటి వెటరన్ యాక్టర్స్ పవర్ ఫుల్ పాత్రల్లో నటిస్తున్నారు. ప్రభాస్ సరసన ఇమాన్వి మహిళా కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రం ప్రభాస్, హను రాఘవపూడి, మైత్రి మూవీ మేకర్స్ ఫస్ట్ కొలాబరేషన్. ఈ త్రయం పరిశ్రమ అంతటా మ్యసీవ్ బజ్‌ను సృష్టిస్తుంది. ఆసక్తిని మరింత పెంచుతూ చిత్రబృందం అనే లైన్‌తో ఓ పెద్ద అప్‌డేట్ రాబోతోందని ఎక్సయిట్ చేసింది. అంటే, అక్టోబర్ 23న ప్రభాస్ పుట్టినరోజు కంటే ఒక రోజు ముందే ఒక సిగ్నిఫికెంట్ రివీల్ ఉండబోతోంది. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. సినిమాటోగ్రఫీని సుదీప్‌చటర్జీ నిర్వహిస్తుండగా, సంగీతాన్ని విషాల్ చంద్రశేఖర్ అందిస్తున్నారు. ప్రొడక్షన్‌డిజైన్‌అనిల్‌విలాస్ జాధవ్ చేపట్టగా, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్. నవీన్ ఎర్నేని, వై. రవి శంకర్ ఈ ప్రాజెక్ట్‌ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. అద్భుతమైన విజన్, అత్యుత్తమ టెక్నికల్ టీం, ప్రముఖ నిర్మాణ సంస్థల మద్దతు, ఇంతకుముందు ఎప్పుడూ చూడని అవతార్‌లో నటిస్తున్న స్టార్ హీరో ప్రభాస్,, ఇవన్నీ కలగలిపి సినిమా థియేటర్లలో బిగ్గెస్ట్ సినిమాటిక్ ఈవెంట్‌గా నిలవబోతోంది. తారాగణం: ప్రభాస్, ఇమాన్వి, మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, జయప్రద, భానుచందర్ .సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: హను రాఘవపూడి బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్.

## 'రోలుగుంట సూరి' ఫస్ట్ లుక్ ఆవిష్కరణ



నటకిరీటి రాజేంద్రప్రసాద్ చేతులమీదుగా విలేజ్ బ్యాక్ డ్రాప్‌లోరూపొందుతున్న రియలిస్టిక్ ఎమోషనల 'డ్రామా'రోలుగుంటసూరి'ఫస్ట్ లుక్‌పోస్టర్‌ను ప్రముఖ నటుడు నటకిరీటి రాజేంద్రప్రసాద్ ఘనంగా ఆవిష్కరి ంచారు. అనిల్ కుమార్ పల్లా దర్శకత్వంలో నాగార్జున పల్లా, ఆధ్యారెడ్డి, భావన..లిపిహీరో హీరోయిన్లుగా తపస్వీ ఆర్ట్‌క్రియేషన్స్ బ్యానర్‌పై సౌమ్య చాందిని పల్లా నిర్మిస్తున్నారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం రాజేంద్రప్రసాద్‌మాట్లాడుతూ ఇలాంటి సినిమాలు సైలెంట్‌గా వచ్చి పెద్ద సంచలనం సృష్టిస్తాయి. దర్శకుడు అనిల్ కుమార్ పల్లా హృదయాన్ని తాకే సబ్జెక్ట్‌ని చాలా అద్భుతంగా తెరపైకి తీసుకొస్తున్నారు. ఫస్ట్ లుక్ చాలా ఇంప్రెస్ చేసింది. సినిమా కూడా అలాగే అద్భుతంగా ఉండబోతోందనే నమ్మకం ఉంది, చిత్రయూనిట్‌కు అభినందనలు" అని అన్నారు. దర్శకుడు అనిల్ కుమార్‌పల్లా మాట్లాడుతూ, మా సినిమా ఫస్ట్ లుక్‌నుఆవిష్కరించిన నటకిరీటి రాజేంద్రప్రసాద్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆయన అభినందనలు మాకు మరింత నమ్మకం, ఉత్సాహం ఇచ్చాయి. అదేఉత్సాహంతోసినిమాను మరింతాఅద్భుతంగా చిత్రించి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేలా కృషి చేస్తున్నాం" అని తెలిపారు. నిర్మాత సౌమ్యచాందినిపల్లా మాట్లాడుతూ, 'రోలుగుంటసూరి'ఒక రియలిస్టిక్ విలేజ్ డ్రామా. భావోద్వేగాలతో, జీవిత సత్యాలతో మిళితమైన ఈ కథ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. మా టీమ్‌లో ప్రతి ఒక్కరు అద్భుతంగా తమ ప్రతిభను చూపుతున్నారు. ఈ సినిమా తెలుగు సినీ చరిత్రలో నిలిచిపోయేలా అవుతుందనే నమ్మకం మాకు ఉంది, అని తెలిపారు. ఇలాంటి సినిమాలు గ్రామీణ జీవన శైలిని, భావోద్వేగాలను నిజ జీవితానికి దగ్గరగా చూపిస్తాయని యూనిట్ సభ్యులు తెలిపారు. రోలుగుంట సూరిప్రేక్షకుల హృదయాల్లో సుస్థిరమైన స్థానంసంపాదిస్తుందనేనమ్మకం వ్యక్తం చేశారు. సాంకేతిక విభాగం: నటీనటులు: నాగార్జున పల్లా , ఆధ్యారెడ్డి, భావన నీలిపి, బ్రహ్మానందరెడ్డి, సత్యనారాయణ, ఆయుషా, జ్యోతి, మహర్షి రమణ, ముకుందం శ్రీనునిర్మాత: సౌమ్య చాందిని పల్లా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: ఊరికూటి తాతారావు, పల్లా సత్యనారాయణ, దర్శకుడు: అనిల్ కుమార్ పల్లా, సంగీతం: సుభాష్ ఆనంద్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్: సందీప్ చక్రవర్తి. ఎడిటింగ్: ఆవుల వెంకటేష్ కథ, డైలాగ్స్: మహ్మద్ సాయి ఫైట్స్: వాసు ఆర్ట్ డైరెక్టర్: రమేష్ కోడైరెక్టర్: సుభాష్ రెడ్డి పబ్లిసిటీ డిజైన్: ఇమేజ్ 7 అడ్వర్టైజింగ్‌పీఆర్వో: దయ్యాల అశోక్ ,కడలి రాంబాబు.

## 'కాగితం పడవలు' బ్యూటిఫుల్ గ్లింప్స్ రిలీజ్



ఎంజీఆర్ తుకారాం దర్శకత్వంలో తెరకెక్కుతున్న బ్యూటిఫుల్ లవ్ స్టోరీ కాగితం పడవలు. ఎస్ఎల్ఎన్ సినీ క్రియేషన్స్, ప్రణధి క్రియేషన్స్, నవ నారాయణ సినీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కీర్తన నరేష్ గి. ళి. ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప నిర్మిస్తున్నారు. మేకర్స్ తాజాగా రిలీజ్ చేసిన గ్లింప్స్ హార్ట్ టచ్చింగ్ గా ఉంది. డైలాగ్స్ ప్రేమకథలోని డెప్త్ ని తెలియజేస్తున్నాయి. తీరంలో ఓ జంట ప్రేమగా మాట్లాడుకోవడం, విజువల్స్, నేపథ్య సంగీతం అన్నీ అద్భుతంగా వున్నాయి. గ్లింప్స్ చాలా క్యూరియాసిటీ పెంచింది. దర్శకుడు ఎంజీఆర్ తుకారాం లవ్లీ ఎమోషన్స్, హృదయాన్ని తాకే కథ, అందమైన విజువల్స్ తో ఈ చిత్రాన్ని మలిచినట్లు గ్లింప్స్ చూస్తే అర్థమౌతోంది. ఈ చిత్రానికి .నౌఫల్ రాజామ్యూజిక్ అందిస్తున్నారు. రుద్రసాయి జానా డీవోపీగా పని చేస్తున్నారు జెస్విన్ ప్రభు ఎడిటర్. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎం.హిమ బిందు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. రచన దర్శకత్వం: ఎంజీఆర్ తుకారాంనిర్మాతలు: కీర్తన నరేష్, ,ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప సంగీతం : తిళీ.నౌఫల్ రాజాడీవోపీ: రుద్రసాయిఎడిటర్: జెస్విన్ ప్రభు కాస్ట్యూమ్స్: కిరణ్ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎం.హిమ బిందుసాహిత్యం: రెహమాన్‌పీఆర్వో: తేజస్వి సజ్జా.

## చార్మింగ్ స్టార్ శర్వా,అభిలాష్ రెడ్డి
## 'బైకర్ రగ్డ్' ఫస్ట్‌లుక్



చార్మింగ్ స్టార్ శర్వా, అభిలాష్ రెడ్డి, గీజు క్రియేషన్స్ 'బైకర్' రగ్డ్ స్పోర్టీ ఫస్ట్ లుక్ రిలీజ్

చార్మింగ్ స్టార్ శర్వా తన 36వచిత్రంశర్వా36లో మోటార్ సైకిల్ రేసర్ పాత్రను పోషిస్తున్నారు. అభిలాష్‌రెడ్డి దర్శకత్వంలో గీజుక్రియేషన్స్ ప్రతిష్టాత్మకబ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ దాదాపు పూర్తయ్యే దశలోఉంది. దీపావళి సందర్భంగా నిర్మాతలు ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ సినిమాకి 'బైకర్' అనే పర్ఫెక్ట్ టైటిల్‌ను లాక్ చేశారు, ఇదిసినిమా నేపథ్యాన్ని సూచిస్తుంది. శర్వా ఇంటెన్స్ బైకర్ డ్రెస్ లో స్పోర్ట్స్ బైక్‌పై కనిపించడం అదిరిపోయింది. తనలుక్‌సినిమా యాక్షన్‌ప్యాక్డ్ పల్స్ ప్రజెంట్ చేస్తోంది. బోల్డ్ రెడ్ టైటిల్ లోగో ఆకట్టుకుంది. 1990, 2000ల బ్యాక్ డ్రాప్ లో ఈ చిత్రం, రేసింగ్ డ్రీమ్స్, ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామాగా ఉండబోతుంది. శర్వాసరసన మాళవిక నాయర్ కథానాయికగా నటిస్తుండగా, బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జె యువరాజ్ సినిమాటోగ్రఫీని, జిబ్రాన్ సంగీతం సమకూరుస్తున్నారు, అనిల్ కుమార్ పి ఎడిటింగ్, రాజీవన్ ప్రొడక్షన్ డిజైనర్. ఎన్ సందీప్ ఎగ్జిక్యూటివ్‌నిర్మాతగా వ్యవహరిస్తుండగా, ఎపన్నీర్‌సెల్వం ఆర్ట్‌డైరెక్టర్. బైకర్‌యాక్షన్, ఎమోషన్, నోస్టాల్జియాతోకూడిన గ్రిప్పింగ్ రైడ్‌గా ఉంటుంది. తారాగణం:చార్మింగ్‌స్టార్‌శర్వా, మాళవికనాయర్, బ్రహ్మాజీ, అతుల్‌కులకర్ణి ,సాంకేతిక బృందం:రచన, దర్శకత్వం: అభిలాష్ రెడ్డి, నిర్మాతలు: వంశీప్రమోద్‌సమర్పణ: విక్రమ్‌బ్యానర్: యువి క్రియేషన్స్, సంగీతం: జిబ్రాన్‌డిఓపి: జె యువరాజ్ ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్‌ఎడిటర్: అనిల్ కుమార్ పిఆర్ట్ డైరెక్టర్: ఎపనీర్ సెల్వం, పీఆర్వో: వంశీశేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.


## ఆకట్టుకుంటున్న 'అనగనగ ఒక రోజు'



సంక్రాంతికి వినోదాల విందుని హామీ ఇస్తున్న ప్రోమోత్వరలో 'అనగనగా ఒక రాజు' మొదటి గీతం విడుదల తనదైన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి, మరో ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా ఈ చిత్రం నుండి దీపావళి ప్రత్యేక ప్రోమో విడుదలైంది. నవ్వుల టపాసులను తలపిస్తున్న ఈ ప్రోమో, సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 2026 సంక్రాంతికి ప్రేక్షకులకు నవ్వులతో నిండిన అసలైన పండుగకు హామీ ఇచ్చేలా ఈ ప్రోమో ఉంది. నవీన్ యొక్క అద్భుతమైన హాస్య చతురత, అప్రయత్నమైన ఆకర్షణ ప్రతి ఫ్రేమ్ లో ప్రకాశించింది. తెరపై నవీన్ ఉత్సాహంగా కనిపించిన తీరు కట్టిపడేసింది. ఈ దీపావళి ప్రోమో వినోదాల విందులా ఉంది. నవీన్ పొలిశెట్టి శైలి హాస్యాన్ని ప్రేక్షకులు ఎందుకు అంతలా ఇష్టపడతారో ఈ ప్రోమో మరోసారి గుర్తుచేసింది. రెండు నిమిషాల ఇరవై ఎనిమిది సెకన్ల నిడివితో రూపొందిన ఈ దీపావళి ప్రోమో, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. అతి కొద్దిమంది మాత్రమే నిమిషంలో ఇంతటి వినోదాన్ని పంచగలరు. అభిమానులు దీనిని ఒక నవ్వుల అల్లరి, వినోదాల విందు, ..అసలైన పండుగ సినిమా.. అని పిలుస్తున్నారు. హాస్యం, తాజాదనంతో నిండి, ప్రేక్షకులను మెప్పించే కథలను ఎంచుకోవడంలో నవీన్ మరోసారి తన నైపుణ్యాన్ని నిరూపించుకున్నారు. ప్రేక్షకుల ఉత్సాహాన్ని మరింత పెంచుతూ.. ఈ భారీ అంచనాలున్న చిత్రం నుండి మొదటి గీతం త్వరలో విడుదల కానుంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య 'అనగనగా ఒక రాజు' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో మారి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. నవీన్ పొలిశెట్టితో కలిసి ఆమె సరికొత్త వినోదాన్ని పంచనున్నారు. మిక్కీ జె మేయర్ సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రానికి, జె యువరాజ్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానున్న .అనగనగా ఒక రాజు.పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన దీపావళి ప్రోమో, ఆ అంచనాలను రెట్టింపు చేసింది. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లలో ఒకటిగా 'అనగనగ ఒక రాజు' చిత్రాన్ని నిలిపింది. సరదాల పండుగ మొదలవుతుంది. దీపావళి ప్రోమో ఆకట్టుకుంది. మొదటి గీతం రాబోతుంది. ..అనగనగా ఒక రాజు ఈ సంక్రాంతిని గుర్తుండిపోయేలా చేయడానికి సిద్ధమవుతోంది. చిత్రం: అనగనగా ఒక రాజు తారాగణం: నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి ఛాయాగ్రహణం: జె. యువరాజ్, సంగీతం: మిక్కీ జె. మేయర్ దర్శకత్వం: మారి నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాణ సంస్థలు: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సమర్పణ: శ్రీకర స్టూడియోస్‌పీఆర్ఓ: లక్ష్మీవేణుగోపాల్ .

## రష్మికమందన్న,రవీంద్రపుల్లె
### డైరెక్టర్‌గా అరంగేట్రం చేస్తున్న చిత్రం 'మైసా'

రష్మిక మందన్న, రవీంద్ర పుల్లె, అన్‌ఫార్ములా ఫిల్మ్స్ పాన్ ఇండియా ఫిల్మ్ నేషనల్ క్రష్‌రష్మిక మందన్న రవీంద్ర పుల్లె డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్న మైసా అనే పవర్‌ఫుల్, ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తోరాబోతున్నారు. ఈచిత్రం ఇప్పటికే ఆసక్తికరమైన టైటిల్, అద్భుతమైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో బజ్‌ను సృష్టించింది. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ మైసాను భారీ బడ్జెట్‌తో పాన్‌ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దీపావళి సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. రష్మిక ఇంటెన్స్ లుక్‌లో కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. త్వరలో గ్లింప్స్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. మైసా గోండ్ తెగల బ్యాక్ డ్రాప్ లో హైఆక్టేన్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోంది. రష్మిక మందన్న ఇంతకుముందు ఎప్పుడూ చూడని ఇంటెన్స్ అవతార్ లో కనిపిస్తుంది. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్‌మ్యూజిక్ అందిస్తున్నారు. సూర్య రెట్రోసినిమాకిపని చేసిన శ్రేయాస్‌పికృష్ణ డీవోపీగా పనిచేస్తున్నారు. యాక్షన్ నికల్కి2898 ఏ డీఫేమ్ ఆండి లాంగ్ డిజైన్ చేస్తున్నారు. తారాగణం: రష్మిక మందన్న సాంకేతిక నిబృంది: రచన, దర్శకత్వం: రవీంద్ర పుల్లె నిర్మాతలు:అన్‌ఫార్ములా ఫిల్మ్స్, మ్యూజిక్:జేక్స్ బిజోయ్‌డీవోపీ: శ్రేయాస్ పి కృష్ణస్టంట్స్: ఆండీ లాంగ్‌డిఓపి: వంశీశేఖర్ డిజిటల్:హాస్టాగ్ మీడియా



భాయి దూజ్ లాగానే భగినీ హస్త భోజనం అనే సంప్రదాయం సోదరులు మరియు సోదరీమణుల మధ్య బంధాన్ని మరింతగా పెంచుతుంది. దీనిని ప్రధానంగా తెలుగు సమాజం ఆచరిస్తుంది. సోదరులు తమ సోదరీమణుల చేతుల నుండి తినే ఈ ఆచారం పరస్పర ప్రేమ, గౌరవం మరియు రక్షణను సూచిస్తుంది. సోదరీమణులు తమ సోదరులను పూజిస్తారు, తిలకం వేస్తారు మరియు వారి శ్రేయస్సు మరియు విజయం కోసం ప్రార్థనలు చేస్తారు. తమ సోదరులకు ఆహారం పెట్టడం ద్వారా, సోదరీమణులు ఆశీర్వాదాలు మరియు దీర్ఘాయువును ప్రసాదిస్తారు. ప్రతిగా, సోదరులు తమ సోదరీమణులకు బహుమతులు అందజేస్తారు, కృతజ్ఞత మరియు ఆప్యాయతను వ్యక్తం చేస్తారు. ఈ మార్పిడి కుటుంబ సంబంధాలను బలపరుస్తుంది, ఐక్యత మరియు ఐక్యత యొక్క భావాన్ని పెంపొందిస్తుంది. తెలుగు సమాజంలో, భగినీ హస్త భోజనం అనేది సోదరులు మరియు సోదరీమణుల మధ్య పవిత్ర బంధాన్ని బలోపేతం చేసే గౌరవనీయమైన సంప్ర



# భగినీ హస్త భోజనం

దాయం. భాయ్ దూజ్ రోజున ఆచరించే ఈ ఆచారం తోబుట్టువుల మధ్య లోతైన అనురాగం మరియు పరస్పర గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది. సోదరీమణులు తమ సోదరులను పూజిస్తారు, తిలకం వేస్తారు మరియు వారి శ్రేయస్సు మరియు దీర్ఘాయువు కోసం ప్రార్థనలు చేస్తారు, సోదరులు తమ సోదరీమణుల ఆశీర్వాదాలను కోరుకుంటారు. తమ సొంత చేతులతో తమ సోదరులకు ఆహారం పెట్టడం ద్వారా, సోదరీమణులు ప్రతీకాత్మకంగా వారిని పెంచి పోషిస్తారు మరియు రక్షిస్తారు. ఈ పరస్పర మార్పిడి కుటుంబ సంబంధాలను బలపరుస్తుంది, ఐక్యత మరియు కలిసికట్టుగా ఉంటుంది. భగినీ హస్త భోజనం తన సోదరి శ్రేయస్సును కాపాడతానని సోదరుడు ఇచ్చిన వాగ్దానాన్ని కూడా సూచిస్తుంది. ఈ ప్రతిష్టాత్మకమైన ఆచారం తెలుగు సంస్కృతికి మూలస్తంభం, తోబుట్టువుల సామరస్యం, విధేయత మరియు జీవితకాల సంబంధాన్ని నిర్ధారిస్తాయి. భగినీ హస్త భోజనం ఆచారాలు సోదరుడు తన సోదరి ఇంటికి వచ్చినప్పుడు, అక్కడ అతనికి సాదర స్వాగతం లభిస్తుంది. సోదరి తన ఆశీర్వాదం మరియు రక్షణను సూచిస్తూ అతని నుదిటిపై తిలకం (సింధ్ర గుర్తు) ఉంచు తుంది. తరువాత ఆమె తన సోదరుడి ముందు వెలిగించిన దీపాన్ని ఊపుతూ హారతి ఇస్తుంది. సోదరి ఒక ప్రత్యేక భోజనం తయారు చేస్తుంది, తరచుగా సాంప్రదాయ తెలుగు వంటకాలు, ఆమె తన చేతులతో తన సోదరుడికి వడ్డిస్తుంది. ఈ తినిపించే చర్య పవిత్రంగా పరిగణించబడుతుంది, ఇది సోదరి పెంపకం మరియు సంరక్షణను సూచిస్తుంది. సోదరుడు, తన సోదరికి బహుమతులు అందజేస్తాడు, ఇది అతని కృతజ్ఞత మరియు ఆప్యాయతకు ప్రతీక. ఈ పరస్పర మార్పిడి వారి భావోద్వేగ సంబంధాన్ని బలపరుస్తుంది. ఈ ఆచారం సోదరుడు తన సోదరి ఆశీర్వాదం కోరుతూ, గౌరవ చిహ్నంగా ఆమె పాదాలను తాకడంతో ముగుస్తుంది. సోదరి తన సోదరుడి శ్రేయస్సు, ఆనందం మరియు దీర్ఘాయువు కోసం ప్రార్థిస్తూ ఆశీర్వదిస్తుంది. భగినీ హస్త భోజనం ఆనందకరమైన కుటుంబ సమావేశంలో ముగుస్తుంది, తోబుట్టువుల బంధాన్ని బలోపేతం చేస్తుంది మరియు కుటుంబ సభ్యులలో ఐక్యతను పెంపొందిస్తుంది. ఈ ప్రతిష్టాత్మకమైన సంప్రదాయం తోబుట్టువుల ప్రేమ మరియు పరస్పర మద్దతు యొక్క శాశ్వత శక్తికి నిదర్శనం. □

# జపాన్‌లో కొత్తచరిత్ర సృష్టించిన సనా తకాయిచి

**జపాన్ రాజకీయ చరిత్రలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. దేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా కన్జర్వేటివ్ నేత సనా తకాయిచి (64) ఎన్నికై చరిత్ర సృష్టించారు. పార్లమెంట్ దిగువ సభలో జరిగిన ఎన్నికల్లో ఆమె విజయం సాధించారు. గత నెలలో ఎన్నికల్లో ఓటమికి బాధ్యత వహిస్తూ షిగెరు ఇషిబా రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది.**

పార్లమెంటులోని 465 స్థానాలున్న దిగువ సభలో జరిగిన ఓటింగ్‌లో సనా తకాయిచికి 237 ఓట్లు లభించాయి. దీంతో ఆమె మెజారిటీ మార్కును సునాయాసంగా దాటారు. ఎగువ సభ ఆమోదం కూడా పొందిన తర్వాత, ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో జపాన్ ఒకటి. అక్కడి రాజకీయాల్లో మాత్రం మహిళల పాత్ర చాలా తక్కువ లింగ సమానత్వంలో ప్రపంచవ్యాప్తంగా ఆ దేశ ర్యాంకు ఏకంగా 100కు పైమాటే! అలాంటి దేశ పగ్గాలను అందుకున్నారు సనై తాకాయించి. సనై పుట్టింది జపాన్‌లోని నారాలో. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో డిగ్రీ చేశారు. మోటార్ సైకిళ్లంటే ప్రాణం. హెవీ మెటల్ డ్రమ్మర్ కూడా. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని కుటుంబం. అయినా అకస్మాత్తుగా రాజకీయాల మీద ఆసక్తి పెంచుకుని, పబ్లిక్ సర్వీస్‌లో కోర్సు నీ చేశారు. 1993లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన సనై.. ఎకనామిక్ సెక్యూరిటీ మినిస్టర్ సహా ఎన్నో కీలక పదవులను చేపట్టారు. బ్రిటన్ మాజీ ప్రధాని ఐరన్ లేడీగా పేరొందిన మార్గరెట్ థాచర్ ఆమెకు ఆదర్శం. ఆమెలాగే సనైది కూడా దృఢమైన నాయకత్వశైలి. పైగా సంప్రదాయవాది. జాతీయ రక్షణ విషయంలో కఠిన వైఖరి తప్పనిసరి అంటారు. అందుకే సనైనీ ‘ఐరన్ లేడీ 2.0గా పిలుస్తుంటారు. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు ఎల్డీపీ ఎన్నికల్లో సనై.. వ్యవసాయశాఖ మంత్రి షింజిరో కోయిజుమిని ఓడించారు. అలా జరిగితే ఆ దేశ తొలి మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టిస్తారు సనై. ఈమె ఎంపికతో రాజకీయాల్లో ఆసక్తి పెరుగుతుందన్న ఆశ వారిలో వ్యక్తమవుతోంది. అయితే ఈమె సంప్రదాయ భావాలకు మహిళల్లో వ్యతిరేకత ఉంది. దీనికితోడు రాజకీయ అనిశ్చితి, ద్రవ్యోల్బణం, అమెరికా సుంకాలు, వలసలు వంటి ఎన్నో సవాళ్లు ఆమె ముందున్నాయి. వీట నాయికగా సమర్థంగా పరిష్క రిస్తూ... రాజకీయాల్లో మహిళా ప్రాధాన్యం పెంచుతానంటున్నారు 64ఏళ్ల సనై తకాయిచి. చక్రవర్తిని కలిసిన అనంతరం ఆమె అధికారికంగా బాధ్యతలు చేపడతారు. చైనా విధానాలపై తీవ్ర విమర్శలు చేసే వ్యక్తిగా గుర్తింపు పొందిన తకాయిచి, గతంలో హెవీ మెటల్ డ్రమ్మర్‌గా కూడా పనిచేశారు. అక్టోబర్ 4న అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్‌డీపీ) అధ్యక్షురాలిగా ఆమె ఎన్నిక య్యారు. అయితే, ఆమె కన్జర్వేటివ్ భావాలు, పార్టీలోని నిధుల కుంభకోణం కారణంగా పాత మిత్రపక్షమైన కొమెయిటో పార్టీ సంకీర్ణం నుంచి వైదొలిగింది. ఈ పరిణామంతో ఎల్‌డీపీ.. సంస్కరణవాద, మితవాద పార్టీ అయిన జపాన్ ఇన్నోవేషన్ పార్టీ (జేఐపీ)తో సోమవారం సాయంత్రం కొత్త పొత్తు ఒప్పందం కుదుర్చుకుంది.

ఈ సందర్భంగా తకాయిచి మాట్లాడుతూ "జపాన్ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తానని, భావి తరాలకు బాధ్యత వహించే దేశంగా జపాన్‌ను తీర్చిదిద్దుతా" అని హామీ ఇచ్చారు. ఆమె సొంత పట్టణమైన



నారాలో ఒక విశ్రాంత ఉద్యోగి మాట్లాడుతూ "ఆమె మహిళ అయినా చాలా గట్టి మనస్తత్వం ఉన్న వ్యక్తి. ఏది ఒప్పో, ఏది తప్పో స్పష్టంగా చెప్పగలరు" అని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. సవాళ్లను అధిగమించి, దేశాన్ని ప్రగతి దిశగా నడిపిస్తారోనన్న ఉత్కంఠే అందరిలోనూ ఉంది. □

# అపురూప వస్త్రాభరణం !



గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌ను చుట్టేసిన వస్త్ర వైభవం.ప్రకృతిలో దృశ్య సౌందర్యానికి ఎంత పేరు ఉందో, బాహ్య సౌందర్యానికి అంతే ఆకర్షణ ఉంటుంది. అతి లోక సౌందర్యానికైనా, అతివల అంద చందాలకయినా అందం, ఆభరణం, అలంకరణలకు పెట్టింది పేరు. కానీ వినీ ఎరుగని అద్భుత విలాసాలకు ఫ్యాషన్ ప్రపంచంలో దుబాయ్‌కి ప్రత్యేకస్థానముంది. ఈసారి ప్రపంచంలోనే అత్యంత బరువైన బంగారు 10.5 కిలోల బరువుతో ఉండి, డ్రెస్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకుంది. దీని విలువ సుమారు 10.88 లక్షల డాలర్లు, అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 9.5 కోట్లన్న మాట. సౌదీ అరేబియాకు చెందిన ప్రముఖ ఆభరణాల సంస్థ ‘అల్ రోమైజాన్ గోల్డ్’ ఈ అద్భుతమైన వస్త్రాన్ని తయారు చేసింది. పూర్తిగా 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారంతో రూపొందించిన ఈ డ్రెస్టో అత్యంత విలువైన వజ్రాలు, కెంపులు, పచ్చలు, రత్నాలను పొదిగారు. మధ్యప్రాచ్య కళానైపుణ్యం ఉట్టిపడేలా, అందం, సాధికారతకు ప్రతీకలుగా నిలిచే డిజైన్లతో దీనిని అలంకరించారు. ఈ డ్రెస్ ధరిస్తే కేవలం కళాఖండమే మన ముందు సాక్షాత్కరించినట్లనిపిస్తుంది. ఈ బంగారు వస్త్రపు వన్నె చిన్నెలను గమనిస్తే నాలుగు భాగాలుగా వర్ణించు కోవచ్చు.. ఇందులో 398 గ్రాముల బరువున్న బంగారు కిరీటం (టియారా), ఏకంగా 8,810,60 గ్రాముల బరువున్న నెక్లెస్, 134.1 గ్రాముల చెవిపోగులు, 738.5 గ్రాముల బరువున్న "హియార్’ అని నడుము ఆభరణం ఉన్నాయి. ఇటీవల షార్జాలో జరిగిన 56వ మిడిల్ ఈస్ట్ వాచ్ అండ్ జ్యువెలరీ షోలో దీనిని ప్రదర్శనకు ఉంచారు. ఈ ప్రదర్శనలోనే గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారులు దీనిని అధికారికంగా గుర్తించారు. ఫ్యాషన్, ఆభరణాల తయారీ రంగాలను ఏకం చేసి, ధరించ గలిగే కళను ప్రపంచానికి పరిచయం చేయాలన్న లక్ష్యంతోనే ఈ డ్రెస్సు రూపొందించినట్లు తయారీ దారులు వెల్లడించారు. ఈ అపురూప వస్త్రాన్ని కేవలం ఆభరణాభిలాషుల కోసమే. భవిష్యత్తులో యూరప్, ఆసియాలోని పలు ముఖ్య నగరాల్లో జరిగే ఫ్యాషన్, జ్యువెలరీ ప్రదర్శనల్లో దీనిని ప్రదర్శించనున్నట్లు తయారీ దారులు తెలిపారు. □

# పండుగ కానుకలు





మనకెన్ని పండగలైనా ఉండనివ్వండి. దీపావళి మాత్రం ప్రత్యేకం కదూ ప్రతి ఇల్లూ దీపాల వెలుగులో కళకళలడుపోతుంది ఇక చిన్నా పెద్దా అంతాకలిసి చేసే సందడే వేరు. అసలు .షాపింగ్‌తో ఆనందం మొదలయ్యేది అక్కణ్నుంచే మరి. ప్రతి పండగకీ స్నేహితులు, బంధువులతో మిఠాయిలు పంచుకోవడం మామూలే! కానీ దీపావళికి మాత్రం నోరు తీపి చేసుకోవడమే కాదు.. బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం రివాజుగా వస్తోంది. అందుకే పండగకి ముందు నుంచే ఎవరికి ఏమిద్దాం అని సతమతమవుతాం కానీ.. ఈ హడావుడి మన మనసుని తేలికపరుస్తుంది. అదెలా అంటే షాపింగ్‌లో ఉన్న మహత్తే ఇది. మనసు పడే ఒత్తిడి, బాధ అంతటినీ తుడిచేయగలదు. ఎన్నో అధ్యయనాలూ చెబుతున్న మాటిది. బాధ, ఒత్తిడి ఎప్పుడు కలుగుతాయి. మని చేతిలో ఏదీ లేదు. అన్నుకున్నట్లుగా జరట్లేదు అనుకున్నప్పుడే కదా! షాపింగ్ అంటేకలర్, మోడల్, ఖరీదు.. ఒకటా రెండా ఎన్నెన్ని చూసుకోవాలి? అన్నింటినీ దాటి చివరగా ఒకటి ఎంచుకుంటాం చూడండి. అప్పుడు కలగే సంతృప్తి మాటల్లోన చెప్పతరమా? ఈ షాపులోదొరుకుతుందేమో.. అక్కడ మన కళ్లను కట్టిపడేసేది కనిపిస్తుందేమో అన్న ఎదురుచూపు, ఆతృత.. సంతోషాన్నిచ్చే హార్మోన్లను విడుదల చేస్తాయి. పైగా ఆ క్లాత్, ఈ మెటల్ అంటూ వెతికేక్రమంలో వేరే ఆలోచనలే దరిచేరవు. ఇక మీరెక్కణ్నుంచి వచ్చారు. మీకా బంధువులకా? పాప వయసెంత అంటూ కొత్తవాళ్లతో మాటలు కలిపేస్తామా.. ఈ సరికొత్త పరిచయాలూ మరింత ఉత్సాహాన్ని నింపేస్తాయి. ఆన్‌లైన్‌నా ఆఫ్‌లైననైనా.. డిస్కౌంట్ కోసం పక్కాగా చేస్తాం. ఎంత తగ్గతే అంత ఆదా చేశామన్న ఉత్సాహం ఇదీ థెరపీనే! మన కోసం ఏమైనా కొనుక్కుంటే కొత్త సరదా ఓవైను అది చూశాక ఇతరులు ఎలాంటి ప్రశంసలు ఇస్తారోనన్న ఉత్సాహం. వాటి గురించి వివరిస్తోంటే మాటల్లో ఒకింత గర్వం.. ఇవన్నీ మనసును ఉత్తేజితం చేస్తాయి. ఇక స్నేహితులు, బంధువులకు కొంటోంటే వాళ్లకేమిష్టం అని ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తాం. దానిలో వారిపట్ల మన ప్రేమ, కృతజ్ఞతను జోడిస్తాం. ఎలా ఇవ్వాలి? ఇచ్చాక వాళ్ల స్పందన ఎలా ఉంటుంది. అన్న ఆలోచనలు ఉద్వేగానికి గురిచేస్తాయి. ఇక అందుకున్నవారి కళ్లల్లో కనిపించే ఆనందం.. వారితో బంధానికి మనమిస్తున్న విలువకు గుర్తింపే అది ఆత్మసంతృప్తినీ కలిగిస్తుంది. ఇంటి కోసం కొన్నా.. అది చిన్నదే అయినా నా మార్పూ కొత్త ఆశలకు దారితీస్తుంది. దీపావళి అంటేనే చెడును దూరం చేస్తూ మంచికీ ఆనందానికి పలికే ఆహ్వానం అందుకే వాటిని స్వాగతిస్తూ సరదాగా షాపింగ్ చేసేయండి.

**ఇంతకీ ఏం ఇస్తున్నారు.......**

ఫ్యాషన్ అంటే ఇష్టపడేవారికి దుస్తులు, స్టేట్‌మెంట్ నగలు ఇవ్వొచ్చు. మొక్కలంటే ఇష్టపడేవారికి వాజ్‌లే కాదు.. ప్లాంట్ యాక్సెసరీలూ ఉత్తమ ఎంపికే! ఇవైతే హోమ్ డెకార్‌గానూ పనికొస్తాయి. దీపావళి వేళ కదా..సరికొత్తవి ఇవ్వండి. సెలబిలిటీని ప్రోత్సహిస్తూ మెటల్,రాక్ దియాలు, ఇయా బౌల్స్, కుందన్,రంగోలీ దియా, స్టిక్కర్లనీ ఇవ్వొచ్చు. ఓ వైపు సంప్రదాయానికి విలువిస్తూనే మరోవైపు పర్యావరణానికీ ప్రాధాన్యం ఇచ్చినట్లు అవుతుంది. పండగంటేనే మిఠాయిలు.. అవి లేకుండా ఎలా? సరికొత్త రుచులతో గిఫ్ట్‌ప్యాక్‌లు ఇవ్వొచ్చు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేవారికి షుగర్ ఫ్రీ, నట్స్‌తో మిల్లెట్స్‌తో చేసిన రుచులు ఉండేనే ఉన్నాయి. ఏమేం ఉండాలన్నవి మనమే ఎంచుకునే వీలు కల్పిస్తున్నాయి కొన్ని సంస్థలు. □

# ప్రతి ఇంటా ఓ దుర్గ !

**దేశంలో ఆడపిల్లల పై జరుగుతోన్న ఆకృత్యాలు..** ఆమె ఆత్మరక్షణ విద్య నేర్చుకోవలసిన అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి. ఈ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసింది. నవరాత్రులు మొదలుకుని ప్రతి ఇంట్లో ఒక దుర్గ ఉండాలంటూ ‘హర్ ఘర్ దురదగ అభియాన్’ కార్యక్రమం ప్రారంభించింది. శక్తికి ప్రతీకగా, చెడుపై గెలిచిన దుర్గాదేవి విజయానికి గుర్తుగా జరుపుకొనే దసరా ఉత్సవాలతో వీటిని ప్రారభించారు. ఇందులో భాగంగా ప్రభుత్వరంగ పారిశ్రామిక సంస్థల్లో (ఐటిఐ) చదువుతోన్న విద్యార్థినులకు ఉచితంగా సెల్ఫ్ డిఫెన్స్ తరగతులు నిర్విహిస్తారు. ఏడాది పొడవునా, వారానికి రెండు రోజులు ఈ కార్యనక్రమాలు సాగుతాయి. అంతేకాదు. ఇది విద్యార్థులకోసమే రూపొందించినా ఆత్మరక్షణ విద్య నేర్చుకోవలనుకునే ఏ స్త్రీ అయినా నిరభ్యంతరంగా నేర్చుకోవచ్చు. అని చెబుతున్నారు ఆ రాష్ట్ర మంత్రి. ఈ స్ఫూర్తిని అందుకుని ప్రతి ఇంట్లోనూ చెడుపై పోరాడే ఓ శక్తి తయారవ్వాలని మనమూ కోరుకుందాం. ! □



పిల్లలకి అన్నం తినిపించడం తల్లులకు పెద్ద ప్రహసనమే. రంగూ, రుచీ, వాసన..కారణం ఏదైనా సరే! వారికి నచ్చేవి కొన్నే ఉంటాయి. కానీ, ఇలా వారు ఒకేరకం తింటుంటే మాత్రం శరీరానికి అన్నిరకాల పోషకాలు అందవు. మరి వారు అన్నీ తినాలంటే.. పిల్లలకు సరైన ఆకలి వేయాలన్నా,పెట్టిన పదార్థాలు ఇష్టంగా తినాలన్నా..ముందు వారి శరీరానికి తగినంత శ్రమ ఉండాలి. అప్పుడే వారు సమయానికి తినగలరు. అన్ని రకాల పదార్థాలూ రుచి చూస్తారు.

◆ ఏ కూర వండినా, ఏ వంటకం చేసినా దాని రంగూ, రుచీ, వాసనలతో చిన్నారులను ఆకట్టుకోవచ్చు. చక్కటి అంకరణతో కట్టిపడేయొచ్చు. అందుకే పిల్లల కోసంచేసే

# నచ్చేటట్లు తినిపించాలి..



వంటకాల్ని గార్నిష్ చేయడం మరచిపోవద్దు. సాధారణ ఇడ్లీలకు బదులు మసాలా ఇడ్లీ, క్రంచీ దోశ, కలర్‌ఫుల్ నువ్వుల లడ్డూలు.. ఇలా ఎన్నో ప్రయోగాలు చేయొచ్చు. కొన్నింటిని చూసినప్పుడు ఇష్టపడకపోయినా, రుచితో మెప్పించొచ్చు. వారు మెచ్చనివాటిని పౌడర్‌నో, జ్యూస్‌గానో ఇతర పదార్థాల్లోనో కలిపేయండి కచ్చితంగా తింటారు.

చిన్నారులకు ఆహారంపై ఇష్టం ఏర్పరచాలంటే..వాటితో అనుబంధమూ పెంచాలి. ఆయా పండ్లూ కూరగాయల గురించి కథలుగానో, పాటలుగానో మలచి చెప్పండి. సులువుగా పెరిగే టొమాటో, వంకాయ కొత్తిమీర, మెంతికూర.. వంటి వాటిని వారితో నాటించండి. అవి పెరిగాక కాయలు కోయించి కూరల్లో వాడేలా చూడండి. ఇదంతా వారికి ఎంతో ఆసక్తికరంగా ఉండా క్రమంగా వాటిపై ఇష్టమూ పెరుగతుంది.

◆ పెద్దల ఆహారపుటలవాట్లూ చిన్నారులపై ప్రభావితం చూపుతాయని తెలుసా? మీరేమో ఘుమఘుమలాడేలా మసాలాలూ, జంక్‌ఫుడ్..వంటివి తింటూ మీ పిల్లల్ని మాత్రం ఇవే మంచివి. వీటినే తినాలి అని నియత్రించలేరు. మీరు ఆరోగ్యకరమైన అవాట్లను పాటిస్తే వాళ్లూ మిమ్మల్ని అనుసరిస్తారు. □

# ఆకాశ దీపాలివిగో !



దామెదరాయ నభసి తులాయాం దోలయా సహ! ప్రదీపంతే ప్రయచ్ఛామి నమో నంతాయ వేధసే !! సూర్యుడు తులారాశిలో ఉన్నప్పుడు దామెదరుడైన విష్ణుమూర్తి కోసం ఆకాశదీపాన్ని వెలిగించాలి అని శాస్త్ర వచనం. కార్తిక మాసంలో వైష్ణవాలయాల్లో ఆకాశదీపం ఏర్పాటుచేసే సంప్రదాయం ఉంది. మట్టితోగానీ, లోహంతోగానీ చేసిన చిల్లులు ఉన్న ప్రమిదలో ఆవునెయ్యితో గానీ, నువ్వులనూనెతో గానీ ఆకాశదీపాన్ని వెలిగిస్తారు. దీన్ని ధ్వజస్తంభానికి వేలాడదీస్తారు. దామెదరమావాహయామి, త్రయంబకమావాహయామి’ అని శివకేశవులను ఆహ్వానిస్తూ దీపాన్ని వెలిగిస్తారు. ఈ దీపకాంతులు హరిహరుల తేజస్సును ప్రసరింపజేస్తాయని విశ్వసిస్తారు. కార్తిక మాసంలో ప్రతిరోజు గుడికి వెళ్లి ఆకాశదీపాన్ని దర్శించుకొని, దీపాలు వెలిగించిన వారికి జ్ఞానసంపద కలుగుతుందని స్కాంద పురాణ అంతర్గత´మైన కార్తిక పురాణం చెబుతు న్నది. ఆకాశ మార్గంలో ప్రయాణించే పితృదేవతలకు ఇవి దారి దీపాలుగా వెలుగు నిస్తాయని శాస్త్రం చెబుతోంది. □



ఆధ్యాత్మికం

# అరటిపువ్వు పచ్చడి

అరటికాయ వేపుడూ, కూర, పులుసుల గురించి అందరికీ తెలుసు. ఇంకా అరటిదూటను ఆవపెట్టి కూడా వండుతుంటారు. ఒకసారి అరటిపువ్వుతో పచ్చడి ప్రయత్నించి చూద్దాం. ఒకసారి రుచి చూస్తే మీకూ బాగా నచ్చేస్తుంది. ఇంతకీ దీన్నెలా చేయాలంటే..

**కావలసినవి:** అరటిపువ్వు ఒకటి, ధనియాలు, మినపప్పు, జీలకర్ర, మెంతులు, నువ్వులు టీస్పూన్ చొప్పున, ఎండుమిర్చి పది, చింతపండు చిన్న నిమ్మకాయంత, నూనె తగినంత, ఉప్పు సరిపడా, ఇంగువ కొద్దిగా పోపు కోసం: ఆవాలు, శనగపప్పు, మినపప్పు టీస్పూన్ చొప్పున, ఎండుమిర్చి రెండు, వెల్లుల్లి రెబ్బలు నాలుగు, కరివేపాకు గుప్పెడు, ఇంగువ చిటికెడు



**తయారీ:** అరటిపువ్వును శుభ్రంగా కడిగి ముక్కలు కోసుకోవాలి. పైన చెప్పిన పదార్థాలు లేకుండా నూనె వేయించి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో కొద్దిగా నూనె పోసి ఎండుమిర్చి.. తర్వాత అరటిపువ్వును వేయించాలి. చల్లారిన తర్వాత మెత్తగా మిక్సీ పట్టాలి. కడాయిలో నూనె పోసి.. పోపు కోసం సిద్ధం చేసుకున్న దినుసులను వేసి వేయించి పచ్చడిలో కలపాలి. వేడి వేడి అన్నంలో ఈ పచ్చడి. ఆపైన కాస్త నెయ్యి వేసుకుని తింటే అద్భుతః అనకుండా ఉండలేరు. □

## ఆసియా యూత్ గేమ్స్‌లో..

# కనిష్కకు రజతం, ఖుషీ, అరవింద్ కాంస్యాలు

**న్యూఢిల్లీ:** ఆసియా యూత్ గేమ్స్-2025, భారత్ టీనేజర్లు కురాష్‌లో కనిష్క బిధురి రజతం, అరవింద్, ఖుషీ కాంస్య పతకాలు గెలుచుకున్నారు. దీంతో భారత్ పతకాల సంఖ్య మూడుకు చేరుకుంది. బహ్రెయిన్‌లో జరిగిన ఈ యూత్ గేమ్స్‌లో పద్నాలుగేళ్ల కనిష్క బిధురి, అరవింద్, ఖుషీ అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. బాలికల 52 కిలోల విభాగంలో పోటీ పడుతున్న కనిష్క, ఫైనల్లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన కరిమోవా ముబినాబోను చేతిలో 0-3 తేడాతో ఓడిపోయి రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఆమె అంతకుముందు ఎగ్జిబిషన్ వరల్డ్ బహ్రెయిన్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్‌లో థాయిలాండ్‌కు చెందిన ఖుండీ వారట్చాయను యోన్‌బోష్ చేతిలో ఓడించింది. అలాగే యువ భారత ఆటగాడు ఆధిపత్య ఫామ్‌ను ప్రదర్శించాడు. సెమీఫైనల్లో జలాలోద్దీన్ సెటాయేష్‌పై ఖలోల్ 10-0 తేడాతో విజయం సాధించి టైటిల్ పోరులోకి దూసుకెళ్లాడు. బాలుర 83 కిలోల విభాగంలో క్వార్టర్ ఫైనల్స్‌లో దవ్లాట్‌జోడాపై 10-0 తేడాతో విజయం సాధించి అరవింద్ కాంస్య పతకాన్ని సాధించాడు. సెమీఫైనల్లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన గోలిబోవ్ షోహ్జాహోన్ చేతిలో 0-10 తేడాతో ఓడిపోయాడు. కానీ యూత్ గేమ్స్ ఫార్మాట్‌లో కాంస్య పతక ప్లేఆఫ్‌లు లేనందున అతను ఇప్పటికీ పోడియం ఫినిషింగ్‌ను పొందాడు. అంతకు ముందు మహిళల 70 కిలోల విభాగంలో 15 ఏళ్ల ఖుషీ కాంస్య పతకంతో కురాష్‌లో భారత ఖాతా తెరిచింది, ఖండాంతర దశలో సాంప్రదాయ మార్షల్ ఆర్ట్‌లో భారత బృందానికి బలమైన ప్రదర్శన ఇచ్చింది.






## రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ గ్రీకోరోమన్ రెజ్లర్లు

# నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ -2025, అండర్ 23లో నలుగురు భారతీయ గ్రీకోరోమన్ రెజ్లర్లు ప్రారంభ రౌండ్‌లోనే నిష్క్రమించారు. సెర్బియాలోని నోవి సాడ్‌లో జరిగి ఈ ఛాంపియన్‌షిప్‌లో గ్రీకోరోమన్ విభాగంలో భారతదేశం యొక్క ప్రచారం నిరాశపరిచింది. పోటీలో ఉన్న నలుగురు భారతీయ రెజ్లర్లు వారి ప్రారంభ రౌండ్ పోటీల్లో ఓటమి చెందారు. గౌరవ్ (63 కిలోలు), అంకిత్ (77 కిలోలు), రోహిత్ బురా (87 కిలోలు), జోగిందర్ రథీ (130 కిలోలు)లతో కూడిన భారత జట్టు క్వాలిఫికేషన్, (రౌండ్‌ఆఫ్16) దశలను దాటలేకపోయింది. వారి ప్రత్యర్థులపై ఏకపక్ష పరాజయాలను చవిచూసింది. గౌరవ్ 63 కిలోల 1/8 రౌండ్‌లో కిర్గిజ్‌స్థాన్‌కు చెందిన కుట్టుబెక్ ఎ అబ్దురజాకోవ్‌తో తలపడ్డాడు. కానీ సాంకేతిక ఆధిపత్యం కారణంగా వెనుకబడ్డాడు. అలాగే 77 కిలోల విభాగంలో అంకిత్ సెర్బియాకు చెందిన జలన్ పెక్ చేతిలో ఓడిపోయాడు. మరో భారత్ రెజ్లర్ రోహిత్ బురా 87 కిలోల అర్హత రౌండ్‌లో అమెరికాకు చెందిన పేటన్ జె జాకబ్సన్‌తో 0-9 తేడాతో పరాజయం పాలయ్యాడు. హెవీవెయిట్ 130 కిలోల విభాగంలో జోగిందర్ రథీ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన డామిర్ఖోన్ రఖ్మాటోవ్ చేతిలో ఓడిపోయాడు. ఈ ముందస్తు నిష్క్రమణలతో, రెపిచేజ్ ద్వారా పోటీలోకి తిరిగి ప్రవేశించాలనే రెజ్లర్ల ఆశలు ఇప్పుడు వారి విజేతలు టోర్నమెంట్‌లో ఎంత దూరం ముందుకు వెళ్తారనే దానిపై ఆధారపడి ఉంటాయి.

# దక్షిణాఫ్రికా ఎదురీత

## 185 రన్స్ ఆధిక్యంలో పాకిస్థాన్

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లో పర్యాటక దక్షిణాఫ్రికా ఎదురీదుతోంది. రెండో రోజు మంగళవారం ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 4 వికెట్లు నష్టానికి 185 పరుగులు చేయడంతో పాక్ స్కోరుకు ఇంకా 148 పరుగులు వెనుకబడి ఉంది. కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ )32), ర్యాన్ రికెల్టన్ (14), టోనీ డి జోర్జి (55), డైవాల్డ్ బ్రెవిస్ (0) ఔట్ కాగా, ట్రిస్టన్ స్టబ్స్ (68), కైల్ వెర్రిన్ (10) క్రీజ్‌లో ఉన్నారు. పాక్ బౌలర్లలో ఆసిఫ్ ఆఫ్రిది 2, షాహిన్ ఆఫ్రిది, సాజిద్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు. అంతకు ముందు కేశవ్ మహారాజ్ (42.4-5-102-7) చెలరేగడంతో పాక్ తొలి ఇన్నింగ్స్‌లో 333 పరుగులకు ఆలౌట్ అయింది. అబ్దుల్లా షఫిక్ (57), షాన్ మసూద్ (87), సౌద్ షకీల్ (66) అర్థ సెంచరీలతో రాణించారు. సల్మాన్ అఘా (45) ఫర్వాలేదనిపించాడు. సైమన్ హార్మర్ 2, రబాడ ఒక వికెట్ తీశారు. ఇకపాక్‌ను ఓ మోస్తరు స్కోరుకు పరిమితం చేశాక తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా ఆదిలోనే ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ వికెట్ కోల్పోయింది.



ఆ తర్వాత కొద్ది సేపటికే మార్క్రమ్ కూడా ఔటయ్యాడు. ఈ దశలో స్టబ్స, జోర్జి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే పనిలో వీరిద్దరూ 3వ వికెట్‌కు 113 పరుగులు జోడించారు. అయితే ఆట చివరి అర్థ గంటలో దక్షిణాఫ్రికా తడబడబాటుకు లోనైంది. ఆసిఫ్ ఆఫ్రిది చెలరేగడంతో 4 రన్స్ వ్యవధిల సెట్ బ్యాటర్ జోర్జి, అప్పుడే నక్రీజులోకి వచ్చిన విధ్వంసకర ప్లేయర్ డెవాల్డ్ బ్రెవిస్ వికెట్లు కోల్పోయింది. స్టబ్స్, వెర్రిన్ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడి రెండో రోజు ఆటను ముగించారు.

# భారత్‌కు డూ ఆర్ డై

## మహిళల వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్ లాస్ట్ ఛాన్స్




**న్యూఢిల్లీ:** ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025 సెమీఫైనల్ కోసం పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారింది. ఈ టోర్నమెంట్‌లో సెమీఫైనల్‌కు భారత్ చేరే మార్గాలు మూసుకుపోతున్నాయి. టోర్నమెంట్ తజాగా జరిగిన 20వ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ భారత్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించి, సెమీఫైనల్‌కు చేరుకుంది. సెమీఫైనల్‌కు అర్హత సాధించిన మూడవ జట్టుగా ఇంగ్లాండ్ నిలిచింది. శ్రీలంక, పాకిస్తాన్‌లను ఓడించిన తర్వాత, భారత్ ఇప్పుడు వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. విజయానికి దగ్గరగా వచ్చిన తర్వాత దక్షిణాఫ్రికాపై ఓటమి చెందింది. తదుపరి ఆస్ట్రేలియాపై 300 కంటే ఎక్కువ లక్ష్యాన్ని కాపాడుకోలేక పోయింది. తాజాగా భారత్ ఇంగ్లాండ్‌పై 4 పరుగుల తేడాతో పరాజయం చెందింది. ఈ ఓటమి భారతదేశం సెమీఫైనల్‌కు చేరుకునే మార్గాన్ని కష్టతరం చేసింది. ఇప్పటికే ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ తమ సెమీఫైనల్ బెర్తులను దక్కించుకున్నాయి. ఇక ఇప్పుడు, ఒకే ఒక స్థానం మిగిలి ఉంది. ఈ స్థానానికి భారత్, న్యూజిలాండ్ పోటీ పడుతున్నాయి. భారత్ తదుపరి మ్యాచ్ ఈ నెల 23న న్యూజిలాండ్‌తో జరుగుతుంది. ఆ తర్వాత అక్టోబర్ 26న బంగ్లాదేశ్‌తో వారి చివరి లీగ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ రెండు మ్యాచ్‌లలో భారత్ గెలిస్తే, సులభంగా సెమీఫైనల్‌కు చేరుకుంటుంది. అయితే, భారత్ న్యూజిలాండ్ చేతిలో ఓడిపోతే, తదుపరి ఇంగ్లాండ్‌తో జరిగే మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఓటమి చెందాల్సి ఉంటుంది. తరువాత బంగ్లాదేశ్‌ను ఓడించినట్లయితే భారత్ సెమీఫైనల్‌కు చేరుకుంటుంది. భారత్ న్యూజిలాండ్‌ను ఓడించి బంగ్లాదేశ్ చేతిలో ఓడిపోతే, న్యూజిలాండ్ ఇంగ్లాండ్‌ను ఓడిస్తే, మెరుగైన నెట్ రన్ రేట్ ఉన్న జట్టు సెమీఫైనల్‌కు చేరుకుంటుంది. ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు పాయింట్లు మరియు +0.526 నెట్ రన్ రేట్‌తో భారత్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో నాల్గవ స్థానంలో ఉంది. న్యూజిలాండ్ కూడా నాలుగు పాయింట్లను కలిగి ఉంది. కానీ దాని నెట్ రన్ రేట్ 0.245. దీని వలన న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్ భారత్‌కు డూఆర్‌డై పోటీగా మారింది. గెలిచిన జట్టు సెమీఫైనల్‌కు చేరుకోవడం దాదాపు ఖాయం.

# నంబర్ 1 బ్యాటర్‌గా స్మృతి

## మహిళల వన్డే బౌలింగ్ టాప్‌లో ఇంగ్లండ్ స్పిన్నర్ సోఫీ

**న్యూఢిల్లీ:** మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌లో స్థిరమైన ప్రదర్శనల తర్వాత, భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన ఐసీసీ మహిళల వన్డే బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది. ఐసీసీ మంగళవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఇండోర్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ స్వల్ప తేడాతో ఓడిపోయి నప్పటికీ, స్మృతి అద్భుతమైన 88 పరుగులు చేసింది. ఈ ఫామ్ ఆమె నంబర్ 1 ర్యాంక్ వన్డే బ్యాట్స్‌మన్‌గా తన ఆధిక్యాన్ని 83 పాయింట్లకు పెంచుకోవడానికి సహాయపడింది. ఇక ఆస్ట్రేలియా కెప్టెన్ అలిస్సా హీలీ ఒక స్థానం ఎగబాకి 3వ స్థానానికి చేరుకోగా, దక్షిణాఫ్రికా ఫామ్‌లో ఉన్న ఓపెనర్ టాజ్మిన్ బ్రిట్స్ ఒక స్థానం ఎగబాకి 9వ స్థానానికి చేరుకుంది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 3 స్థానాలు ఎగబాకి 15, ఆస్ట్రేలియాకు చెందిన ఫోబ్ లిచ్‌ఫీల్డ్ ఐదు స్థానాలు ఎగబాకి 17, ఇంగ్లాండ్ అనుభవజ్ఞురాలు హీథర్ నైట్ 15 స్థానాలు ఎగబాకి 18వ స్థానానికి చేరుకున్నారు. అలాగే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో, ఇంగ్లాండ్ స్పిన్నర్ సోఫీ ఎక్లెస్టోన్ వన్డే బౌలర్ల జాబితాలో ఆధిపత్యం కొనసాగుతోంది. ఐదు ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీసిన తర్వాత భారత్‌కు చెందిన దీప్తి శర్మ 3 స్థానాలు ఎగబాకి 3వ స్థానానికి, ఆస్ట్రేలియా స్పిన్నర్ అలానా కింగ్ 2 స్థానాలు ఎగబాకి ఏడో స్థానానికి చేరుకుంది. ఆల్ రౌండర్లలో ఆస్ట్రేలియా ప్లేయర్ యాష్ గార్డ్నర్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. శ్రీలంక కెప్టెన్ చమరి అటపత్తు ఒక స్థానం ఎగబాకి ఏడో స్థానానికి చేరుకుంది.







# దసరా, దీపావళికి రూ.6 లక్షల కోట్ల వ్యాపారం!



వాణిజ్యం

## దేశ రిటైల్ చరిత్రలోనే సరికొత్త రికార్డు: క్యైయిట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దసరా, దీపావళి పండగ సీజన్‌లో ఈ ఏడాది భారత రిటైల్ మార్కెట్ సరికొత్త రికార్డు సృష్టించింది. దేశవ్యాప్తంగా వస్తువులు, సేవల రూపంలో కలిపి ఏకంగా రూ.6 లక్షల కోట్లకు పైగా వ్యాపారం జరిగినట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. దేశ రిటైల్ చరిత్రలోనే ఒక పండగ సీజన్‌లో ఈ స్థాయిలో టర్నోవర్ నమోదు కావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) పరిశోధన విభాగమైన సీఏఐటీ రీసెర్చ్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ సొసైటీ మంగళవారం ఈ వివరాలను విడుదల చేసింది. ఈ ఏడాది నవరాత్రుల నుంచి దీపావళి వరకు జరిగిన మొత్తం వ్యాపారం సుమారు రూ.6.05 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇందులో వస్తువుల అమ్మకాలు రూ.5.40 లక్షల కోట్లు కాగా, సేవలరంగంలో మరో రూ.65,000 కోట్ల వ్యాపారం జరిగింది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.4.25 లక్షల కోట్ల అమ్మకాలతో పోలిస్తే ఇది ఏకంగా 25 శాతం అధికం. పలు కీలక వస్తువులపై జీఎస్టీ రేట్లు తగ్గించడం ఈ భారీఅమ్మకాల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచింది. స్వీట్లు, గృహాలంకరణ వస్తువులు, రెడీమేడ్ దుస్తులు, పాదరక్షలు వంటి వాటిపై పన్నుల భారంతగ్గడంతో ధరలు అందుబాటులోకి వచ్చాయని, వినియోగదారుల నుంచి కొనుగోలు శక్తి పెరిగిందని సర్వేలో తేలింది. జీఎస్టీ తగ్గింపు వల్లే తమ అమ్మకాలు పెరిగాయని సర్వేలో పాల్గొన్న 72 శాతం మంది వ్యాపారులు అభిప్రాయపడ్డారు. పండగ సీజన్ సృష్టించిన ఈ జోష్‌తో లాజిస్టిక్స్, రవాణా, ప్యాకేజింగ్, డెలివరీ వంటి రంగాల్లో దేశవ్యాప్తంగా సుమారు 50లక్షల మందికి తాత్కాలిక ఉపాధి లభించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇక, మొత్తం అమ్మకాల్లో దాదాపు 85 శాతం వాటా రిటైల్ మార్కెట్ ద్వారానే జరగడం విశేషం. గ్రామీణ, ఒకమోస్తరు పట్టణ ప్రాంతాలనుంచి కూడా కొనుగోళ్ల మద్దతు లభించింది. మొత్తం అమ్మకాల్లో ఈ ప్రాంతాల వాటా 28 శాతంగా ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో 2025 దీపావళి ఒక మైలురాయిగా నిలిచిందని సీఏఐటీ వెల్లడించింది. సంప్రదాయం, సాంకేతికత, భారతీయ వాణిజ్యంపై నమ్మకానికి ఈ విజయం ప్రతీక అని వ్యాఖ్యానించింది.

# మరోసారి పసిడిధరలు పైపైకి!

**ముంబయి, అక్టోబరు 21:** బంగారంధరలు మళ్లీ షాకిస్తున్నాయి. రెండురోజులు శాంతించినధరలు దీపావళి ముగియగానే తన పంథాను మళ్లీప్రారంభించింది. మళ్లీ జెట్ స్పీడ్‌తో ధరలు పెరుగుతున్నాయి. తులం బగారం మంగళవారం రూ.2080 పెరిగింది. వెండిమాత్రం కిలో వెండిపై రూ.2వేలవరకూ తగ్గింది. 24 క్యారెట్ల పదిగ్రాముల పసిడి ధర ఒక్కసారిగా 1,34,500 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాములధరపై రూ.1900 పెరిగి రూ.1,21,700 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారెట్ల పదిగ్రాములధరపై 1560పెరిగి రూ.99,580 వద్దట్రేడ్ అయింది. వెండిదరలు కూడా కిలో వెండి రూ.1,70లక్షల వద్దట్రేడ్ అవుతోంది. చెన్నై, హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.88 లక్షల వద్దట్రేడ్‌అవుతుంటే ఢిల్లీ, ముంబయి, కోల్‌కత్తాల్లో రూ.1.70లక్షల వద్దట్రేడ్ అవుతోంది. సోమవారం 24 కేరట్లు రూ.1.31, 600 పలికితే మంగళవారం 1,34,500కి చేరింది. 22 క్యారెట్లు రూ.1.21 లక్షలుగా ఉంది. కిలోవెండి సోమవారం రూ.1,67,300కిచేరితే మంగళవారం రూ.1,71, 200కిపెరిగింది. గతవారంలోనే 1.85 లక్షలవరకూ పెరిగిన వెండికొంత మేర తగ్గుతూ వచ్చింది. అంతర్జాతీయ విపణిలో ఔన్స్ బంగారం 4335 డాలర్లుగా ఉంది.ఔన్స్ వెండి 31 డాలర్లుగానే ఉంది. ఇదిలా ఉంటే 2027 నాటికి బంగారంధర తులం ఒక్కొంటికి రూ.2 లక్షలుదాటే అవకాశం ఉందని అంచనా. ఇదేతీరు కొనసాగితే 2030 నాటికి పసిడిధర రూ.3 లక్ష లకు చేరుతుందని కూడా బులియన్ మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.




# లాభాల్లోముగిసిన 'విక్రమ్ సంవత్ ట్రేడింగ్'

**ముంబయి,అక్టోబరు 21:** దీపావళి పర్వదినం, కొత్త హిందూ క్యాలెండర్ సంవత్సరం 'విక్రమ్ సంవత్ 2082' ప్రారంభాన్ని పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన ప్రత్యేక మూరత్ ట్రేడింగ్‌లో దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. ఇన్వెస్టర్లకు శుభం, సంపద కలుగుతాయన్న నమ్మకంతో ఏటా నిర్వహించే ఈ గంట ట్రేడింగ్‌లో సూచీలు స్వల్పంగా పుంజుకున్నాయి. దీంతో మార్కెట్లు వరుసగా ఐదో సెషన్‌లోనూ లాభాల బాట పట్టాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 62.97 పాయింట్లు లాభపడి 84,426.34 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఇ నిఫ్టీ 25.45 పాయింట్లు పెరిగి 25,868.60 వద్ద ముగిసింది. అయితే, బ్యాంక్ నిఫ్టీ మాత్రం దీనికి భిన్నంగా 26 పాయింట్లు స్వల్పంగా నష్టపోయి 58,007.20 వద్ద ముగిసింది. ఈ సెషన్‌లో బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, టాటా స్టీల్, పవర్ గ్రిడ్ షేర్లు ప్రధానంగా లాభపడగా, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ సుజుకీ, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాలను చవిచూశాయి. రంగాల వారీగా చూస్తే ఐటీ, మెటల్, ఫార్మా, ఆటో, ఎనర్జీ షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. మరోవైపు బ్యాంకింగ్, పీఎస్‌యూ బ్యాంక్, రియల్టీ సూచీలు స్వల్పంగా క్షీణించాయి. మార్కెట్‌లో మిడ్‌క్యాప్ 100 సూచీ 0.11శాతం, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.52 శాతం మేర లాభపడ్డాయి. మార్కెట్‌లో ట్రేడింగ్ పరిమాణం తక్కువగా ఉన్నప్పటికీ, సూచీలు కీలక మద్దతు స్థాయిలపైన నిలదొక్కు కోవడం ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపుతోందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. సాంకేతికంగా నిఫ్టీ 25,800 పైన ఉన్నంతవరకు మార్కెట్ బుల్లిష్‌గానే ఉంటుంది. 26,000-26,300 స్థాయిని దాటితే సరికొత్త జీవనకాల గరిష్ఠాలను చూసే అవకాశం ఉందని వారు అంచనా వేశారు. మధ్యాహ్నం 1:45 గంటల నుంచి 2:45 గంటల వరకు బీఎస్ఈ, ఎన్ఎస్ఈతో పాటు అన్ని ప్రధాన ఎక్స్ఛేంజీలలో ఈ ప్రత్యేక సెషన్ జరిగింది.




# 3నెలల కనిష్టానికి కీలకరంగాల ఉత్పత్తి!



**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** భారత్‌లోని కీలకంగా ఉన్న ఎనిమిది రంగాల్లో వృద్ధి మూడునెలల కనిష్టానికి నమోదయింది. సెప్టెంబరులో 3శాతం వృద్ధినిమాత్రమే నమోదుచేసింది.వాణిజ్యశాఖ సవరించిన అంచనా లను మంగళవారం విడుదల చేసింది. గతంలో సవరించిన వృద్ధి అంచ నాలు 6.5శాతంగా ప్రకటించిన మంత్రిత్వశాఖ వాస్తవ గణాంకాలు విడు దలచేసింది. బొగ్గు ఉత్పత్తిలో మైనస్ 1.2శాతం, ముడిచమురు మైనస్ 1.3 శాతం, రిఫైనరీ ఉత్పత్తులు మైనస్ 3.7శాతం, వరకూ క్షీణించాయి. ఇక సహజవాయు ఉత్పత్తి కూడా వరుసగా 15వనెలలో మైనస్ 3.8శాతం నమోదయింది. సెప్టెంబరులో ఎనిమిది కీలక రంగాలు అంటే ఐసిఐ ప్రకారం చూస్తే వృద్ధి 2.4శాతంగా ఉంది. మొదటి ఆరునెలల్లో అంటే ఏప్రిల్‌నుంచి సెప్టెంబరు వరకూ చూస్తే 2.9శాతంగా ఉంది. అంతకు ముందు ఏడాది 4.3శాతంగా నమోదయిన సంగతి తెలిసిందే. ఇతర మౌలికవసరుల రంగాల్లో ఎరువుల పరంగా 1.6శాతం, సిమెంట్ 5.3శాతం,విద్యుత్ 2.1శాతం చొప్పున నమోదయింది. సిమెంట్‌ఉత్పత్తి మాత్రం2024 అక్టోబరునుంచి మందగమనంగానే ఉంది.

# రూ.10 లక్షలు దాటిన డిపాజిట్లపైనా ఐటి నజర్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** ఆదాయపు పన్ను ఎగవేతలపై దృష్టిసారించే ఐటిశాఖ ఇపుడు సాధారణ పౌరుల డిపాజిట్ ఖాతాలపైనా నిఘా పెంచింది. నిర్దేశిత పరిమితి కంటే ఎక్కువ ఉన్న ఆదాయం గుర్తించి భారీవ్యత్యాసం ఉంటే నోటీసులు జారీచేసి వివరణ కోరుతోంది. నగదు లావాదేవీల పరంగా ఒక ఏడాదిలో మీ అన్ని పొదుపు ఖాతాల్లో రూ.10 లక్షలకంటే ఎక్కువ నగదు జమచేస్తే బ్యాంకులు ఐటిశాఖ దృష్టికి తీసుకెళతాయి. ఆసొమ్ము ఎక్కడినుంచి వచ్చిందో కూడా రుజువుచేయాల్సి వస్తోంది. అలాగే క్రెడిట్‌కార్డు వినియోగం రూ.10 లక్షలు దాటితే బ్యాంకులు క్రెడిట్‌కార్డు కంపెనీలు ఐటి దృష్టికి తెస్తాయి. అలాగే లక్ష రూపాయలకంటే ఎక్కువ చెల్లింపు నగదురూపంలో చేస్తే అదికూడా ఐటి నజర్ పడుతుంది. 30 లక్షలకంటే ఎక్కువ విలువైన స్థిరాస్థిని కొనుగోలుచేసినా, విక్రయించినా ఆ సమాచారం రిజిస్ట్రార్ ఆఫీసు ఐటి విభాగానికి పంపిస్తుంది. అలాగే కొంతకాలంగా నిష్క్రియగా ఉన్న బ్యాంకు ఖాతా తిరిగి యాక్టివ్ అయి మరిన్ని లావాదేవీలుచేస్తే ఐటి అధికారులకు అనుమానాలు పెరుగుతాయి. అధిక విలువలున్న విదేశీ కరెన్సీ లావాదేవీలు, ఐటిఆర్‌లో ప్రకటించిన సమాచారంలో వ్యత్యాసాలు, బ్యాంకు నివేదించిన వడ్డీ ఆదాయం తదితర పరిస్థితులుకూడా ఐటిశాఖ దృష్టిని ఆకర్షిస్తాయి.







# పనిఒత్తిడి, భారం వల్లే టిసిఎస్‌లో లేఆఫ్‌లు!

## కృత్రిమమేధ, ట్రేడ్ ట్యారిఫ్‌ల ప్రభావం

**హైదరాబాద్, అక్టోబరు 21:** ఐటిసేవల దిగ్గజం టిసిఎస్‌లో సెప్టెంబరు త్రైమాసికంలో 20 వేల మందికి ఉద్వాసన పలికింది. కంపెనీ గణాంకాలే ఇందుకు స్పష్టం అవుతున్నాయి. టిసిఎస్ చరిత్రలో ఇంత భారీ ఎత్తున హెడ్‌కౌంట్ తగ్గించిన చరిత్రలేదు. ఉద్యోగులు కంపెనీలు మారిపోతుండటంవల్లకొంద, స్వచ్ఛందంగా లేఆఫ్‌కు మ్మతించడం మరికొంతవల్ల ఉద్యోగులు 20 వేలమందివరకూ తగ్గినట్లు కంపెనీసైతం అంగీకరించింది. కంపెనీ వర్క్‌ఫోర్స్‌లో మొత్తం 19,755 మందిని తగ్గించింది. మధ్య, సీనియర్‌స్థాయి ఉద్యోగుల్లోనే ఈ తగ్గింపు ఉంది. కంపెనీ కొత్త ఫోకస్ ఏరియాలకు అనుగుణంగా వీరి పరిజ్ఞానం మెరుగుపడకపోవడం వల్లనే ఇలా జరిగిందని తెలుస్తోంది. కంపెనీపరంగా వాదన ఏమిటంటే ఈ తగ్గింపు వ్యూహాత్మక కృత్రిమమేధ వర్క్‌ఫోర్స్ పరివర్తనం కిందకు వస్తుందని, ప్రతిభను పునఃసమీక్షించడం వంటివాటికిందకు వస్తుందని చెపుతోంది. భావితరం టెక్నాలజీపై అంటే ఎఐ, డేటా, సైబర్ సెక్యూరిటీలపై ఎక్కువ ఫోకస్ ఉందని వివరించింది. అయితే నాస్కెంట్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనేట్ (నైట్స్) మాత్రం టిసిఎస్ కావాలనే ఉద్యోగులను తగ్గిస్తోందని, కొంతమంది స్వచ్ఛందంగా వెళ్లిపోయేటట్లు చేస్తుంటే మరికొందరిన బలవంతంగా వెళ్లిపోయేవిధంగా పనిఒత్తిడి పెంచుతోందని, దీనివల్లనే ఉద్యోగులు వెళ్లిపోతున్నట్లు ఆరోపించింది. ఈ ఏడాదిజులైలోనే తమ వర్క్‌ఫోర్స్‌లో 2శాతం లేఆఫ్‌లు ఉంటాయని టిసిఎస్‌ప్రకటించింది. అంటే 12 వేలమందికి తక్కువ కాకుండా ఉంటుంది. కృత్రిమమేధ ఆధారిత ఎఫెక్ట్‌వల్ల ఈ లేఆఫ్‌లు తప్పవని వివరించింది. సీనియర్‌లెవల్ ఉద్యోగులకు పనితీరు ఆధారంగా చెల్లింపు వ్యవస్థను తీసుకొచ్చింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.